# వరంగల్ వార్త

వరంగల్, హనుమకొండ, మహబూబాబాద్, జయశంకర్, జనగామ, ములుగు

బుధవారం 18, సెప్టెంబర్ 2024 | 16 పేజీలు




## ఆదివాసి గూడెంలో కంటైనర్ పాఠశాల ఏర్పాటు



16లో.. రాష్ట్ర పంచాయతీరాజ్, గ్రామీణ అభివృద్ధి, స్త్రీ, శిశు సంక్షేమశాఖ మంత్రి సీతక్క

## సెప్టెంబర్ 17కు కొత్త నిర్వచనాన్ని ఇచ్చిన
# తెలంగాణ సర్కార్



### ప్రజాపాలనలో సీఎం రేవంత్‌రెడ్డి మార్క్

### నిజాం నిరంకుశ పాలనకు చరమ గీతం పాడిన ఓరుగల్లు

హన్మకొండజిల్లాబ్యూరో- ప్రభాతవార్త: సెప్టెంబర్ 17కు తెలంగాణ సర్కార్ కొత్త నిర్వచనాన్ని ఇచ్చి ప్రజలచే ఎన్నుకోబడిన ప్రజా ప్రభుత్వమని ప్రజాపరిపాలన దినోత్సవంగా నామకరణం చేసి తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా సెప్టెంబర్ 17ను అధికారికంగా ప్రకటించడంలో తెలంగాణ సర్కార్ సీఎం రేవంత్‌రెడ్డి చెరగని ముద్ర వేశారు. ఓరుగల్లు ఉమ్మడి జిల్లా వ్యాప్తంగా మంగళవారం రోజు ప్రభుత్వ ఆదేశాల మేరకు జిల్లా యంత్రాంగం ఆయా నియోజకవర్గాల ఎమ్మెల్యేలు జిల్లా కేంద్రాలలో మంత్రులు, నాటి నిజాంను ఎదురించి అమరులైన అమరవీరులకు తెలంగాణ సాయుధ పోరాట వీరులకు ఘన నివాళ్లర్పించి జాతీయ జెండాను ఎగురవేసి ప్రజాపరిపాలన దినోత్సవ వేడుకలను అంగరంగ వైభవంగా జరిపారు.

2లో..

కాగా నిజాం నిరంకుష పాలనకు వ్యతిరేకంగా ఎదురొడ్డి పోరాడిన జిల్లాల్లో ఓరుగల్లు జిల్లా ప్రముఖ భూమికను పోషించింది. తెలంగాణ రైతాంగ సాయుద పోరాటంలోనూ ఓరుగల్లు ఉమ్మడి జిల్లా ముందుండి ఉద్యమాలు చేసిన ఘనమైన చరిత్ర నాటి ఓరుగల్లు అయిన నేటి పోరుగల్లుకే దక్కింది. జిల్లాలోని పరకాలలో సెప్టెంబర్ 2న నిజాం రాజులను ఎదురించి పోరాడిన 21మంది రైతులను ఒకే రోజు కాల్చి చంపడంతో పరకాల గడ్డ వీరులను కన్న నేలగా అమరదామంగా వారి మృతి చిహ్నంగా విరజిల్లుతుంది. నాడు ఓరుగల్లులో భాగమైన జనగామ ప్రాంతం నుండి చాకలి ఐలమ్మ, దొడ్డి కొమురయ్య, సెయోబులాఖాన్, షేక్ బందగి తదితరులు భూస్వామ్య విధానాలకు వ్యతిరేకంగా నిరంకుష రాచరిక పరిపాలనకు చరమ గీతం పాడాలని నాటి నైజం మిలటరీకి ఎదురొడ్డి పోరాడినటువంటి గణ చరిత్ర ఓరుగల్లుకు ఉంది. 1948 సెప్టెంబర్ 17న హైదరాబాద్‌ను సంస్థానంగా చేసుకొని ప్రజలను నిరంకుషంగా పరిపాలిస్తున్న నిజాం రాజులను గద్దె దించి తరిమికొట్టిన పోరాటంలోనూ, భూమి కోసం భుక్తి కోసం పేద ప్రజల గూడు కోసం గ్రామాలలో ఉన్న రైతు కూలీలను ఏకం చేసి గడీల దొరలను తరిమికొట్టిన ఘనత ఓరుగల్లుకు దక్కింది.

## మంత్రి కాన్వాయిని
# అడ్డగించిన రైతులు



2లో..

ఏళ్లుగడిచిన పాలెం వాగు ప్రాజెక్టు నీళ్ళు అందడం లేదని రైతుల ఆవేదన..

సాగునీళ్లు ఇవ్వాలని మంత్రిని కోరిన ఆదివాసి నవనిర్మాణ సేన రాష్ట్ర అధ్యక్షుడు కొర్సనర్సింహమూర్తి

సంబంధిత శాఖ అధికారులతో మాట్లాడి సమస్య పరిష్కారం చేస్తామన్న మంత్రి సీతక్క

పాలెం వాగు ప్రాజెక్టు అధికారులతో ప్రత్యేక సమావేశం ఏర్పాటు చేస్తామన్న జిల్లా కలెక్టర్ దివాకర్ టి.ఎస్.

ములుగు జిల్లా క్రైమ్ (వెంకటాపురం), ప్రభాతవార్త : ప్రభుత్వాలు మారినా పాలకులు మారిన పాలెం వాగు ప్రాజెక్టు కింద ఆయకట్టు మాత్రం పూర్తి స్థాయిలో సాగులోకి రాలేకపోతోంది. గత ప్రభుత్వాల హామీలు నీటిమీద రాతలు గానే మిగిలాయి. పాలెం వాగుపై ప్రాజెక్టు నిర్మించి ఏండ్లు గడుస్తున్న శివారు రైతులకు ఎకరం భూమి కూడా తడవని పరిస్థితి పాలెం వాగు ప్రాజెక్టు కింద నెలకొంది కొద్ది నెలల క్రితం ఓ శాఖకు చెందిన ఉన్నతాధికారి చొరవతో ప్రాక్టైన్తో కాలువ పూడికతీత తీసి ఆ పంట వరకు రైతులు కొంత పంట పండించగలిగారు. పాలెం వాగు ప్రాజెక్ట్ సాగు నీళ్లు బర్లగూడెం గ్రామ పంచాయితీలోని గిరిజన రైతులకు రావడం లేదని ఎన్నో ఏళ్ళుగా రైతులు ఆందోళన చెందుతున్నారు.

## వరంగల్ సమగ్రాభివృద్ధిపై
# సీఎం ప్రత్యేక దృష్టి

2లో..

విద్య, వైద్యానికి ప్రభుత్వం అత్యంత ప్రాధాన్యం

మంత్రి పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి



హన్మకొండజిల్లాబ్యూరో- ప్రభాతవార్త: హైదరాబాద్ తర్వాత రెండో అతిపెద్ద నగరమైన వరంగల్ సమగ్రాభివృద్ధిపై ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ప్రత్యేక దృష్టిని సారించారని రాష్ట్ర రెవిన్యూ, హౌసింగ్, సమాచార పౌర సంబంధాల శాఖ మంత్రి, వరంగల్ ఉమ్మడి జిల్లా ఇంచార్జి మంత్రి పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి అన్నారు. మంగళవారం హనుమకొండ జిల్లా కలెక్టరేట్‌లోని కాన్ఫరెన్స్ హాలులో వరంగల్ పశ్చిమ నియోజకవర్గ అభివృద్ధి పనులపై సమీక్షా సమావేశాన్ని నిర్వహించారు.

## ప్రభుత్వ సొమ్ము వృధా

ఆసరా పెన్షన్‌లు కాజేస్తున్న మోసగాళ్లు

ఒంటరి మహిళ పేరుతో

ఆసరా పెన్షన్ల మాయం

ప్రభుత్వ సొమ్ముకు గండికొడుతున్న వైనం




16లో..

మహబూబాబాద్, ప్రభాతవార్త: రాష్ట్ర ప్రభుత్వం అత్యంత ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న ఆసరా పెన్షన్ పథకం కొందరు మోసగాళ్ల చర్యలతో పక్కదారి పడుతుంది. మహబూబాబాద్ జిల్లాలో ఆసరా పెన్షన్ దారులు...

## తెలంగాణ రైతాంగ సాయుధ పోరాట స్ఫూర్తితో



16లో..

### ప్రజా ఉద్యమాలు నిర్వహించాలి

### సిపిఐ రాష్ట్ర కార్యదర్శి తమ్మినేని వీరభద్రం

హన్మకొండజిల్లాబ్యూరో- ప్రభాతవార్త: హనుమకొండలోని గిరిజన భవన్‌లో సిపిఎం జిల్లా కార్యదర్శి బొట్ల చక్రపాణి అధ్యక్షతన జరిగిన తెలంగాణ రైతాంగ సాయుధ పోరాట వార్షికోత్సవ సభ ముఖ్య అతిథిగా సిపిఐ రాష్ట్ర కార్యదర్శి తమ్మినేని వీరభద్రం మాట్లాడుతూ నైజాం రాచరిక ప్రభుత్వం రద్దు కావాలి, దున్నేవానికి భూమి ఇవ్వాలి, రైతాంగానికి భూమి హక్కులు ఇవ్వాలి, వెట్టిచాకిరి రద్దు కావాలి, మాతృభాషలోనే విద్యాబోధన...

# మంత్రి కాన్వాయిని అడ్డగించిన రైతులు



మొదటిపేజీ తరువాయి

ఈ ఏడాది కూడా ఇప్పటి వరకు నీళ్లురాకపోవడంతో గిరిజన, గిరజనేతర రైతులు వేసిన పంటలు ఎండి పోతాయేమో అనే భయంతో తీవ్ర మనోవేదనకు గురి అవుతున్నారని ఆదివాసినవనిర్మాణ సేన రాష్ట్ర అధ్యక్షుడు కొర్స నర్సింహామూర్తి రాష్ట్ర శిశు సంక్షేమ శాఖా, పంచాయితీ రాజ్ శాఖా మంత్రి దనసరి అనసూయకు తెలిపారు. మంగళవారం రాష్ట్ర పంచాయితీ రాజ్ శాఖా మంత్రి సీతక్క వెంకటాపురం పర్యటించి సమస్యలు తెలుసుకునేందుకు వచ్చారు. ఈ విషయం తెలుసుకున్న కొర్స నర్సింహామూర్తి రైతులతో కలిసి తిరుగు ప్రయాణంలో ఉన్న మంత్రికాన్వాయిని సుమారు వందమంది రైతులతో ఆరుగుంటపల్లి వద్ద ఆపి కొన్ని సంవత్సరాలుగా పాలెం వాగు ప్రాజెక్టు కింద రైతులు ఎదుర్కొంటున్న సాగునీటి సమస్య గురించి మంత్రికి తెలియజేశారు. సాగు నీళ్ళకు బర్లగూడెం గ్రామపంచాయతీ రైతులు నోచుకోవడం లేదని మంత్రికి నర్సింహామూర్తి వివరించారు. జెల్లా కాలనీ, ఆరుగుంటపల్లి మధ్య ప్రధాన రహదారి మీద బ్రిడ్జి కట్టకపోవడం కారణంగానే సాగే నీళ్ళు రావడం లేదని మంత్రి దృష్టికి తీసుకెళ్లారు. సంబంధిత ప్రాజెక్టు అధికారులను అడిగితే బ్రిడ్జి మంజూరు అయిందని కానీ గుత్తేదారు ముందుకు రావడం లేదని చెప్తున్నారని అన్నారు. ఈ ఏడాది కురిసిన భారీ వర్షాలకు ప్రధాన కాలువకి అనేక చోట్ల గండ్లు పడినాయన్నారు. గత ఏడాది కూడా ప్రాజెక్టు నీళ్ళు రాక సుమారు నాలుగు వేల ఎకరాల వరి, మొక్కజొన్న, మిర్చి పంటలు ఎండి పోయి రైతులు తీవ్రంగా నష్టపోయినట్లు తెలిపారు. సాగు నీళ్ళు సకాలంలో అందివ్వకపోతే ఈ ఏడాది కూడా రైతులు నష్ట పోతారనని అన్నారు. ప్రధాన రోడ్డుపైన బ్రిడ్జి నిర్మాణం చేపట్టాలని రైతులు రోరినారు. అందుకు రాష్ట్ర మంత్రి అనసూయ స్పందిస్తూ సంబంధిత అధికారులను



ఆదేశించి సాగునీళ్ళు సకాలంలో అందేలా చూస్తా అని రైతులకు హామీ ఇచ్చారు. ఈ సందర్భంగా ఎటువంటి ఆందోళన చెంద వద్దని మంత్రి అన్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ దివాకర్ టి.ఎస్. రైతులతో మాట్లాడుతూ పాలెం వాగు ప్రాజెక్టు అధికారులతో ప్రత్యేక సమావేశం ఏరానపటు చేసి సత్వరమే సాగునీళ్ళు వచ్చేలాగా చేస్తా అని రైతులకు భరోసా ఇచ్చారు. ఈ కార్యక్రమంలో రైతులు కుంజ పాపారావు, ఇర్ప బాబు, నారాయణ, సమ్మయ్య, సుధాకర్, బజారు, సమీప ప్రాంతాల రైతులు పాల్గొన్నారు.

**ఆరుగాలం కష్టపడ్డా... పంట చేతికొస్తుందన్న నమ్మకం లేదు...**

**పొట్టం రంగారావు గిరిజన రైతు..**

ప్రాజెక్టు కింద పంట పొలాలు ఉన్నాయన్న మాటే గాని ఏనాడు పంట పొలానికి సక్రమంగా నీరు పారిన సందర్భం లేదు. పాలెం వాగు ప్రాజెక్టు చెంతనే ఉన్న నీరు పారక పంట చేతికొచ్చే సందర్భంలో ఎండిపోయిన సందర్భాలు ఎన్నో ఉన్నాయి. వేల రూపాయల పెట్టుబడి పెట్టి పంట చేతికి రాక నష్టపోయిన రైతులు ఎదుర్కొంటున్న సాగునీటి సమస్యను ఎన్నోసార్లు ప్రాజెక్టు అధికారుల దృష్టికి తీసుకెళ్లిన వారి నిర్లక్ష్య వ్యవహారం వలన రైతులు ఆర్థికంగా ఎంతో నష్టపోయారు. ఏనాడు కూడా ప్రభుత్వం నుంచి నీరు సక్రమంగా అందిస్తాం అన్న భరోసా లేదు.. పంట సాగు ప్రారంభం మొదలు పంట తుది దశ వరకు ఎంత ఖర్చు చేసిన చివరి దశలో నీరు అందించలేకపోతే ఎంత కష్టపడ్డా వృధా ప్రయాస అవుతుంది. ఏ ఏటికాయేడు సాగునీరు అందుతుందని నమ్మకంతో వరి,మొక్కజొన్న, ఆరు తడి పంటలు వేసుకుంటున్న రైతులకు పాలెం వాగు ప్రాజెక్టు అధికారుల నిర్లక్ష్యం వల్ల, పాలెం ప్రాజెక్టులు నీటి నిల్వ చేయడంలో కూడా విఫలమవుతున్నారు. మంత్రి సీతక్క చొరవతో అయిన ఈసారి అధికారులు పాలెం వాగు ప్రాజెక్టులు నీరు నిల్వచేసి చివరి ఆయకట్టు వరకు సాగునీరు అందించేలా మంత్రి సీతక్క చర్యలు చేపట్టాలి.

# సెప్టెంబర్ 17కు కొత్త నిర్వచనాన్ని ఇచ్చిన తెలంగాణ సర్కార్

మొదటిపేజీ తరువాయి

కాగా 76 సంవత్సరాలుగా ఈ సెప్టెంబర్ 17ను అనేక పార్టీలు నాటి ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌లో నేటి తెలంగాణలో అధికారంలోకి వచ్చినప్పటికి పలు పార్టీలు పలు రకాలుగా వారి వారి అభిప్రాయాలను వెల్లడించిన సందర్భంలో తెలంగాణ రాష్ట్రంలో ఉన్న ప్రముఖ రాజకీయ పార్టీలైన కాంగ్రెస్, బిజెపి, బిఆర్ఎస్, ఎంఐఎం పార్టీ ముస్లింలు వారి వారి పార్టీ విధానాలను సెప్టెంబర్ 17పై రుద్ది విలీనమోని, విద్రోహమని, విమోచనమని ఎవరికి వారే యమునా తీరై సెప్టెంబర్ 17ను వారికి అనుకూలంగా వాడుకున్న నేపథ్యంలో తెలంగాణ రాష్ట్రంలో అధికారంలోకి వచ్చిన సీఎం రేవంత్‌రెడ్డి ప్రభుత్వం సెప్టెంబర్ 17కు మరో కొత్త నిర్వచణం ఇస్తూ ప్రజాపరిపాలన దినోత్సవంగా నామకరణం చేసి వేడుకలు జరుపడంలో సీఎం రేవంత్‌రెడ్డి సక్సెస్ అయ్యారు. సెప్టెంబర్ 17ను ప్రభుత్వమే వేడుకలు నిర్వహించడం శుభపరిణామమని తెలంగాణ రాష్ట్ర ప్రజలు హర్షిస్తున్నారు. కాగా ప్రతిపక్ష పార్టీలు కమ్యూనిస్టులు సెప్టెంబర్ 17పై భిన్నభిప్రాయాలను వెల్లడిస్తున్నారు. ఏదేమైనా ఈ వేడుకలు ప్రభుత్వమే నిర్వహించడం పట్ల తెలంగాణ ప్రజలు స్వాగతించారని చెప్పవచ్చు.

# వరంగల్ సమగ్రాభివృద్ధికి సీఎం ప్రత్యేక దృష్టి

మొదటిపేజీ తరువాయి

ఈ సందర్భంగా జర్నలిస్టుల ఇళ్ల స్థలాల అంశం, పోచమ్మకుంట మోడల్ గ్రేవీ యార్డు, గ్రేటర్ వరంగల్ పరిధిలోని పార్కు స్థలాల ఆక్రమణ, రీజినల్ సైన్స్ సెంటర్ భూమి ఆక్రమణ, నాలాల ఆక్రమణలు, గ్రేటర్ వరంగల్ మున్సిపల్ కార్పొరేషన్ ఆధ్వర్యంలో చేపట్టిన పనులు, వాటి పురోగతి, నిధుల కేటాయింపు, డంపింగ్ యార్డు, కాళోజి కళాక్షేత్రం నిర్మాణ పనులు, ఓఆర్ఆర్ పనులు కాజిపేట ఆర్‌వోబి, తదితర అంశాలపై హనుమకొండ, వరంగల్ జిల్లాల కలెక్టర్లు, ప్రావీణ్య, డాక్టర్ సత్యశారద, గ్రేటర్ వరంగల్ మున్సిపల్ కార్పొరేషన్ కమీషనర్ అశ్విని తానాజీ వాకడే, ఆర్డీవో వెంకటేష్, కూడా పీవో అజిత్‌రెడ్డి, మున్సిపల్, సాగునీటి పారుదల ఆర్అండ్‌బి, తదితర శాఖల అధికారులతో ఆయా అభివృద్ధి పనులకు సంబంధించిన అంశాలపై మంత్రి సమీక్షించారు. ఈ సందర్భంగా రాష్ట్ర రెవిన్యూ, హౌసింగ్, సమాచార పౌర సంబందాల శాఖ మంత్రి ఉమ్మడి వరంగల్‌ళ జిల్లా ఇంచార్జి మంత్రి పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి మాట్లాడుతూ రెండో పెద్ద నగరమైన వరంగల్‌ను మరింత అభివృద్ధి చేసేందుకు ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ప్రత్యేకంగా దృష్టి పెట్టారని, అందుకే తనను ఈ జిల్లాకు ఇంచార్జిగా బాధ్యతలను అప్పగించారని అన్నారు. అందుకే వరంగల్ సమగ్ర అభివృద్ధికి ప్రత్యేకంగా చర్యలు తీసుకుంటున్నట్లు తెలిపారు. ప్రభుత్వం విద్య, వైద్య రంగాలకు అత్యంత ప్రాధాన్యత నిస్తుందన్నారు. ఎడ్యుకేషన్, హెల్త్ అనేవి రెండు కళ్లలాంటివని పేర్కొన్నారు. సమీక్షా సమావేశంలో వరంగల్ పశ్చిమ నియోజకవర్గంతో పాటు వరంగల్ నగరాభివృద్ధి తీసుకోవాల్సిన చర్యలపై సంబంధిత శాఖల అధికారులతో సమీక్షించినట్లు పేర్కొన్నారు. నగర అభివృద్ధికి అంత్యంత ప్రాధాన్యత ఇచ్చిన నిధులను కేటాయిస్తున్నట్లు తెలిపారు. స్మార్ట్ సిటీ నిధులను కూడా విడుదలయ్యేందుకు కృషి చేస్తామన్నారు. వివిధ అభివృద్ధి పనులకు సంబంధించిన వాటికి నిధులను కేటాయిస్తామన్నారు. పేదలకు పెద్దదిక్కుగా వరంగల్ ఎంజిఎం ఆసుపత్రి ఉందని అన్నారు. ఉమ్మడి వరంగల్ జిల్లాతో పాటు చుట్టు పక్కల ఉన్న జిల్లాలు ఛత్తీస్గడ్ రాష్ట్రం నుంచి వైద్య సేవల కోసం నిరుపేదలు వస్తుంటారని, అలాంటి ఆసుపత్రిలో మందుల కొరత అనేది సహించలేదని అన్నారు. నిరుపేదలకు వైద్య సేవలు అందించడంలో మందుల కొరత రాకుండా చూసుకోవడం, అధికారులు ఎంత మాత్రం నిర్లక్ష్యం వహించోద్దని, నిర్లక్ష్యం వహిస్తే కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు. జిల్లాలో విద్య, వైద్యంపై ఎమ్మెల్యేలు తరచుగా పర్యటించాలన్నారు. ఎంజిఎం ఆసుపత్రిలో వైద్యం కోసం వచ్చే రోగులకు మెరుగైన వైద్యం అందే విధంగా పర్యవేక్షించాలన్నారు. అధికారుల సమన్వయంతో కృషి చేస్తే ప్రజలకు మెరుగైన సేవలు అందించవచ్చునని అన్నారు. ఎంజిఎం ఆసుపత్రిలో ఫిర్యాదలను స్వీకరించి వాటికి సంబంధించిన నివేదికలు అందించాలని కలెక్టర్‌ను ఆదేశించారు. ఇటీవల కురిసిన భారీ వర్షాలకు వరద ముప్పు నుండి ప్రజలను హనుమకొండ, వరంగల్ జిల్లాల కలెక్టర్లు, అధికారులు ఎలాంటి ఇబ్బందులు రాకుండా కాపాడినందుకు మంత్రి ప్రత్యేక అభినందనలు తెలియజేశారు. పాత్రికేయులకు ఇంటి స్థలాల కేటాయింపు విషయంలో తమ ప్రభుత్వం హామి ఇచ్చినంది, తప్పకుండా ఇంటి స్థలాలను అందిస్తామన్నారు. గత ప్రభుత్వం పాత్రికేయుల ఇంటి స్థలాల విషయంలో కాలయాపన చేసిందని పేర్కొన్నారు. అలా కాకుండా అర్హులైన వారి జాబితాను ఆయా కమిటీలు అందిస్తే ఇంటి స్థలాలను కేటాయించేందుకు ప్రభుత్వం తదుపరి చర్యలు తీసుకుంటుందన్నారు. ఇంటి స్థలాల విషయంలో ఆయా యూనియన్లు రాష్ట్ర ప్రెస్ అకాడమీ చైర్మన్ శ్రీనివాస్‌రెడ్డితో ఒకసారి సమావేశమై చర్చించాలన్నారు. ఇటీవలనే హైదరాబాదులో పాత్రికేయులకు ఇళ్ల స్థలలను ముఖ్యమంత్రి చేతుల మీదుగా అందించినట్లు పేర్కొన్నారు. నాలాలపై ఎలాంటి నిర్మాణాలు ఉన్న ఉపేక్షించవద్దని ఎంతటి వారు ఉన్న వాటిపై అధికారులు చర్యలు తీసుకోవాలన్నారు. నాలాలపై నిరుపేదలు ఉన్నట్లయితే వారికి సరైన చోట నివాసం ఉండేలా చర్యలు చేపట్టాలన్నారు. ప్రబుత్వ భూమిని ప్రభుత్వమే తీసుకుంటుందని, ఎంత పెద్ద వాళ్ల తీసుకున్న ప్రభుత్వం ఊరుకోదన్నారు. కాళోజి కళాక్షేత్రం నిర్మాణ పనులు ఏవైనా ఉన్నట్లయితే వాటిని వెంటనే పూర్తి చేసే విధంగా అధికారులు చర్యలు తీసుకోవాలన్నారు. కళాక్షేత్రం ప్రారంభోత్సవం కోసం వచ్చే నెల రెండవ తేదిన ముఖ్యమంత్రి పర్యటన ఉండనుందని పేర్కొన్నారు. వరంగల్ విమానాశ్రయం సంబంధించిన వివిధ అంశాలపై ఆర్అండ్‌బి మంత్రితో చర్చించనున్నట్లు తెలిపారు. డంపింగ్ యార్డు సమస్య తలెత్తకుండా చర్యలు చేపట్టాలన్నారు.

**-మంత్రి కొండ సురేఖ మాట్లాడుతూ....**

రాష్ట్ర పర్యావరణ అటవీ దేవాదాయ శాఖ మంత్రి కొండా సురేఖ మాట్లాడుతూ వరంగల్‌పై ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ప్రత్యేక శ్రద్ద చూపిస్తున్నారని అన్నారు. దీనిని దృష్టిలో పెట్టుకొని అధికారులు నగరాభివృద్ధికి సమిష్టిగా కృషి చేయాలన్నారు. ఇంతకు ముందు ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి వరంగల్ పర్యటనకు వచ్చినప్పుడు డంపింగ్ యార్డు సమస్య ప్రస్తావనకు వచ్చిందని ఆ సమస్యకు శాశ్వత పరిష్కారం జరగాలని అన్నారు.

**-నగర మేయర్ గుండు సుధారాణి మాట్లాడుతూ....**

కార్పొరేషన్ పరిధిలో వివిధ అభివృద్ధి పనుల కోసం మరిన్ని నిధులను కేటాయించాలని అన్నారు. స్మార్ట్ సిటీ పనులను కూడా వేగవంతంగా పూర్తి చేస్తామన్నారు. నాలాల ఆక్రమణ తొలగింపు విషయంలో కార్పొరేషన్‌కు అనేక ఒత్తిళ్ల ఇబ్బందులు ఎదురవుతున్నాయని పేర్కొన్నారు. రెవిన్యూ, సాగునీటిపారుదల, ఇతర శాఖల అధికారుల సహకారం అందిస్తే నాలాల విస్తరణ పనులను పూర్తి చేయవచ్చునని తెలిపారు.

**-ఎంపి కడియం కావ్య మాట్లాడుతూ....**

నగరాభివృద్ధికి కేంద్ర ప్రభుత్వం భాగస్వామ్యం ఎంతో అవసరమన్నారు. వరంగల్‌లో అనేక పురాతన ఆలయాలు నెలవై ఉన్నాయని, వాటి పునరుద్దరణ పనులను పూర్తి చేసినట్లయితే ఆధ్యాత్మిక పర్యాటన కేంద్రంగా వరంగల్ నిలుస్తుందన్నారు. కేంద్రం నుండి వరంగల్ అభివృద్ధికి నిధులను తీసుకువచ్చేందుకు కృషి చేస్తానని చెప్పారు.

**-పశ్చిమ ఎమ్మెల్యే నాయిని మాట్లాడుతూ....**

పార్కు స్థలాలు చాలా చోట్ల కబ్జాలకు గురయ్యాయని మంత్రి దృష్టికి తీసుకువెళ్లారు. విలువైన పార్కు స్థలాల ఆక్రమణలపై చర్యలు చేపట్టాలన్నారు. అధికారులు, ప్రజాప్రతినిధులు అభివృద్ధికి సమిష్టిగా కృషి చేస్తున్నారని పేర్కొన్నారు. వరంగల్ ఎంజిఎం అభివృద్ధికి వసతుల కల్పనకు ప్రత్యేక చొరవ తీసుకోవాలని మంత్రిని కోరారు. ఆయా జిల్లాలకు సంబంధించిన గ్రేటర్ వరంగల్ సంబంధించిన వివిధ అంశాలను గురించి కలెక్టర్లు ప్రావీణ్య, డాక్టర్ సత్యశారద, జీడబ్ల్యూఎంసి కమీషనర్ అశ్విని తానాజీ వాకడే తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్సీ బస్వరాజు సారయ్య, కుడా చైర్మన్ ఇనగాల వెంకట్రాంరెడ్డి, అదనపు కలెక్టర్లు వెంకట్‌రెడ్డి, సంధ్యారాణి, సంబంధిత శాఖల అధికారులు, మున్సిపల్, కుడా అధికారులు పాల్గొన్నారు.

**-జంక్షన్ అభివృద్ధి పనులను ప్రారంభించిన మంత్రి....**

వరంగల్ బస్టాండ్ సమీపంలో గల ఎన్ఎస్ఎం జంక్షన్ వద్ద బల్దియా స్మార్ట్ సిటీ నిధులు రూ. 60లక్షల వ్యయంతో ఏర్పాటు చేసిన జంక్షన్ అభివృద్ధి పనులను రాష్ట్ర దేవాదాయ అటవీ పర్యావరణ శాఖ మంత్రి కొండా సురేఖతో కలిసి రాష్ట్ర రెవిన్యూ సమాచార పౌరసంబంధాల గృహ నిర్మాణ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో పలువురు అధికారులు, ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.





## ఘనంగా తెలంగాణ విమోచన దినోత్సవం

నర్సంపేట, సెప్టెంబర్ 17, ప్రభాతవార్త




పని చేస్తుందని పాలకుల దోపిడీ ప్రయోజనాలకు వ్యతిరేకంగా నేటి సమాజం మంగళవారం సిపిఐ ఎంఎల్ న్యూడెమోక్రసీ పార్టీ ఆధ్వర్యంలో తెలంగాణకు విద్రోదినంగా పాటిస్తూ నర్సంపేటలో స్థానిక అంబేద్కర్ సెంటర్లో నిరసన కార్యక్రమం చేశారు. ఈ సదర్భంగా సిపిఐ ఎంఎల్ న్యూడెమోక్రసీ ఎలకంటి రాజేందర్ అఖిల భారత రైతు కూలీ సంఘం ఏఐకేఎంఎస్ డివిజన్ అధ్యక్ష కార్యదర్శులు గట్టి కృష్ణ, జక్కుల తిరుపతి మాట్లాడుతూ సాయుధ రైతాంగ పోరాట స్ఫూర్తి తోటి ముందుకు సాగాల్సిన అవసరం అప్పుడు ఇప్పుడు మాత్రమే ప్రజల మౌలిక సమస్య అయిన భూమి సమస్య పరిష్కారం అవుతుందని ఆనాడు తెలంగాణ సాయుధ పోరాటం సాగిస్తున్న కమ్యూనిస్టు పార్టీ ఆధ్వర్యంలో దాదాపు లక్షలాది ఎకరాల భూమిని దొరల భూస్వాములు దేశ్మఖల నుండి గుంజి పేద ప్రజలను పంచన చరిత్ర 3000 గ్రామాలలో విముక్తి ప్రాంతాలుగా ఏర్పాటు చేసుకున్నటువంటి చరిత్ర ఆనడు ఉందని నేడు పాలకులు కార్పొరేట్ బాలుజాతి శక్తులకు అప్పనంగా దోచిపెడుతున్నాని నేటి సమాజం పోరాడకపోతే భవిష్యత్తు లేదని అన్నారు. ఈ కార్యక్రమంలో ఏఐకేఎంఎస్ జిల్లా డివిజన్ నాయకులు భోగి సారంగపాణి, భీమాగాని మల్లయ్య, భద్రాజి పిఓడబ్ల్యూ జిల్లా ప్రధాన కార్యదర్శి పూలక్క, నాయకురాలు సౌందర్య, ఏఎఫ్టియు జిల్లా సహాయ కార్యదర్శి బరిగెల కుమార్, నాయకులు ఐలన్న, రాజు, తదితరులు పాల్గొన్నారు.

## దశాబ్ది ఉత్సవాల్లో పురోహితునికి సన్మానం

నల్లబెల్లి, సెప్టెంబర్ 17, ప్రభాతవార్త



మండలంలోని నారక్కపేట గ్రామంలోని మూడవ వార్డులో గత పది సంవత్సరాలుగా గణేష్ నవరాత్రి మహోత్సవం అంగరంగ వైభవంగా నిర్వహించడంతో ఆ నిర్వాహణకు వేద మంత్రాలతో సహకరించిన స్థానిక పురోహితుడు దంచనాల వీరభద్రాచార్యులను గణేష్ ఉత్సవ కమిటి మంగళవారం శాలువా కప్పి ఘనంగ సన్మానించడంతో పాటు జ్ఞాపికను అందజేశారు. ఈ కార్యక్రమంలో విగ్రహ దాత ఈర్ల ప్రశాంత్, మాజీ వార్డు సభ్యుడు సిద్ద స్వామి, ఉత్సవ కమిటీ సభ్యులు రాంబాబు, రామకృష్ణ, సిద్దు, వంశీ, అజయ్, భరత్, వేణు, రాకేష్, లక్ష్మణ్, విజయ్, వినయ్, హరిప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

## మంత్రుల పర్యటనకు ఏర్పాట్లను పరిశీలించిన ఎమ్మెల్యే

నెక్కొండ, సెప్టెంబర్ 17, ప్రభాతవార్త

ఈనెల 19న మెడికల్ కళాశాల జిల్లా ఆసుపత్రి ప్రారంభోత్సవ కార్యక్రమానికి రాష్ట్ర మంత్రులు వస్తున్న నేపథ్యంలో స్థానిక ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి మంగళవారం ఏర్పాట్లను పరిశీలించారు. వైద్య కళాశాల ప్రారంభోత్సవానికి వైద్య ఆరోగ్య శాఖ మంత్రి దామోదర రాజనర్సింహా, జిల్లా ఇంచార్జి మంత్రి పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డిలు హాజరుకానున్నందున వైద్య కళాశాల సమీపంలో ఎలిప్యాడ్ నిర్మాణ పనులను పరిశీలించారు. ఎమ్మెల్యేతో పాటు మార్కెట్ కమిటీ చైర్మన్ పాలాయి శ్రీనివాస్, మహిళా జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షురాలు కర్నాటి పార్వతమ్మ, జిల్లా అధికార ప్రతినిధి తక్కళ్లపల్లి రవీందర్‌రావు, స్థానిక ఏసీపీ కిరణ్‌కుమార్, సిఐ రమణమూర్తి తదితరులు పాల్గొన్నారు.



## ముగిసిన గణేష్ నిమజ్జన కార్యక్రమం

### -మండల ప్రజలకు కృతజ్ఞతలు తెలిపిన అధికారులు

నల్లబెల్లి, సెప్టెంబర్ 17, ప్రభాతవార్త



గణపతి నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా గణేష్ నిమజ్జన కార్యక్రమం శాంతియుత కార్యక్రమంలో ముగియడంతో ఆయా శాఖల అధికారులు మండల ప్రజలకు కృతజ్ఞతలు తెలియజేశారు. మండలంలోని అన్ని గ్రామాలలో కుల సంఘాలు, యువజన సంఘాలు, దేవాలయాల ఆధ్వర్యంలో గణపతి నవరాత్రులు నిర్వహించిన అనంతరం ఆ గణనాథున్ని నిమజ్జనం చేసేందుకు గ్రామాలలో శాంతియుతంగా శోభయాత్ర నిర్వహించి ప్రశాంతంగా అధికారులు సూచించిన చెరువుల్లో నిమజ్జనం చేయడంతో పాటు స్నేహ భావంతో ఎలాంటి అవాంచనీయ సంఘటనలు చోటు చేసుకోకుండా కార్యక్రమం చేపట్టడంతో అధికారులు ఊపిరి పీల్చుకున్నారు. డప్పుచప్పుళ్లు మైకు శబ్దాలు, భజనా కార్యక్రమాలు కోలాటాల మధ్య గణేష్ నిమజ్జన కార్యక్రమం ప్రశాంతంగా ముగిసింది. ముందస్తు చర్యల్లో భాగంగా ఆయా శాఖల ఉన్నతాధికారుల ఆదేశానుసారం డిజిఐ సౌండ్స్ గణేష్ శోభయాత్రలో అనుమతించక పోవడంతో ప్రశాంత వాతావరణంలో పండుగను ప్రతిభింబించే విధంగా గణేష్ నిమజ్జన కార్యక్రమం జరిగినట్లు అధికారులు, భక్తులు, కుల సంఘాల నాయకులు, యువజన సంఘాల నాయకులు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో తహసీల్దార్ ముప్పు కృష్ణ, ఎంపిడివో నర్సింహమూర్తి, మండల పంచాయతీ అధికారి రవి, ఎస్ఐ ప్రశాంత్‌బాబు, ఆయా శాఖల సిబ్బంది కుల సంఘాలు, యువజన సంఘాల అధ్యక్షులు, కార్యవర్గ సభ్యులు పంచాయతీ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## ముస్లింల ఆధ్వర్యంలో అన్నదాన కార్యక్రమం

చెన్నారావుపేట, సెప్టెంబర్ 17, ప్రభాతవార్త



మండలంలోని ఉప్పరపల్లి గ్రామంలో ముస్లిం సోదరుల ఆధ్వర్యంలో సోమవారం రాత్రి అన్నదాన కార్యక్రమం చేపట్టారు. మహమ్మద్ ప్రవక్త సల్లల్లాహు వలేహి వసల్లం పుట్టినరోజు సందర్భంగా నిర్వహించే మీలాద్-ఉన్-నబీ పురస్కరించుకొని గ్రామం నందు ముస్లిం సోదరులు చేపట్టిన అన్నదనానికి గ్రామస్తులు తరలివచ్చారు. ఈ కార్యక్రమానికి కుల మతాలతో సంబంధం లేకుండా అందరినీ ఆహ్వానించడం జరిగింది. మహమ్మద్ ప్రవక్త సూచించిన విధంగా ప్రజలందరూ సన్మార్గంలో నడిచి చెడును విడనాడి సమాజ శ్రేయస్సుకు ప్రజలందరూ ఏకమై నడవాలని ముస్లిం సోదరులు పిలుపునిచ్చారు. జలీల్ ఆఫీస్, షరీఫ్, మదిన మసీద్ కమిటీ సభ్యులు కలామ్స్ ఫౌండేషన్ వ్యవస్థాపన అధ్యక్షులు ఎండి భాషమీయా, కార్యదర్శి పరికి మధుకర్, శ్రీపాల్ రెడ్డి శ్రీనివాస్ రెడ్డి, కరుణాకర్ రెడ్డి, కోటి, బుచ్చిరెడ్డి పాల్గొన్నారు.

## పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలి

నెక్కొండ, సెప్టెంబర్ 17, ప్రభాతవార్త



స్వచ్ఛత హి సేవ కార్యక్రమంలో భాగంగా నెక్కొండ మండల కేంద్రంలో భాగ్యలక్ష్మి గ్రామైక్య సంఘం సమావేశంలో ఎంపిడివో దయాకర్ ముఖ్య అతిథిగా పాల్గొని స్వచ్ఛతాహిసేవ కార్యక్రమం సభ్యులకు వివరిస్తూ కార్యక్రమం ప్రారంభమై అక్టోబర్ 2 గాంధీ జయంతి ముగుస్తుందని తెలిజేయడం జరిగింది. రోజు వారి కార్యక్రమాలు వివరించారు. వ్యక్తిగత, పరిశుభ్రత, ఇంటి పరిశుభ్రత, ఇంటి ఆవరణంలో పరిశుభ్రత పాటించాలని, తెలియజేయడం, సభ్యులందరి చేత ప్రతిజ్ఞ చేయించారు. ఏపీఎం శ్రీనివాస్, ఏపీవో జాకబ్, సదానందం, మండల సమాఖ్య అధ్యక్షురాలు మార్త లావణ్య, వీవో అశ్యక్షురాలు శ్రీదేవి, కార్యదర్శి సరిత, రవీందర్, ఏకాంబరం, వెంకటయ్య, మాణిక్యం, వీవోఏ, సతీష్, వివిధ మహిళా సంఘాల లీడర్లు పాల్గొన్నారు.

## వేలం పాటలో లడ్డుని దక్కించుకున్న ఆటో డ్రైవర్

చెన్నారావుపేట, సెప్టెంబర్ 17, ప్రభాతవార్త



చెన్నారావుపేట మండలం అక్కల్‌చెడ గ్రామంలో గణపతి వద్ద సోమవారం రాత్రి జరిగిన లడ్డు వేలంలో ఇదే గ్రామానికి చెందిన ఆటో డ్రైవర్ కరెడ్ల శివ రూపాయలు 28వేలకు 5కేజీల లడ్డుని దక్కించుకున్నారు. అలాగే లడ్డు డ్రాలో పాల్గొని చిన్నారి ఒంటెల శ్రీయుత కేజీ లడ్డుని దక్కించుకున్నారు. అనంతరం గణపతి ఉత్సవ కమిటీ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ఉట్టి కార్యక్రమంలో చిన్నారులు పాల్గొన్నారు. అనంతరం డిజె పాటలతో అంగరంగ వైభవంగా ఊరేగింపుగా గణనాథుడు గంగమ్మ ఒడిలోకి చేరాడు. ఈ కార్యక్రమంలో ఉత్సవ కమిటీ సభ్యులు పులిశెరు రాజేందర్, పెండ్యాల ఐలుమల్లు, వహీద్ ఒంటరి రాజు, ఒంటరి అశోక్, పడిదం అనిల్, కయాజ్, శ్రీకాంత్, పెండ్యాల నగేష్, పడిదం హరికృష్ణ, రాకేష్, కొత్త శ్రీకాంత్, సునీల్, పవన్, రవి, త్రినేష్, సుప్రియ, అనిత, లత, రవళి, త్రిలోక, సంధ్య తదితరులు పాల్గొన్నారు.

**-అమీనాబాద్ గ్రామంలో.....**

మండలంలోని అమీనాబాద్ గ్రామంలోని మామిండ్లపల్లెలో గణపతి వద్ద నవ భారత్‌యూత్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన లడ్డు లక్కీ డ్రాలో ఎర్ర రాధ రామయ్య 5 కేజీల లడ్డుని 1 గ్రామ్ గోడల్డ్‌ని గెలుచుకున్నారు. ఈ కార్యక్రమంలో మాజీ జడ్పిటిసి పత్తినాయక్, సొసైటి చైర్మన్ మురారీ రవి, మాజీ ఎంపిటిసి అమ్మ సుమలత, రాజేష్, కానిస్టేబుల్ క్రాంతి యూత్ అధ్యక్షులు మేడి రాజ్‌కుమార్, పల్లకొండ తిరుపతి, ఎర్ర రాజన్న, అమ్మ రవి, మరాఠీ రవి, అన్నా రమేష్ తదితరులు పాల్గొన్నారు.

## పాఠశాల అభివృద్ధి కోసం పాటుపడాలి

దుగ్గొండి, సెప్టెంబర్ 17, ప్రభాతవార్త



పాఠశాల అభివృద్ధి కోసం ప్రతి ఒక్కరు పాటుపడాలని పాఠశాల ప్రధానోపాధ్యాయుడు ఎలుగొండ రామస్వామి అన్నారు. మంగళవారం కమీషనర్ అండ్ డైరెక్టర్ ఆఫ్ స్కూల్ ఎడ్యూకేషన్ హైదరాబాద్ తెలంగాణ ప్రభుత్వ ఉత్తర్వులను పురస్కరించుకొని జిల్లా పరిషత్ ఉన్నత పాటశాలలో విద్యార్థులు ఉపాధ్యాయులు కలిసి స్వభావ స్వచ్ఛత సంస్కార్ స్వచ్ఛ కార్యక్రమం మార్చి సెప్టెంబర్ 14 నుండి అక్టోబర్ 2 వరకు కార్యక్రమం ఉంటుందన్నారు. ముందుగా పాఠశాల ప్రాంగణంలో పగిలిపోయిన శాపతి బండలను తొలగించారు. వంటగదిలో పేర్కొని ఉన్న చెత్తా చెదారాన్ని తొలగించారు. వంట గదిలో ఉన్న సామాను బయట పెట్టి శుభ్రం చేశారు. ట్రాక్టర్ ద్వారా వ్యర్థ్య పదార్థాలను బహిరంగంగా ప్రదేశంలో ఒక మూల ఉపయోగంలో లేని ప్రాంతంలో వేశారన్నారు. మన చుట్టు ఉన్న పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలన్నారు. విద్యార్థులు వ్యక్తిగత పరిశుభ్రతపై ప్రత్యేక శ్రద్ధ వహించాలన్నారు. ఈ వర్షాకాలంలో కలుషితమైన నీరు త్రాగి అనారోగ్యాల భారిన పడవద్దన్నారు. విద్యార్థులకు పలు అంశాలపై అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు విజయలక్ష్మి, సుశీల, ఎస్‌కె.అహ్మద్, మహేష్, సంధ్యారాణి, మురళీధర్, రజిని, కిరణ్‌కుమార్, కరుణ తదితరులు పాల్గొన్నారు.

## దుగ్గొండిలో విశ్వకర్మ జయంతి వేడుకలు

దుగ్గొండి, సెప్టెంబర్ 17, ప్రభాతవార్త

మండల కేంద్రంలో విశ్వకర్మ జయంతి వేడుకలు విశ్వబ్రాహ్మణ సంఘం కమిటీ ఆధ్వర్యంలో మంగళవారం ఘనంగా నిర్వహించారు. ముందుగా చిత్రపటానికి బిఆర్ఎస్ ఎన్ఆర్ఐ నాయకులు శానబోయిన రాజ్‌కుమార్ పూలమాల వేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విశ్వకర్మ జయంతి హిందూ దేవుడు దైవిక వాస్తు శిల్పి అయిన విశ్వకర్మ పుట్టిన రోజు పూజలు చేస్తారన్నారు. పురాణాల ప్రకారం విశ్వకర్మ స్వయంబూగా ప్రపంచ సృష్టి కర్తగా పరిగణించబడ్డారన్నారు కృష్ణుడు పరిపాలించిన పవిత్రమైన ద్వారక నగరాన్ని ఇంద్రప్రశస్త రాజ భవనాన్ని నిర్మించడంతో పాటు దేవతలకు అనేక అద్భుతమైన ఆయుదాలను తయారు చేశారన్నారు. ఈ కార్యక్రమంలో సంఘ అధ్యక్షులు పోలోజు చంద్రాచారి, తిమ్మంపేట మాజీ సర్పంచ్ మోడెం విద్యాసాగర్, మాచినపల్లి బ్రహ్మం రాజేందర్, కొండ్రోజు చంద్రమౌళి, మొగులోజు రాజు, చారి, ఎలిషోజు శ్రీనివాసచారి, చీరాల సత్యం, అంబరి రమేష్, కందిపెల్లి శంకర్ తదితరులు పాల్గొన్నారు.

# పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలి

**-కాటారం పిహెచ్‌సీ వైద్యాధికారిణీ డాక్టర్ మౌనిక**

**-ఎయిడ్స్‌పై అవగాహన కల్పించిన ఐసిటిసి కౌన్సిలర్ గాదె రమేష్**



కాటారం, సెప్టెంబర్ 17, ప్రభాతవార్త

కాటారం ప్రాథమిక ఆరోగ్య కేంద్రం పరిధిలోగల మేడిపల్లి గ్రామంలో కాటారం పిహెచ్‌సీ వైద్యాధికారిణీ డాక్టర్ మౌనిక ఆదేశాల మేరకు ఉచిత ఆరోగ్య వైద్య శిభారాన్ని నిర్వహించారు. ప్రజలకు ఆరోగ్య పరీక్షలు నిర్వహించి సీజనల్ వ్యాధుల పట్ల అవగాహన కల్పించారు. టైపాయిడ్, మలేరియా, చికెన్‌గునియా,, కలరా వివిధ వ్యాధుల గురించి ప్రజలకు అవగాహన కల్పించి డ్రైడేను నిర్వహించారు. గ్రామంలో స్వచ్ఛతాహి సేవ పక్షోత్స వాలను నిర్వహించారు. ప్రజలకు పరిసరాల పరిశుభ్రత గురించి, ఇంటి చుట్టూ ఉన్న పరిసరాల శుభ్రతీ గురించి తెలియజేశారు. దోమలు పుట్టకుండా, కుట్టకుండా చూసుకోవాల్సి న జాగ్రత్త చర్యల పట్ల వివరించారు. అదేవిధంగా ప్రజలకు ఎయిడ్స్ వ్యాధి పట్ల అవగాహన కల్పించారు. వైద్య శిభిరంలో మహదేవపూర్‌ఐసిటిసీ కౌన్సిలర్ గాదె రమేష్ ప్రజలకు అవగాహన లక్పించారు. మేడిపల్లి గిరిజన బాలికల ఆశ్రమ పాఠశాలలో కూడా పిల్లలకు అవగాహన కల్పించారు. ఎయిడ్స్ వ్యాధి అంటూ వ్యాధి కాదు అంటించుకునే వ్యాధి అని తెలియజేశారు. హెచ్‌ఐవి పరీక్షలో పాజిటీవ్‌గా నిర్ధారణ అయితే భాగస్వాములను కూడా హెచ్‌ఐవి పరీక్షలు చేయించాలని తెలిపారు. హెచ్‌ఐవి పరీక్షలఅఉ అన్ని ప్రభుత్వ ఆసుపత్రిలో ఉచితంగా చేస్తారని, రోగి యొక్క వివరాలను గోప్యంగా ఉంచబడతాయని తెలిపారు. కావున ఇట్టి సేవలను సద్వినియోగం చేసుకోవాలన్నారు. ఉచిత ఆరోగ్య వైద్య శిభిరంలో సిహెచ్‌ఓ పి.నిర్మల, ఐసిటిసీ కౌన్సిలర్ గాదె రమేష్, హెల్త్ అసిస్టెంట్ కాపర్తి రాజు, ఏఎన్ఎం కుమ్మరి రజిత, గ్రామ పంచాయతీ కార్యదర్శి రాకేష్, ఆశాకార్యకర్త కొండగోర్ల లక్ష్మీ తదితరులు పాల్గొన్నారు.




కాటారం,కాళేశ్వరం, మల్హర్‌రావు, మహముత్తారం

## ఘనంగా ప్రజాపాలన దినోత్సవం

**-కార్యాలయాల ఎదుట మువ్వన్నెల జెండాలు**

చిట్యాల, సెప్టెంబర్ 17, ప్రభాతవార్త



రాష్ట్ర ప్రభుత్వం సెప్టెంబర్ 17ను ప్రజాపాలన దినోత్స వంగా ప్రకటించింది. ఈనేపథ్యంలో మండలకేంద్రంలో మంగళవారం ప్రజాపాలన దినోత్స వ వేడుకలను అధికారులు ప్రజలు ఘనంగా జరుపుకున్నారు. ప్రభుత్వ కార్యాలయం ఎదుట జాతీయ జెండాలను ఆవిష్కరించారు. తహాశీల్దారన కార్యాలయంలో తహాశీల్దార్ హేమచ మండల పరిషత్ కార్యాలయంలో ఎంపిడిఓ రామకృష్ణ, వ్యవసాయ మార్కెట్‌లో ఛైర్‌ఫర్స న్ గుమ్మడి శ్రీదేవి-సత్యనారాయణ, పోలీస్ స్టేషన్‌లో ఎస్సై శ్రావణ్ కుమార్, సివిల్ ఆసుపత్రిలో వైద్యురాలు అఖిల, పిఏసిఎస్ కార్యాలయంలో ఛైర్మన్ కుంభం క్రాంతి కుమార్ రెడ్డి, ఐకేపి కార్యాలయం ఎదుట ఏపిఎం మంజుల, గ్రామ పంచాయతీలలో పంచాయతీ కార్యదర్శులు, సాంఘీక సంక్షేమ బాలికల వసతి గృహంలో ప్రిన్సి పాల్ గోల్కోండ భిక్షపతి, బిజేపి పార్టీ మండల అధ్యక్షులు బుర్ర వెంకటేష్ గౌడ్‌లు జాతీయ జెండాలను ఆవిష్కరించారు.

## మృతుడి కుటుంబాన్ని పరామర్శించిన బిజేపి మండల అధ్యక్షుడు

చిట్యాల, సెప్టెంబర్ 17, ప్రభాతవార్త



మండలంలోని ఒడితల గ్రామానికి చెందిన మండల మెర్చా మహిళ అధ్యక్షురాలు ఉడుత వనక్క తండ్రి కోడూరి రాజ్యసమ్మయ్య ఇటీవల అనారోగ్యంతో మీతి చెందాడు. మృతుడి కుటుంబ సభ్యులను బిజేపి మండల అధ్యక్షుడు బుర్ర వెంకటేష్ గౌడ్ పరామర్శించి ఓదార్చారు. ఆయన వెంట బిజేపి నాయకులు ఓబిసి మోర్చ జిల్లా అధ్యక్షుడు తీగల జగ్గయ్య, గొర్రె శశి కుమార్, మాచర్ల రాము, శ్రీపెల్లి అనిలన, మైదం శ్రీకాంత్, పలాన్ల ప్రవీణన, సుదాగాని శ్రీనివాసన రావు, రాకేష్, తదితరులు పాల్గొన్నారు.

## సాయుధ పోరాట యోదుడు తోడేటి కొమరయ్యకు ఘనసన్మానం

గార్ల, సెప్టెంబర్17 ప్రభాతవార్త:

సాయుధ పోరాట యోదుడు, స్వాతంత్ర్య సమరయోదుడు తోడేటి కొమరయ్యను సిపిఐ మండల కమిటి ఆద్వర్యంలో ఘనంగా సన్మానించారు. తెలంగాణ సాయుధ పోరాట వారోత్స వాలలో భాగంగా మంగళవారం స్థానిక సిపిఐ పార్టి కార్యాలయంలో వారోత్స వాలను ఘనంగా నిర్వహించారు. ఈసందర్బంగా మండల కేంద్రానికి చెందిన సీనియర్ నాయకులు, సాయుధ పోరాట యోధులు, స్వాతంత్ర్య సమర యోధులు తోడేటి కొమరయ్యను మండల కమిటి ఆద్వర్యంలో పూలమాలలు, శాలువాలతో ఘనంగా సన్మాంచారు. అనంతరం ఎర్రజెండాను ఎగురవేశారు. మండల కార్యదర్శి జంపాల వెంకన్న, నాయకులు జనార్ధన్, భిక్షమయ్య, పిచ్చయ్య, పాల్గొన్నారు.

## అవార్డుల కన్నా ప్రజల ఆత్మీయ అభిమానం మిన్న

గార్ల, సెప్టెంబర్17 ప్రభాతవార్త:



చేస్తున్న మానవసేవలకు అందుకుంటున్న అవార్డుల కన్నా నాప్రజలు ఆత్మీయంగా పంచుతున్న అభిమానంతో సరిపోవని అన్నం ఫౌండేషన్ వ్యవస్థాపక అద్యక్షులు గార్ల మండల గండిగ్రామ వాసి అన్నం శ్రీనివాస్ అన్నారు. గణేష్ నవరాత్రులలో భాగంగా గణేష్ యువసేనా వర్తక సంఘభవన్‌లో గణపయ్య మండపం వద్ద నిర్వహిస్తున్న సాంస్కృతిక కార్యక్రమంలో సోమవారం ఆయన ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈసందర్బంగా ఆయన మాట్లాడుతు పిల్లలు, యువత బాల్యం నుండియే సేవాభావాన్ని అలవర్చుకోవాలని, కనిపెంచిన తల్లిదండ్రులు, విద్యనేర్పిన గురువులను మరచిపోరాదని, సమాజంలో విలువలను కాపాడుకోవాలని, సమాజం గర్వించదగినట్లు ఎదగాలని సూచించారు. అనంతరం కమిటి నిర్వహించిన పోటిలలో విజేతలుగా నిలిచిన విద్యార్థులకు బహుమతులు అందజేయడమే కాక భక్తులకు భగవత్‌గీత గ్రంధాలను అందించి అభినందించారు. గణేష్ యువసేన కమిటి అన్నం శ్రీనివాస్‌ను పూలమాలలు, శాలువాలతో ఘనంగా సత్కరించారు. ఈకార్యక్రమంలో గణేష్‌యువ సేనకమిటి, విద్యార్థులు, ప్రముఖులు, పెద్దలు, భక్తులు, తదితరులున్నారు.

## విఘ్నేశ్వరుడి శోభయాత్రలో భక్తులకు మజ్జిగ చల్లనినీరు పంపిణి

గార్ల, సెప్టెంబర్17 ప్రభాతవార్త:



మండలం లో గణపయ్య నవరాత్రులను విజయవంతంగా పూర్తి చేసుకొని గణనాథుడి నిమజ్జన కార్యక్రమంలో భాగంగా మంగళవారం మండల పరిధిలోని ఆయా గణేష్‌కమిటిల ఆద్వర్యంలో నవరాత్రులు పూజలు అందుకున్న గణపయ్యలను వివిధ గ్రామాలు, మండల కేంద్రంలోని మండపాల వద్ద వినాయక విగ్రహాలను ప్రధాన పురవీధుల్లో శోభయాత్ర నిర్వహించారు. ఈసందర్బంగా గార్ల ఫ్రెండ్స్ గ్రూప్ సభ్యులు, ముస్లీం సహోదరులు ఆద్వర్యంలో శోభయాత్రలో పాల్గొన్న గణేష్ కమిటి సభ్యులు, భక్తులకు ఉచితంగా చల్లని మజ్జిగ, చల్లని తాగునీటిని సరఫరా చేసి భక్తుల దాహాన్ని తీర్చారు. విఘ్నేశ్వరుడి నిమజ్జన శోభయాత్రలో పాల్గొన్న మండల పరిధిలోని భక్తులందరికి ఉచితంగా మజ్జిగ, తాగునీరు సరఫరా చేసినందుకు ప్రముఖులు, పలువురు హర్షించి, భక్తులు కృతజ్ఞాతాభినందనలు తెలిపారు. పంపిణి కార్యక్రమంలో ఫ్రెండ్స్ గ్రూపు సభ్యులు ఎండి రహీం, ఎండి షబ్బీర్, షేక్ అఫ్జల్, షేక్ ఇమ్రాన్, పుష్ప ఎలక్ట్రానిక్ మెరుగు దుర్గాప్రసాద్, ఆగాల రాముడు, షేక్ పాషా, నరేష్‌రెడ్డి, టీవి మెకానిక్ పాష, సతీష్, విజయ్, సతీష్, నాని, సద్దాం, మెరాజ్, షేక్ అక్బర్, సాయి, బి.కౌశిక్, తదితరులున్నారు.

## ఘనంగా తెలంగాణ పరిపాలన దినోత్సవ వేడుకలు

మహముత్తారం, సెప్టెంబర్ 17, ప్రభాతవార్త



మహముత్తారం మండలంలో ఘనంగా తెలంగాణ పరిపాలన దినోత్స వ వేడుకలను మంగళవారం ఘనంగా నిర్వహించారు. ఈసందర్భంగా ప్రభుత్వ కార్యాలయాలలో జాతీయ జెండాను ఆవిష్కరించి, స్వీట్లు పంపిణీ చేశారు. కార్యక్రమంలో తహాశీల్దార్ శ్రీనివాస్, ఎస్సై మహేందర్ యాదవ్, ఇతరత్రా అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## తెలంగాణ చరిత్రను పార్యంశాల్లో నేర్పించాలి

మొగుళ్లపల్లి, సెప్టెంబర్ 17, ప్రభాతవార్త



తెలంగాణ చరిత్రను పార్యంశాల్లో చేర్పించి భావితరాలకు అందించాలని బిజేపి భూపాలపల్లి నియోజకవర్గ కన్వీనర్ రవీందర్ రెడ్డి ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. మంగళవారం సెప్టెంబర్ 17ను పురస్కరించుకొని మండలకేంద్రంలో బిజేపి మండల అధ్యక్షుడు చేవ్వ శేషగిరి యాదవ్ ఆధ్వర్యంలో జాతీయ జెండాను ఆవిష్కరించారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ..దేశానికంతా 1947ఆగష్టు 15న స్వాతంత్ర్య వస్తే..హైదరాబాద్ సంస్థానం మాత్రం నిజాం రజాకార్ల పాలనలో మగ్గిందన్నారు. రజాకారులపై తెలంగాణ ప్రజలు తిరగబడేడంతో..నాటి హోం మంత్రి సర్దార్ వల్లభాయ్ పటేల్ వీరత్వంతో తెలంగాణ విముక్తందైదన్నారు. నాటి చరిత్రను తెలంగాణకు రాబోయే పౌరులకు అందించి, తెలంగాణ చరిత్రను ప్రపంచానికి చాటి చెప్పాల్సిన అవసరం ప్రభుత్వానికి ఉందన్నారు.

-ఘనంగా ప్రధాని జన్మదిన వేడుకలు..

ప్రధాన మంత్రి నరేంద్ర మోడీ జన్మదిన వేడుకలను బిజేపి శ్రేణులు మండలకేంద్రంలో ఘనంగా నిర్వహించారు. ఈసందర్భంగా తీపి పంకాలు చేసి పంపకాలు చేసి పండ్లు పంపిణీ చేశారు. కార్యక్రమంలో బిజేపి నాయకులు కుమ్మరి సారయ్య, బండారి రవీందరన, బలుగూరి కిషన్ రావు, వేముల రాజయ్య, మోరే వేణుగోపాల్ రెడ్డి, బండారి శ్రీనివాస్, పులి వెంకట్ రెడ్డి, పోతుగంటి సాయిలు, సమ్మోజు భాస్కర్, బల్గురి కిషన్ రావు, వైనాల ప్రియాంక, శివకుమార్, పాల్గొన్నారు.

## సిఐకి పితృవియోగం పలువురి నాయకుల పరామర్శ

చిట్యాల, సెప్టెంబర్ 17, ప్రభాతవార్త



చిట్యాల మండలకేంద్రానికి చెందిన సీఐ స్వామి తండ్రి నరసయ్య అనారోగ్యంతో మృతి చెందాడు. ఈవిషయం తెలుసుకున్న మాజీ జడ్పీటీసీ గొర్రె సాగరన, బిఆర్ఎస్, కాంగ్రెస్ నాయకులు మీతుడి కుటుంబ సభ్యులను పరామర్శించి ఓదార్చారు. సీఐ స్వామి ప్రస్తుతం ఖమ్మం టౌన్‌లో పనిచేస్తున్నారు. సిఐ స్వామిని పరామర్శించిన వారిలో అల్లం రవీందర్, సురేష్ బాబు, కట్టుకూరి నరేందర్, చిలుకల రాజ కొమురయ్య, దెబ్బేట రమేష్, గుండా రవీందర్, బుర్ర లక్ష్మణ్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

# సెప్టెంబర్ 17 ప్రజాపాలన దినోత్సవం

## -జాతీయ జెండాను ఆవిష్కరించిన ఎమ్మెల్యే రాజేందర్ రెడ్డి



*ప్రభాతవార్త-సుబేదారి:*

సెప్టెంబర్ ప్రజా పాలన దినోత్సవం సందర్భంగా వరంగల్ పశ్చిమ నియోజకవర్గ క్యాంప్ కార్యాలయంలో మరియు హనుమకొండ జిల్లా కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో హనుమకొండ జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు, వరంగల్ పశ్చిమ నియోజకవర్గ శాసనసభ్యులు నాయిని రాజేందర్ రెడ్డి, వరంగల్ జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షురాఉ ఎర్రబెల్లి స్వర్ణలత జాతీయ జెండాను ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో కూడా చైర్మన్ ఇనాగాల వెంకట్రాం రెడ్డి, మున్సిపల్ కార్పొరేషన్ ఫ్లోర్ లీడర్ తోట వెంకటేశ్వర్లు, కార్పొరేటర్లు మామిండ్ల రాజు, వేముల శ్రీనివాస్, విజయ శ్రీ, రజాలి, జిల్లా మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు బంక సరళ, మాజీ కార్పొరేటర్లు ఏ.నాగరాజు, సుంచు చంద్రయ్య, రావుల సదానందం, బ్లాకు కాంగ్రెస్ అధ్యక్షుడు బంక సంపత్ యాదవ్, సీనియర్ నాయకులు బాబా భాయ్, సయ్యద్ రజాలి, తౌటం రవీందర్, బొజ్జ సమ్మయ్య యాదవ్, రాజేశ్వరరావు, జనార్ధన్, రహీమున్నిసా బేగం, సుగుణాకర్ రెడ్డి, లారెన్స్, సుధాకర్, జాఫర్, రమేష్, శ్రీధర్ యాదవ్, అజ్గర్ తదితరులు పాల్గొన్నారు.

**సుబేదారి పోలీస్‌స్టేషన్‌లో...:** సెప్టెంబర్ 17 ప్రజాపాలన దినోత్సవం సందర్భంగా సుబేదారి ఇన్స్పెక్టర్ పి.సత్యనారాయణ రెడ్డి పోలీస్ స్టేషన్ సిబ్బందికి ఉద్బొటన చేస్తూ 1947 ఆగస్టు 15న భారతదేశంలోని 562 సంస్థానాలలో 559 సంస్థానాలు మాత్రమే భారత స్వాతంత్ర దినోత్సవాన్ని జరుపుకుంటూ మువ్వన్నెల జెండా ఎగరవేశారు. కానీ మిగతా మూడు సంస్థానాలలో స్వాతంత్ర దినోత్సవం నిర్వహించబడుటలేదు. అవి జునాఘడ్(గుజరాత్), జమ్ము అండ్ కాశ్మీర్, హైదరాబాద్ సంస్థానం (తెలంగాణ, మరాఠా, కన్నడ) జునాఘడ్, జమ్మూకాశ్మీర్ స్థానాలలో ప్రజాభిప్రాయ సేకరణ ద్వారా భారత దేశంలో విలీనం కాగా హైదరాబాద్ సంస్థానంలో అప్పటి 7వ నిజాం మీర్ ఉస్మాన్ అలీ ఖాన్‌తో చర్చలు జరిపి యధాతథా ఇడంబడకను ఒక సంవత్సరం వరకు కుదుర్చుకున్నారు. నిజాం ప్రభుత్వం ఒడంబడకను ఉల్లంఘించి హైదరాబాద్ సంస్థానం స్వాతంత్ర దేశంగా ఉండబోతుందని ప్రకటనలు చేశారు. హైదరాబాద్ సంస్థానాలలో జరుగుతున్న ఈ పరిణామాలు గమనించిన అప్పటి ప్రధాని జవహర్ లాల్ నెహ్రూ తాత్కాలిక ప్రభుత్వం హోంమంత్రి అయినా సర్దార్ వల్లభాయ్ పటేల్ సూచనల మేరకు ఆపరేషన్ పోలో ద్వారా హైదారాబాద్ సంస్థానంను భారత యూనియన్‌లో విలీనం చేయాలని నిర్ణయించి అప్పటి మిలటరీ జనరల్ చౌదరి నాయకత్వంలో హైదరాబాద్ సంస్థానంలో ప్రవేశించి నిజా ప్రభుత్వం సైన్యం మరియు కాశీ రజ్వీ నాయకత్వంలో ఉన్న రజాకార్లను ఎదుర్కొంటూ సంస్థానాలలోని భూభాగాలను ఆక్రమనం చేసుకుంటూ వచ్చింది. ఆపరేషన్ మూడు రోజులపాటు కొనసాగింది. ప్రజలు కూడా మిలటరీ సైన్యాన్ని గ్రామ పొలిమేర్లలో మంగళహారతులతో స్వాగతన పలికారు. గతంలో నిజాం ప్రభుత్వం పరిపాలన దృష్ట్యా ఎన్నో సంస్కరణలు తీసుకువచ్చినప్పటికీ తెలంగాణ సమాజంలో భూస్వామ్య వ్యవస్థ బలంగా ఉండి భూమి సంపద అంతా కూడా కొద్ది మంది చేతుల్లో ఉండేది. ఈ భూస్వామ్యులు లెక్కకు మించి పన్నులు వసూలు చేసి ప్రజలను పీడించేవారు. ఈ భూస్వాములకు అండగా ఖాసీం రజ్వీ నాయకత్వంలో ఉన్న రజాకార్లు ఉండేవారు. వీరు వ్యతిరేకంగా తెలంగాణలో ఎంతోమంది పోరాడారు. వారిలో చాకలి ఐలయిమ్మ, షేక్ బందిగి, షొయబుల్లాఖాన్ లాంటి వారు ఎందో ఉన్నారు. ఈ పోరాటంలో ప్రజలు కూడా సాయుధులై పోరాడారు. ఈ పోరాటంలో అమరులైన అందరికి జోహార్లు తెలిపారు.




## మహిళలు ఆర్ధికాభివృద్ధి కోసం కృషి చేయాలి

*హన్మకొండజిల్లాబ్యూరో- ప్రభాతవార్త:*



మహిళల ఆర్థిక అభివృద్ధి కోసం కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం కృషి చేస్తుందని పరకాల శాసనసభ్యులు రేవూరి ప్రకాష్‌రెడ్డి అన్నారు. గీసుగొండ మండలంలోని ప్రగతి మండల సమైక్య 15వ వార్షిక మహాసభ మంగళవారం కోనయమాకుల గ్రామంలో ప్రగతి మండల సమైక్య భవనంలో మండల సమైక్య అధ్యక్షురాలు గూబాల కవిత అధ్యక్షతన జరిగింది. ఈ మహాసభకు పరకల శాసన సభ్యులు రేవూరి ప్రకాష్‌రెడ్డి ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా వార్షిక నివేదికను అధ్యక్షురాలు కవిత చదివి వినిపించారు.

## ప్రధాని మోడి జన్మదిన వేడుకలు

*సంగెం, సెప్టెంబర్ 17, ప్రభాతవార్త*



భారత ప్రధానమంత్రి నరేంద్రమోడి 74వ జన్మదిన వేడుకలను సంగెం మండల బిజెపి అధ్యక్షుడు బుట్టి కుమార స్వామి ఆధ్వర్యంలో మండల కేంద్రంలో ఘనంగా నిర్మహించారు. ఈ వేడుకల్లో ముఖ్య అతిథులుగా వరంగల్ జిల్లా బిజెపి ప్రధాన కార్యదర్శి మొలుగూరి శ్రీనివాస్‌లు పాల్గొని మోడి 74వ జన్మదినం సందర్భంగా కేక్‌ను కట్ చేశారు. ప్రధానమంత్రి మోడికి ఈ సందర్భంగా ప్రజల పక్షాన జన్మదిన శుభాకాంక్షలు అందజేశారు. మండల కేంద్రంలోని స్థానిక ప్రజలకు పండ్లు పంపిణి చేసి అట్టహాసంగా వేడుకలను జరుపుకున్నారు. ఈ సందర్భంగా శ్రీనివాస్ మాట్లాడుతూ భారతీయ దేశ సుస్థిర పాలన దీషద్దైన ప్రధానమంత్రి నరేంద్రమోడి 74 వసంతాలు నిండినా కూడా సౌభ్రాతృత్వంతో సమకాలని నేతగా దేశాన్ని ప్రపంచ దేశాల్లోనే అభివృద్ధి చెందుతున్న దేశంలో ముందు వరుసలో నిలబెట్టడానికి నీతి, నిజాయితీతో పట్టువదలని విక్రమార్కుని లాగా అలసి సొలసి పోకుండా దేశ పురోభివృద్ధికి కృషి సల్పుతున్న గొప్ప మహానేత అని ఆయన కొనియాడారు. మోడికి ఆ యొక్క శ్రీరాముడు మరిన్ని వసంతాలు కల్పించాలని ఆ భగవంతున్ని కేంద్ర రాష్ట్ర బిజెపి కార్యవర్గం కోరుతున్నట్లు ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో బిజెపి మండల నాయకులు కోలబోయిన పైడి, నరహరి, సమ్మిరెడ్డి, భూక్య వెంకన్న, రాంబాబు, ఆయా గ్రామాల బిజెపి నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## ఘనంగా శ్రీవిరాట్ విశ్వకర్మ యజ్ఞ మహోత్సవం

*రాయపర్తి, సెప్టెంబరు 17 ప్రభాతవార్త :*

రాయపర్తి మండలం మైలారం గ్రామంలో విశ్వబ్రాహ్మణ సంఘం ఆధ్వర్యంలో మంగళవారం విశ్వకర్మ జయంతిని ఘనంగా నిర్వహించారు. ఈకార్యక్రమంలో కమిటీ అధ్యక్షుడు సమక్షంలో జెండాను ఆవిష్కరించారు. ఈసందర్భంగా సంఘం నాయకులు మాట్లాడుతూ విశ్వబ్రాహ్మణుల ఆధ్వర్యంలో ఈ కార్యక్రమం నిర్వహించడం ఎంతో స్ఫూర్తిదాయకమని, విశ్వకర్మ బ్రహ్మ మానస పుత్రుడు అన్నారు. ఈ విశ్వానికి మూలాధారం అయినటువంటి వ్యక్తి ప్రతీ చేతి వృత్తి వారికి అభయమిచ్చే ఆశ్రయమిచ్చే దేవుడని, మహాజ్ఞాని అని సనాతన ధర్మంలో విశ్వకర్మకు ఉన్న ప్రాధాన్యతను తెలిపారు. కార్యక్రమంలో పెందోట రామనాథం, ఎలుసోజు యాదమచారి, మొరుపోజు సునీల్‌కుమార్, పెందోట వెంకన్న, రాగి హరికృష్ణ, రాగి నవీన్, వలబోజు శ్రీనివాస్, దాసరోజు హరికృష్ణ, రాగి శ్యామ్, ఆకారపు విష్ణు, గ్రామ విశ్వబ్రాహ్మణులు పాల్గొన్నారు.

## ఆర్టీసి రీజినల్ మేనేజర్ కార్యాలయంలో ప్రజాపరిపాలన దినోత్సవం

*ప్రభాతవార్త- బాలసముద్రం:*

తెలంగాణ వ్యాప్తంగా ప్రభుత్వ కార్యాలయాల్లో జరుగుతున్న ప్రజా పరిపాలన దినోత్సవంలో భాగంగా వరంగల్ ఆర్టీసి రీజినల్ మేనేజర్ కార్యాలయంలో రీజినల్ మేనేజర్ డీ.విజయభాను అధ్యక్షతన తెలంగాణ పథకావిష్కరణ జరిగింది. ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి రీజినల్ మేనేజర్ డి.విజయభాను మాట్లాడుతూ సాయుధ తెలంగాణ పోరాటం ఏ స్ఫూర్తితో జరిగిందో అదే స్ఫూర్తితో తెలంగాణ ఉద్యమం జరిగిందని అన్నారు. అయితే తెలంగాణ సాయుధ పోరాటంలో ఆయుదాలతో పోరాటం జరిగితే తెలంగాణ ఉద్యమం ఎటువంటి ఆయుదాలు లేకుండా కొనసాగిందని అన్నారు. అంబేద్కర్ ఇచ్చిన రాజ్యాం స్ఫూర్తితో ఎటువంటి ఆయుద సహాయం లేకుండా తెలంగాణ ఉద్యమం చేసి తెలంగాణ సాధించామన్నారు అదే స్ఫూర్తితో ఆర్టీసిలో కూడా కార్మికులందరు ప్రజలకు దగ్గర అయి పని చేయాలని మహాలక్ష్మి పథకం అమలు మరింత చిత్తశుద్ధితో చేయాలని చేయాలని అన్నారు. మహాలోక్ష్మి పథకం అమలుతో ఉద్యోగం చేయడం కొద్దిగా కష్టంగా ఉన్నప్పటికి ఎక్కిన ప్యాసింజర్స్‌తో తప్పుగా మాట్లాడటం, తప్పుగా ప్రవర్తించడం వంటివి చేయవద్దని కార్మికులను ఉద్దేశించి అన్నారు. ఓపికితో ఉద్యోగం చేయాలని వారి అభిమానాన్ని పొందాలని ప్రయాణికుల రాబడే మనకు ఐశ్వర్యమని, వారికి మరింత చెరువై సేవ చేసి ఆర్టీసీకి మంచి పేరు తేవాలని కార్మికులను కోరారు. ఈ కార్యక్రమంలో డిప్యూటి రీజినల్ మేనేజర్ ఆపరేటర్స్ కేశరాజు భానుకిరణ్, డిప్యూటి రీజినల్ మేనేజర్ మెకానికల్ మాధవరావు, ఈఈ భాస్కర్, ఏవో రవీందర్, పివో ఆఫీస్ సూపరిండెంట్ వీరన్న, ఆర్టీసి డిస్పెన్సరీ డాక్టర్ నాగబండి కీర్తి, సెక్యూరిటీ ఏఎస్ఐ రాజిరెడ్డి హెడ్ కానిస్టేబుల్ రవి, కానిస్టేబుల్ శ్యామ్‌నాయక్‌తో పాటు రీజినల్ మేనేజర్ కార్యాలయ ఉద్యోగులు పాల్గొన్నారు.



## ఢిల్లీకి గులాంగిరి కోసమే రాజీవ్ విగ్రహం

### -కుడా మాజీ చైర్మన్ మర్రి యాదవ రెడ్డి

*ప్రభాతవార్త-సుబేదారి:*



తెలంగాణ రాష్ట్ర సచివాలయం, తెలంగాణ అమరజ్యోతి మధ్యలో ఉండాల్సిన తెలంగాణ తల్లి విగ్రహం స్థానంలో కాంగ్రెస్ ప్రభుత్వం రాజీవ్ గాంధీ విగ్రహాన్ని పెట్టటం తెలంగాణ తల్లిని అవమానించడమే ఉద్యమనేత, మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ గత ప్రభుత్వ హయాంలో ఆ ప్రాంతంలో తెలంగాణ తల్లి విగ్రహానికి కేటాయించారు. రాజీవ్ విగ్ర ఏర్పాటు తెలంగాణ అస్తిత్వాన్ని తాకట్టు పెట్టే సిగ్గుమాలిన చర్య అన్నారు. రేవంత్ రెడ్డి ప్రభుత్వం తీరుకు నిరసనగా బాలసముద్రంలోని బిఆర్ఎస్ పార్టీ హనుమకొండ జిల్లా కార్యాలయంలోని తెలంగాణ తల్లి విగ్రహానికి పశ్చిమ నియోజకవర్గ కో ఆర్డినేటర్ పులి రజినీకాంత్ ఆధ్వర్యంలో కార్యక్రమాన్ని నిర్వహించారు. కాగా ముఖ్య అతిథిగా హాజరైన కుడా మాజీ చైర్మన్ మర్రి యాదవ రెడ్డి పాలాభిషేకం నిర్వహించారు. పూలమాలలు వేశారు. రాజీవ్ గాంధీ విగ్రహాన్ని తెలంగాణ ఎక్కడ ఏర్పాటు చేసిన అభ్యంతరం లేదని మాజీ ప్రధానిగా ఆయన్ని గౌరవిస్తామని అన్నారు. ఢిల్లీ పెద్దల మెప్పు కోసమే రేవంత్ ఈ చర్యలకు పాల్పడుతున్నారని తెలంగాణ సమాజం ఈ చర్యలను హర్షించదని అన్నారు. రాబోయే రోజుల్లో అక్కడ తెలంగాణ తల్లి విగ్రహాన్ని కచ్చితంగా ప్రతిష్టించి తీరుతామని అన్నారు. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్లు బొంగు అశోక్ యాదవ్, సంకు నర్సింగ్, మాజీ కార్పొరేటర్లు కుసుమ లక్ష్మీనారాయణ, ఉడతల సారంగపాణి, తండమల్ల వేణు, నాయకులు నార్లగిరి రమేష్, నాయిముద్దిన్, జానకిరాములు, రవీందర్‌రావు, విక్రమ్, ఖలీల్, రాజు, అప్జల్, పరుశురాములు, రామూర్తి, రఘు, మహేష్, విజయ్, రాము, మహమూద్, ఫాతిమా చారి, శంకర్, అనిల్, దేవమ్మ, సర్దార్, సుధాకర్, విద్యార్థి నాయకులు రాకేష్‌యాదవ్, సుమన్, వీరు, వాసు తదితరులు పాల్గొన్నారు.

## కేయూ ప్రీ పీహెచ్‌డీ పరీక్షఫీజు నోటిఫికేషన్ విడుదల

*ఎడ్యుకేషన్ కేయూ, సెప్టెంబరు 17 ప్రభాతవార్త :*

కేయూ వివిధ అన్ని ఫ్యాకల్టీలలో మొదటి జాబితాలో ప్రవేశాలు పొందిన పీహెచ్‌డీ పరిశోధక విద్యార్థులు ప్రీ పీహెచ్‌డీ పరీక్షా ఫీజు నోటిఫికేషన్‌ను విశ్వవిద్యాలయ పరీక్షల నియంత్రణ అధికారి ఆచార్య ఎస్.నరసింహచారి, అదనపు పరీక్షల నియంత్రణ అధికారిణి డా.బీఎస్ఎల్.సౌజన్య మంగళవారం సంయుక్త ప్రకటన విడుదల చేశారు. అక్టోబరు 1వ తేదీవరకు ఎటువంటి అపరాధ రుసుం లేకుండా రూ.930, అపరాధ రుసుము రూ.250 అదనముగా అక్టోబరు 15వరకుసంబంధిత ప్రిన్సిపాల్ ద్వారా, ధ్రువపత్రాలు, జాయినింగ్ రిపోర్ట్‌తో కలిసి చెల్లించవచ్చునని నోటిఫికేషన్‌లో తెలిపారు. మరిన్ని వివరాలు విశ్వవిద్యాలయ వెబ్‌సైట్‌లో చూడవచ్చునని పేర్కొన్నారు.

# స్వచ్ఛత మెరవాలి...ములుగు మురవాలి...







**పల్లెలే దేశానికి పట్టుకొమ్మలు**

**సెప్టెంబర్ 17 నుండి అక్టోబర్ 2 వరకు స్వచ్ఛత హీ సేవా కార్యక్రమాలు**

**స్వచ్ఛతా హీ కార్యక్రమంలో ప్రతి ఒక్కరు భాగస్వాములు కావాలి**

**రాష్ట్ర పంచాయతీ రాజ్, గ్రామీణాభివృద్ధి శాఖ మంత్రి డా. దనసరి అనసూయ (సీతక్క)**

**ములుగు, సెప్టెంబర్ 17, ప్రభాతవార్త :** సెప్టెంబర్ 17 నుండి అక్టోబర్ 2 వరకు చేపడుతున్న స్వచ్ఛత హీ సేవా కార్యక్రమాల్లో ప్రతి ఒక్కరు భాగస్వాములు కావాలని రాష్ట్ర పంచాయతీ రాజ్, గ్రామీణాభివృద్ధి, గ్రామీణ నీటి సరఫరా మరియు స్త్రీ శిశు సంక్షేమ శాఖ మంత్రి డా. దనసరి అనసూయ (సీతక్క) పిలుపునిచ్చారు. గ్రామాలు అభివృద్ధి చెందితేనే దేశం ప్రగతి సాధిస్తుందని, అవి ఆరోగ్యంగా ఉంటేనే దేశం కూడా సౌభాగ్యంగా ఉంటుందని మంత్రి తెలిపారు. ములుగు జిల్లా కేంద్రంలో ని కూరగాయల మార్కెట్ వద్ద స్వచ్ఛతా హీ సేవా 2024 కార్యక్రమాన్ని మహబూబాబాద్ పార్లమెంట్ సభ్యులు పోరిక బలరాం నాయక్, జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్ తో కలిసి ప్రారంభించారు. అనంతరం ములుగు గ్రామ పంచాయతి లో ఏర్పాటు చేసిన మెడికల్ హెల్త్ క్యాంపు ను మంత్రి ప్రారంభించారు. అనంతరం స్వచ్ఛతా హీ సేవా 2024 సందర్భంగా ఏర్పాటు చేసిన కార్యక్రమాన్ని ఉద్దేశించి మాట్లాడుతూ మహత్ముడు కన్న కలలను నిజం చేసేందుకు స్వచ్ఛ భారత్ మిషన్ ఆధ్వర్యంలో గతేడాది స్వచ్ఛతా హీ సేవా కార్యక్రమాలకు శ్రీకారం చుట్టారు. గాంధీ జయంతిని పురస్కరించుకొని ఈ నెల 17వ తేదీ నుండి అక్టోబర్ 2వ తేదీ వరకు గ్రామాల్లో ప్రత్యేక పారిశుధ్య కార్యక్రమాలు నిర్వహించడం జరుగుతుందని అన్నారు. పల్లెల్లో పారిశుధ్యం మెరుగుపరిచి స్వచ్ఛ గ్రామాలుగా మార్చాలనే సంకల్పంతో అధికారులు ముందుకు రావాలన్నారు. పారిశుధ్యం మెరుగుపరిచి స్వచ్ఛ గ్రామాలుగా మార్చాలనే సంకల్పంతో అధికారులు ముందుకు సాగాలన్నారు. పారిశుధ్యం లోపిస్తే జనం అనారోగ్యం బారిన పడే అవకాశం ఉంటుందని, 15 రోజుల పాటు అన్ని గ్రామాల్లో ఈ కార్యక్రమాల్లో ప్రజలందరినీ భాగస్వాము చేసి, స్వచ్ఛత ప్రతిజ్ఞ, మానవహారాల ఏర్పాటు, గ్రామ సభ నిర్వహణ, తల్లి పేరుతో ప్రతి ఒక్కరూ ఒక మొక్క నాటడం, విద్యార్థులకు స్వచ్ఛత కార్యక్రమాలపై వివిధ రకాల పోటీ పరీక్షలు నిర్వహించడం ఇంటింటికి తిరిగి స్వచ్ఛత కార్యక్రమాలపై అవగాహన కల్పించాలని అన్నారు. అనంతరం కలెక్టరేట్ కార్యాలయంలో ఆవరణలో మంత్రి సీతక్క, ఎంపీ పోరిక బలరాం నాయక్‌లు మొక్కలను నాటారు. అంతకు ముందు స్వచ్ఛతా హీ సేవా కార్యక్రమ పోస్టర్లను మంత్రి ఆవిష్కరించారు. హాజరైన వారితో స్వచ్ఛత ప్రతిజ్ఞ చేయించారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ స్థానిక సంస్థలు ఇంచార్జీ సంపత్ రావు, డిపిఒ దేవరాజ్, సంబంధిత అధికారులు, ప్రజాప్రతినిధులు, తదితరులు పాల్గొన్నారు.

# అమాత్యులారా అంతా మీకు తెలుసునట?

**డీఎం తీరుతో ప్రజల్లో అధికారులపై విమర్శలు**

**టెండర్ల వ్యవహారంలో ఉన్నతాధికారులను ఇరికించే ప్రయత్నం**

**సెక్టార్ 1 టెండర్ దాఖలు చేసిన వారిపై డీఎంకు ఎందుకింత ప్రేమ**

**టెండర్‌ను డిస్ క్వాలిఫై చేసి రీ టెండర్ నిర్వహించవచ్చు కదా..., !**

**ములుగు, సెప్టెంబర్ 16, ప్రభాతవార్త:** ములుగు జిల్లాలో 2024, 2025 వ సంవత్సరం ఖరీఫ్, రబీ పంటల ధాన్యం సరఫరా కోసం వాహనాల టెండర్ల నిర్వహణలో పలు అక్రమాలు జరిగినట్లు కొంత మంది లారీ యజమానులే పేర్కొంటున్నారు. సెక్టర్ 1 కు బిడ్ దాఖలు చేసిన న్యూ నాగేంద్ర లారీ ట్రాన్స్‌పోర్టుకు చెందిన వారు ఆన్‌లైన్‌లో ఆథరైజేషన్ లెటర్, టెండర్ షెడ్యూల్ ఫాం ను అప్‌లోడ్ చేయనప్పటికీ సదరు బిడ్డరుకు టెండర్ ఇచ్చినట్లు సమాచారం. ఈ టెండర్ల వ్యవహారమంతా జిల్లా ఉన్నతాధికారులకు తెలిసిందేనని, నన్ను ఎవరు ఏం చేయలేరని, నేనే ఈ జిల్లా నుండి నల్గొండ జిల్లాకు వెళ్లేందుకు ప్రయత్నాలు చేస్తున్నానని బాహాటంగా అంటున్నట్లు సమాచారం. నల్గొండ జిల్లాకు చెందిన ఓ ప్రముఖ మంత్రి ద్వారా డీఎం ప్రయత్నాలు చేస్తున్నట్లు తెలిసింది. ములుగు జిల్లాలో టెండర్ల నిర్వహణలో ఉన్న లోటుపాట్లు అధికారులకు తెలుసునని ఏకంగా ఏజెన్సీ జిల్లా నాయకుడి తోనే అంటుండంతో టెండర్ల అక్రమాలలో వారి పాత్ర ఏ మాత్రం ఉందనేది తెలియాల్సి ఉంది. సెక్టార్ 1 టెండర్‌లో అక్రమాలు జరిగాయని పత్రికలో కథనాలు వస్తున్నప్పటికీ ఉన్నతాధికారులు పట్టించుకోకపోవడం పట్ల పలు అనుమానాలు వ్యక్తం అవుతున్నాయి. నిబంధనల ప్రకారం నిర్వహించాల్సిన టెండర్లు నిబంధనలకు విరుద్ధంగా జరుగడం, కంటైనర్ల వినియోగం అంతా ఉత్తదేనని సివిల్ సప్లై అధికారులు హమాలీ సంఘం నాయకులతో అనడం బట్టి చూస్తే ఈ వ్యవహారంలో అమాత్యులను సైతం ఇరికించి వారికి కూడా ఈ బురద పూసేందుకు డీఎం సివిల్ సప్లై అధికారి కంకణం కట్టుకున్నట్లు తెలుస్తుంది. ములుగు జిల్లాను అన్ని రంగాల్లో అభివృద్ధి చేయాలనే సంకల్పంతో మంత్రి సీతక్క యువ కలెక్టర్‌ను ములుగు జిల్లా కు తీసుకురావడం, ఆయన కూడా అనుకున్న దానికంటే ఎక్కువ చురుకుగా ప్రభుత్వం పథకాలను ప్రజలకు చేరవేసే దిశలో కృషి చేస్తున్నారు. అయితే సివిల్ సప్లై టెండర్ల వ్యవహారం అంతా అడిషనల్ కలెక్టర్ (రెవెన్యూ) పరిధిలో ఉంటుంది. ఎలాంటి అవినీతి అక్రమాలు జరిగినా, నిబంధనలు అతిక్రమించిన టెండర్లను రద్దు చేసే విస్తృత అధికారాలు వారికి ఉంటాయి. ఈ నేపథ్యంలో ములుగు సివిల్ సప్లై కార్యాలయంలో టెండర్ల విషయంలో ఏనాడు లేని విధంగా పత్రికల్లో కథనాలు వస్తుంటే అధికారులు స్పందించక పోవడం అనుమానాలకు తావిస్తుంది. ప్రస్తుత అడిషనల్ కలెక్టర్ గతంలో ఎంతో నిబద్ధతతో ములుగు ఆర్డీఓగా విధులు నిర్వర్తించి, మంచి పేరు సంపాదించుకున్నారు. ప్రస్తుతం



ఆయనే ములుగు అడిషనల్ రెవెన్యూ కలెక్టర్‌గా విధులు నిర్వహిస్తున్నారు. ములుగు జిల్లాలో భౌగోళిక పరిస్థితులపై ఎంతో అవగాహన ఉన్న జాయింట్ కలెక్టర్ ధాన్యం రవాణ విషయంలో కంటైనర్లను ఎలా వినియోగిస్తారు. అది సాధ్యమయ్యే పనేనా అనేది వారికి తెలిసే ఉండాలి. ఒక వేళ సెక్టార్ 1 కు వరంగల్ లారీ ట్రాన్స్‌పోర్టు కేవలం టెండర్ దక్కించుకోవడానికి మాత్రమే కంటైనర్లను వేసి ఉంటే ధాన్యం సరఫరాలో వాటిని ఎలా వినియోగిస్తారు. ఒక వేళ వినియోగించినా హమాలీ కార్మికులు ధాన్యం బస్తాలు లోడింగ్ అన్‌లోడింగ్ చేయడంలో ఎదురయ్యే సమస్యలు అన్నీ ఇన్నీ కావు. ప్రధానంగా వారి ఆరోగ్యం దెబ్బతింటుంది. కంటైనర్ క్లోజ్‌డు బాడీ కలిగి ఉంటుంది కాబట్టి గాలి రాదు, ఊపిరి ఆడదు, చెమట వచ్చి త్వరగా అలసి పోతారు. డస్ట్ కారణంగా శ్వాస కోశ సంబంధిత వ్యాధులు వచ్చే ప్రమాదం ఉందని కార్మిక సంఘం నాయకులు పేర్కొంటున్నారు. అలాగే రైస్ మిల్లర్లకు కూడా తిప్పలు తప్పవని తెలుస్తుంది. లారీలలో ధాన్యం రైస్ మిల్లులకు చేరగానే ఎఫ్ఏక్యూ సాంపిల్ తీసుకొని, తేమ శాతం, క్వాలిటీని నిర్ధారించుకున్న తర్వాతనే ధాన్యం బస్తాలను దిగుమతి చేసుకుంటారు. అలాగే కొన్ని సందర్భాలలో హమాలీ కొరత కారణంగా లారీలు రెండు, మూడు రోజులు అక్కడే ఉండాల్సిన పరిస్థితులు కూడా ఉంటాయి. ఈ సందర్భంలో ధాన్యం నాణ్యత కొంత మేర దెబ్బ తింటుందని మిల్లర్లు, రైతు సంఘం నాయకులు అంటున్నారు. ఇప్పటికైనా అధికారులు స్పందించి సెక్టార్ 1 టెండర్‌దారుడిని డిస్ క్వాలిఫై చేసి రీ టెండర్ నిర్వహించాలని పలువురు కోరుతున్నారు. ఇదిలా ఉంటే జనగాం జిల్లాలో కూడా న్యూ నాగేంద్ర లారీ ట్రాన్స్‌పోర్టు వారు బిడ్డర్ దాఖలు చేయగా అక్కడ కూడా బిడ్డర్‌లో సరైనా పత్రాలను ఆన్‌లైన్‌లో అప్‌లోడ్ చేయకపోవడం మరికొన్ని టెక్నికల్ ఇష్యూస్ కారణంగా జిల్లాలో సివిల్ సప్లై అధికారులు టెండర్లను ఓపెన్ చేయకుండా హోల్డ్‌లో పెట్టినట్లు సమాచారం.

# ములుగు వార్త

## వెంకటాపూర్‌లో ఘనంగా మోడీ జన్మదిన వేడుకలు

**వెంకటాపూర్, సెప్టెంబర్ 16, ప్రభాతవార్త :**



ప్రధానమంత్రి నరేంద్రమోడీ 74వ జన్మదినం వేడుకలను వెంకటాపూర్ మండల కేంద్రంలో స్థానిక బిజెపి నాయకుల ఆధ్వర్యంలో మంగళవారం ఘనంగా జరుపుకున్నారు. మోడీ అభిమానులు మిఠాయిలు, కేక్ కట్ చేసి పంపిణీ చేశారు. ఈ సందర్భంగా బిజెపి నాయకులు మాట్లాడుతూ నరేంద్ర మోడీ నాయకత్వంలో దేశం అభివృద్ధి పథంలో దూసుకుపోతుందని అన్నారు. ప్రపంచంలోని అన్ని దేశాలు భారత వైపు చూస్తున్నాయని మోడీ కఠోర శ్రమతోనే సాధ్యమైందని తెలిపారు. ఇలాంటి జన్మదిన వేడుకలు మరెన్నో జరుపుకోవాలని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో భాజాపా జిల్లా యువమోర్చా కో కన్వీనర్ గంగుల రాజ్ కుమార్, మండల ప్రధాన కార్యదర్శి కన్నెబోయిన వీరెందర్, మండల ఓబీసీ మోర్చా అధ్యక్షుడు రెడ్డి శ్రీనివాస్, పెసరు గిరిబాబు, శ్రీధర్ రెడ్డి, బాబీ, అంజి, నాగరాజు, అభి, రాజేందర్, కొమ్మాలు, అభిమానులు తదితరులు పాల్గొన్నారు.

## ఇంచర్లలో న్యాయ విజ్ఞాన సదస్సు

**ములుగు, సెప్టెంబర్ 16, ప్రభాతవార్త :**



ములుగు జిల్లా న్యాయ సేవా అధికార సంస్థ ఆధ్వర్యంలో ఇంచర్ల గ్రామంలోని ప్రభుత్వ పాఠశాలలో మంగళవారం న్యాయ విజ్ఞాన సదస్సు నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా చీఫ్ లీగల్ ఎయిడ్ డిఫెన్స్ కౌన్సిల్ మేకల మహేందర్ పాల్గొని మాట్లాడుతూ, విద్యాహక్కు చట్టాల గురించి, బాల్య వివాహాల నిరోధక చట్టాల గురించి, బాల కార్మికుల చట్టాల గురించి మరియు ఉచిత న్యాయం గురించి అవగాహన కల్పించడం జరిగింది. ఈ కార్యక్రమంలో డిప్యూటీ చీఫ్ లీగల్ ఎయిడ్ డిఫెన్స్ కౌన్సిల్ బానోతు స్వామిదాస్, అసిస్టెంట్ లీగల్ ఎయిడ్ డిఫెన్స్ కౌన్సిల్ రాచర్ల రాజ్ కుమార్, ప్రధానోపాధ్యాయురాలు కె. సబితా రాణి, ఉపాధ్యాయులు టి. గాయత్రి దేవి, కె. సుమలత, మరియు విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## ములుగులో ఘనంగా విశ్వకర్మ భగవాన్ జయంతి

**ములుగు, సెప్టెంబర్ 16, ప్రభాతవార్త :** విశ్వకర్మ భగవాన్ జయంతి సందర్భంగా మంగళవారం ములుగు విశ్వకర్మల ఆధ్వర్యంలో మహా అన్నదానం కార్యక్రమం నిర్వహించారు. ములుగు సివిల్ ఆసుపత్రి ముందు జాతీయ రహదారిపై విశ్వకర్మల సంఘం జిల్లా అధ్యక్షులు ఎలకత్తి రరాజన్న ఆధ్వర్యంలో అన్నదానం కార్యక్రమం ప్రారంభించారు. ముందుగా విశ్వకర్మ భగవాన్ చిత్ర పటానికి పూలమాల వేశారు. విశ్వకర్మలు అంతా ఐక్యతతో ఉండాలని, ప్రజలకు మంచి కార్యక్రమాలను నిర్వహించాలని రాజన్న తెలిపారు. విశ్వకర్మ కమ్యూనిటీ అనేది భారత దేశంలోని సామాజిక సమూహమన్నారు. విశ్వకర్మ జయంతి అనేది హిందూ దేవుడు, దైవిక వాస్తు శిల్పి అయిన విశ్వకర్మ పుట్టిన రోజున నిర్వహించే పండుగ అని ఆయన గుర్తు చేశారు. పురాణాల ప్రకారం విశ్వకర్మ పుట్టిన రోజునే విశ్వకర్మ జయంతిగా జరుపుకుంటారని అన్నారు.



## తెలంగాణ తల్లిని అవమానపరిస్తే తెలంగాణ ఆత్మ గౌరవాన్ని అవమానించినట్లే

### మాజీ జెడ్పి చైర్మన్ బడే నాగజ్యోతి

**ఏటూర్‌నాగారం, సెప్టెంబర్ 17,ప్రభాతవార్త:** తెలంగాణ తల్లిని అవమానపరిస్తే తెలంగాణ ఆత్మ గౌరవాన్ని అవమానించినట్లేనని బీఆర్ఎస్ పార్టీ ములుగు నియోజకవర్గ ఇంచార్జి, మాజీ జెడ్పి చైర్మన్ బడే నాగజ్యోతి అన్నారు. తెలంగాణ సచివాలయం ఎదుట రాజీవ్‌గాంధీ విగ్రహాన్ని ఏర్పాటు చేయడాన్ని నిరసిస్తూ బీఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రె సిడెంట్ కేటీఆర్ ఆదేశాల మేరకు మంగళవారం బీఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షులు గడదాసు సునీల్‌కుమార్ అధ్యక్షతన ఏర్పాటు చేసిన కార్యక్రమానికి ముఖ్య అతిధిగా బడే నాగజ్యోతి హాజరై బస్టాండ్ సెంటర్‌నందుగల తెలంగాణ తల్లి విగ్రహానికి ముఖ్య నాయకులు, కార్యకర్తలతో కలిసి పాలాభిషేకం నిర్వహించారు. ఈ సందర్భంగా నాగజ్యోతి మాట్లాడుతూ తెలంగాణ తల్లిని అవమానించేలా కాంగ్రెస్ ప్రభుత్వం తీసుకున్న ఈ నిర్ణయాన్ని బీఆర్ఎస్‌తో పాటు తెలంగాణ వాదులు తీవ్రంగా వ్యతిరేకిస్తున్నారని అన్నారు. తెలంగాణ సిద్ధాంత కర్త



ప్రొఫెసర్ జయశంకర్ మరియు తెలంగాణలోని ఎంతో మంది మేథావులు ఉన్నారని వారి విగ్రహాలు పెట్టకుండా తెలంగాణకు ఏ సంబంధం లేనటువంటి వ్యక్తి రాజీవ్‌గాంధీ విగ్రహాన్ని పెట్టడం ఏమిటనీ ప్రశ్నించారు. ఈ కార్య క్రమంలో సీనియర్ నాయకులు తుమ్మ మల్లారెడ్డి, పిఏసిఎస్ చైర్మన్ కూనూరు అశోక్ గౌడ్, కన్నాయిగూడెం మండల కమిటీ అధ్యక్షులు సుబ్బుల సమ్మయ్య, అంతటి విజయ, రాంనర్సయ్య, కిరణ్, చంద్రబాబు, మాదరి రామయ్య, జాడి భోజారావు, కాళ్ల రాకమృష్ణ, భట్టు రమేష్, బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.



## ఏటూర్‌నాగారం వార్త

## బీజేపీ ఆధ్వర్యంలో ఘనంగా తెలంగాణ విమోచన దినం

**ఏటూర్‌నాగారం, సెప్టెంబర్ 17,ప్రభాతవార్త:**



బీజేపీ మండల పార్టీ అధ్యక్షులు గాడిచర్ల శేఖర్ ఆధ్వర్యంలో మంగళవారం తెలంగాణ విమోచన దినోత్సవ సందర్భంగా జాతీయ పతాకా విష్కరణ వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా బీజేపీ నాయకులు మాట్లాడుతూ కాంగ్రెస్ పాలనలో రాష్ట్ర ప్రభుత్వం ప్రజా పాలన దినోత్సవం నిర్వహించడం, గత బీఆర్ఎస్ ప్రభుత్వంలో జాతీయ సమైక్యతా దినోత్సవం నిర్వహించడం ఈ రెండు పార్టీలు కూడా ఎంఐఎం పార్టీ మెప్పు కోసమేనని వారు అన్నారు. సెప్టెంబర్ 17వ తేదీని తెలంగాణ విమోచన దినోత్సవాన్ని అధికారికంగా నిర్వహించాలని ఈ సందర్భంగా ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. అనంతరం ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ పుట్టిన రోజు సందర్భంగా కేక్ కట్ చేసి స్వీట్లు పంపిణీ చేశారు. అనంతరం సమాజిక వైద్యశాలలో రోగులకు పండ్లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో గిరిజన మోర్చా జిల్లా అధ్యక్షులు గండేపల్లి సత్యం, దళిత మోర్చా జిల్లా అధ్యక్షులు వావిలాల జనార్దన్, ఓబీసి జిల్లా ఉపాధ్యక్షులు గడ్డం సత్యం, యువమోర్చా జిల్లా కార్యదర్శి వినికొల్లు చక్రవర్తి, మహిళా మోర్చా జిల్లా ప్రధాన కార్యదర్శి ఈక మహాలక్ష్మీ, హరిబాబు, ప్రణయ్, చంద్రారెడ్డి, పలక గంగ, హేమలత, శ్రీను, రాధిక , వినయ్, మమత, రణధీర్ తదితరులు పాల్గొన్నారు.

## ఐటీడీఏలో 29 శాఖలో రిజర్వేషన్ కోసం చట్టం చేయాలి

### తుడుందెబ్బ డిమాండ్



**ఏటూరునాగారం ఐటీడీఏ, సెప్టెంబర్ 17, ప్రభాతవార్త :** తెలంగాణ ప్రభుత్వం ప్రవేశ పెట్టిన ప్రజా పాలన 17.09.2024 సందర్భంగా తుడుందెబ్బ అనుబంధ సంఘాలు, విద్యార్థి సంఘం మహిళా సంఘాలు, ఉద్యోగ సంఘాల ఆధ్వర్యంలో ఐటీడీఏ ఎదుట సమస్యలు పరిష్కారం చేయాలని నిరసన చేయడం జరిగింది 11 సంవత్సరాల నుండి ఐటీడీఏలో వివిధ శాఖలలో సమస్యలు ఉన్నాయని గళమెత్తారు. ఎన్నో ఏళ్లుగా పేరుకొని పోయిన సమస్యలను వెంటనే పరిష్కారం చేయాలని, డిమాండ్ చేశారు. స్పెషల్ డిఎస్సీ నోటిఫికేషన్ విడుదల చేయాలని కోరారు. సిఆర్‌టీ నోటిఫికేషన్ విడుదల చేయాలని, ఉపాధ్యాయులు ఉద్యోగుల సమస్యలు పరిష్కారం చేయాలని, ఐటీడీఏలో 29 శాఖలో రిజర్వేషన్ స్థానిక ఆదివాసీ ప్రజలను కలల్పించే ప్రత్యేక చట్టం చేయాలని ప్రభుత్వాని డిమాండ్ చేశారు. ఐటీడీఏలో 29 శాఖలను బలోపేతం చేయాలని వినతి పత్రం ఎటిడిఓ దేశిరంకి అందజేశారు. ఈ సమస్యలు పరిష్కారం జరగకపోతే సెప్టెంబర్ 30న ఐటీడీఏ ఎదుట ధర్నా చేస్తాము తెలియజేశారు. ఈ నిరసతన కార్యక్రమంలో తుడుందెబ్బ, ఆదివాసి విద్యార్థి సంఘం, ఆదివాసి మహిళా సంఘం, ఆదివాసి టీచర్స్ ఫెడరేషన్, ఆదివాసి ఉద్యోగుల సంఘాల నాయకులు, పోడెం బాబు, కోరంగట్ల లక్ష్మన్‌రావు, కొర్నిబెల్లి గణేష్, శ్రీధర్, శ్రీకాంత్, కొమరం రవి, లక్ష్మన్ చర్ప రవి, అర్జున్ సాయిబాబు, నగేష్ సంతోష్ కుమార్‌తో పాటు 50 మంది కార్యకర్తలు పాల్గొన్నారు.

## ఉత్తమ అధికారులకు ప్రశంసా పత్రాలు అంజేసిన మంత్రి సీతక్క

**గోవిందరావుపేట, సెప్టెంబర్ 17, ప్రభాతవార్త :**



ప్రజాపాలన దినోత్సవం సందర్భంగా ములుగు జిల్లా కలెక్టర్ కార్యాలయంలో విధి నిర్వహణలో అత్యుత్తమ ప్రతిభ కనబరిచిన గోవిందరావుపేట మండల అధికారులను మంత్రి సీతక్క ఘన సన్మానం చేశారు. ఇటీవల వరదలు వచ్చిన సమయంలో సమయస్ఫూర్తితో వ్యవహరించిన మండల అధికారులకు పలువురికి ప్రశంస పత్రాలు లభించాయి. ఎంపిడీవో జవహర్ రెడ్డి, తహసీల్దార్ సృజన్ కుమార్, ఎంపిఓ శరత్ కుమార్, ఎస్.ఐ. కమలాకర్, సిఐ రవీందర్, మెడికల్ ఆఫీసర్ డాక్టర్ చంద్రకాంత్, వెటర్నరీ డాక్టర్ రాజశేఖర్‌లు, మంత్రి సీతక్క చేతుల మీదుగా పత్రాలను ఆదుకున్న వారిలో ఉన్నారు.

## మండలంలో ఘనంగా ప్రజాపాలన దినోత్సవం

**గోవిందరావుపేట, సెప్టెంబర్ 17, ప్రభాతవార్త :** మండలంలోని మంగళవారం ప్రభుత్వ కార్యాలయాలు, విద్యాలయాలలో, అన్ని గ్రామపంచాయితీ కార్యాలయాలలో మొదటి ప్రజాపాలన దినోత్సవం ఘనంగా నిర్వహించారు. ప్రభుత్వ ఆదేశాల మేరకు ఉదయం 9 గంటలకే అన్ని కార్యాలయాలలో పోలీస్ స్టేషన్‌లో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఎంపిడీఓ కార్యాలయంలో ఎంపిడిఓ జోహార్ రెడ్డి, తహసీల్దార్ కార్యాలయంలో తహసీల్దార్ సృజన్ కుమార్, బుసాపూర్ పంచాయతీ కార్యాలయంలో స్పెషల్ ఆఫీసర్ జితేందర్ రెడ్డి పసర పోలీస్ స్టేషన్‌లో ఎస్ఐ కమలాకర్, మండల వైద్యాధికారి ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో డాక్టర్ నగేష్ జాతీయ జెండాను ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో మాజీ జెడ్పి వైస్ చైర్మన్ కర్నాటి లింగారెడ్డి, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు తుమ్మలపల్లి చంద్రశేఖర్ రెడ్డి, మండల అధ్యక్షులు, పబ్బు యాదగిరి, పాల్తీ , శ్రీను,ఉంగరాల శ్రీనివాస్, యూత్ అధ్యక్షులు పగడాల నాగరాజు, కిలారి మురళీకృష్ణ, కర్నాటి లక్ష్మారెడ్డి, కర్నాటి మధు, కోట అంజి తదితరులు పాల్గొన్నారు.

## కొండెక్కిన కూరగాయల ధరలు..!!

**వెంకటాపురం అర్బన్ ప్రభాతవార్త:**

వర్షాలు ఆగాయి.. వరదలు తగ్గాయి. సామాన్యుడికి కష్టాలు పెరిగాయి. వరద నష్టం కూరగాయల ధరలు కొండెక్కాయి. సామాన్యులు కొనే పరిస్థితి లేకుండా పోతుంది. భారీ వర్షాల కారణంగా చాలా చోట్ల పంట నష్టపోవడంతో.. దిగుబడి తగ్గింది. దీంతో కూరగాయాల ధరలు మండపోతున్నాయి.. దాదాపు అన్ని రకాల కూరగాయల ధరలు సెంచరీకి చేరువయ్యాయి. ఈ సీజన్‌లో అందరికి అందుబాటులో ఉండే కూరగాయాలు, ఆకుకూరలు ధరలు, భారీ వర్షాల కారణంగా పెరిగిపోయాయి. ముందుముందు మరింత పెరిగే అవకాశాలు ఉన్నాయని వ్యాపారస్థులు చెబుతున్నారు. ఉమ్మడి వరంగల్, ఖమ్మం జిల్లాల్లో ఇటీవల భారీ వర్షాలు కురిసాయి. దీంతో కూరగాయాల సాగు దెబ్బ తీసింది. గణనీయంగా కూరగాయల దిగుబడి తగ్గింది. చాలాచోట్ల కూరగాయల తోటలు మునిగిపోయాయి. మరికొన్ని కోట్ల వరదలకు కొట్టుకుపోయాయి. ప్రస్తుతం బహిరంగ మార్కెట్‌లో అన్ని రకాల కూరగాయాల ధరలు నలభై శాతం వరకు పెరిగాయి.

## పురుగు మందుల షాపు తనిఖీ, నమూనాల సేకరణ

**వెంకటాపురం అర్బన్ ప్రభాతవార్త:**



మంగళవారం వెంకటాపురం మండల కేంద్రంలోని షిర్డీ సాయి, అయ్యప్ప ట్రేడర్స్ పెస్టిసైడ్ షాప్‌ను మండల వ్యవసాయ అధికారి ముంజ మహేష్ తనిఖీ చేశారు. తనిఖీలో భాగంగా నాణ్యత ప్రమాణాల నిర్ధరన కొరకు మూడు పురుగు మందుల నమూనా సేకరించి పరీక్ష కేంద్రానికి పంపించారు. అంతేకాకుండా పురుగు మందుల స్టాక్ రిజిస్టర్, బిల్లు బుక్‌లను ధృవీకరించారు. రైతులు పురుగు మందుల బిల్లు తప్పక అడిగి తెలుసుకొని దాచుకోవాలని తెలిపారు.

## అప్రమత్తం చేసిన అధికారులకు గుర్తింపు

### కలెక్టర్, మంత్రి చేతుల మీదుగా ప్రశంసా పత్రం



**మంగపేట సెప్టెంబర్17, ప్రభాతవార్త** ఇటీవలె మంగపేట మండలంలో కురిసిన బారీ వర్షాలకు వరదల గురించి లోతట్టు ప్రాంతాల్లో ఉన్న ప్రజలను అప్రమత్తం చేసి ఎటువంటి ఇబ్బందులు గానీ ప్రాణ నష్టం గానీ జరగకుండా చర్యలు తీసుకున్నందుకు గాను సంబందిత అధికారులను గుర్తించి మంగపేట మండలంలోని 6గురు అధికారులకు తెలంగాణా ప్రజా పరిపాలన ధినోత్సవాన్ని పురస్కరించుకుని వారికి ప్రశంసా పత్రాలు మంత్రి, జిల్లా కలెక్టర్ అందించారు. బుధవారం ములుగు జిల్లా కేంద్రంలో ఏర్పాటు చేసిన సమావేశంలో మంగపేట మండలానికి చెందిన అధికారులు మండల ప్రత్యేకాధికారి తుల రవి, ఎంపీడిఓ టీ.భద్రు, తహశీల్దార్ జబ్బురు మల్లేశ్వర్‌రావు, ఎంపీఓ బేవర శ్రీకాంత్, మంగపేట ఎస్ఐ టీవీఆర్ సూరి, ఎఇ అజయ్ వీరి ఆరుగురికి వారు చేసిన సేవలను గుర్తించి మంత్రి సీతక్క, జిల్లా కలెక్టర్ దివాకర్ చేతుల మీదుగా ప్రశంసా పత్రాన్ని అందుకున్నారు. వీరు మండలంలో వర్షాలకు విధుల్లో ప్రత్యేక శ్రద్ధ కనబర్చినందుకు వారికి ప్రశంసా పత్రాలు అందించారు.

# సంక్షేమాల అమలులో దేశానికే ఆదర్శం తెలంగాణ



## ఘనంగా తెలంగాణ ప్రజాపాలన దినోత్సవ వేడుకలు

## ప్రజలకు చేరువగా ప్రభుత్వ సంక్షేమ పథకాలు

## ఆలేరు ఎమ్మెల్యే, ప్రభుత్వ విప్ బీర్ల ఐలయ్య

**ప్రభాతవార్త ప్రతినిధి, జనగామ :**

సంక్షేమ కార్యక్రమాల అమలులో దేశానికే ఆదర్శంగా తెలంగాణ రాష్ట్రం నిలుస్తుందని ఆలేరు ఎమ్మెల్యే ప్రభుత్వ విప్ బీర్ల ఐలయ్య అన్నారు. మంగళవారం జనగామ జిల్లాలోని సమీకృత కలెక్టర్ కార్యాలయ ఆవరణలో తెలంగాణ ప్రజాపాలన దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ షేక్ రిజ్వాన్‌భాషా, అదనపు కలెక్టర్లు పింకేష్‌కుమార్, రోహిత్‌సింగ్, డీసీపీ రాజమహేంద్రనాయక్‌లతో కలిసి ముఖ్య అతిథిగా ఆలేరు ఎమ్మెల్యే, ప్రభుత్వ విప్ బీర్ల ఐలయ్య హాజరయ్యారు. ముందుగా అమరవీరుల స్థూపంవద్ద అంజలి ఘటించారు. అనంతరం తెలంగాణ తల్లి చిత్రపటానికి పూలమాలలు సమర్పించిన అనంతరం ముఖ్య అతిథి బీర్ల ఐలయ్య జాతీయ జెండాను ఎగురవేశారు.



ఈసందర్భంగా పోలీసుల గౌరవ వందనం స్వీకరించారు. అనంతరం ప్రభుత్వ విప్ బీర్ల ఐలయ్య మాట్లాడుతూ సెప్టెంబరు 17, 1948లో తెలంగాణ నాటి హైదరాబాద్ సంస్థానం భారతదేశంలో ఐక్యమై 76సంవత్సరాలు పూర్తిచేసుకుని 77వ సంవత్సరంలోకి అడుగుపెడుతున్నందున ఈ రోజును జిల్లా వ్యాప్తంగా తెలంగాణ ప్రజాపాలన వేడుకలను ఘనంగా నిర్వహించుకుంటున్నామన్నారు. ఈరోజున సువిశాల భారతదేశంలో తెలంగాణ అంతర్భాగమైన రోజు అని, స్వతంత్ర భారతావనిలో అరవైఏండ్ల స్వీయ అస్థిత్వం కోసం ఉద్యమించి స్వరాష్ట్రంగా అవతరించిన తెలంగాణ నేడు అభివృద్ధి పథంలో ముందంజలో ఉన్నదని చెప్పడానికి చాలా సంతోషంగా ఉందన్నారు. ఆనాడు పాలకుర్తి బిడ్డ చాకలి ఐలమ్మ భూస్వాములను, నిజాంలను ఎదురించి కొండా లక్ష్మణ్‌బాపూజీ సహకారంతో కోర్టులో గెలిచిందన్నారు. ఈ పోరాటంలో మొదట ప్రాణాలు అర్పించింది కడవెండికి చెందిన దొడ్డికొమురయ్య, దేశ్‌ముఖ్‌ను ఎదురించి కోర్టుకు వెళ్లి ప్రాణాలు కోల్పోయిన కామారెడ్డిగూడెం బిడ్డ బందగీ అన్నారు. నాటి పోరాటంలో బైరాన్‌పల్లి, ఖిలాషాపురం, కూటిగల్, తొర్రూరు, అమ్మాపురం తదితర గ్రామాలు నిజాం నిరంకుశత్వానికి బలైన గ్రామాలేనన్నారు. ఉమ్మడి వరంగల్ జిల్లాలోని పరకాల వంటి అనేక గ్రామాలు పోరాటంలో పాల్గొని వేలాదిమంది అమరులయ్యారన్నారు. ప్రజల ఆకాంక్షకు అనుగుణంగా రాష్ట్రంలో కొత్త ప్రభుత్వం కొలువుదీరి ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి పాలనలో విద్యుత్, నీటిపారుదల, వ్యవసాయ, పరిశ్రమలు, ఉద్యోగ కల్పన అభివృద్ధి సంక్షేమంతోపాటు ఐటీ నుంచి అగ్రికల్చర్ వరకు అన్నిరంగాల్లో అభివృద్ధిని సాధిస్తుందని, అనతికాలంలోనే సంక్షేమ కార్యక్రమాలు అమలులో దేశానికి ఆదర్శంగా నిలుస్తున్నాయని చెప్పడం సంతోషంగా ఉందన్నారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రజాసంక్షేమంకోసం జిల్లాలో అమలు చేస్తున్న ప్రజాపాలన లో మొత్తం 15ప్రజాపాలన సేవాకేంద్రాలను ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. మహాలక్ష్మి పథకం అమలులో మహిళలకు ఉచిత బస్సుప్రయాణం, రూ.500లకే వంటగ్యాస్ సరఫరా తో ప్రభుత్వం రూ.3.87కోట్ల సబ్సిడీ అందించిందన్నారు. అదేవిధంగా గృహజ్యోతిపథకం, రాజీవ్ ఆరోగ్యశ్రీ , ఇందిరమ్మ ఇండ్లు, రుణమాఫీ తదితర సంక్షేమ పథకాలను వివరించారు. నిరంతరం రాష్ట్ర ప్రభుత్వం ప్రజాసంక్షేమంపైనే దృష్టిపెట్టి ప్రజలకు సంక్షేమ పథకాలు అమలుచేస్తూ అంచెలంచెలుగా లబ్ధిదారులకు సంక్షేమ ఫలాలు అందిస్తూ విజయవంతంగా ఆరు గ్యారంటీల పథకాలు ప్రజలకు చేరువ చేస్తున్నామన్నారు. అత్యంత ప్రతిష్టాత్మకంగా రైతు రుణమాఫీని చేపట్టి రైతులకు భరోసా కల్పించామని తెలియచేశారు. అనంతరం మైత్రేయ కళాక్షేత్రం, జనగామ చినానసరులు చేసిన సాంప్రదాయ నృత్యాలు ఎంతగానో ఆకట్టుకున్నాయి. అలాగే ధర్మకంచ జడ్పీహెచ్ఎస్ జనగామ జడ్పీహెచ్ఎస్ (బాలికలు) పెంబర్తి ఎంజెపీటీ(బాలికలు) దేశభక్తి గేయాల నృత్యాలు సభికులను అలరించాయి. తరిగొప్పుల మండలానికి చెందిన జాటోతు వీరయ్య విద్యుత్‌షాక్‌తో మరణించగా అతడి కుటుంబానికి రూ.2లక్షల విలువైన చెక్కును అందించడమే కాకుండా ముఖ్యమంత్రి సహాయ నిధి నుంచి రూ.4లక్షల విలువైన చెక్కును బాధిత కుటుంబ సభ్యులకు అందచేశారు. అనంతరం జాతీయ గీతాలాపనతో వేడుకలు ముగిసాయి. కార్యక్రమంలో వివిధ శాఖల జిల్లా అధికారులు, పోలీసు అధికారులు, సిబ్బంది, ప్రజాప్రతినిధులు, ప్రజలు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# అభివృద్ధి సంక్షేమానికి ప్రభుత్వం పెద్దపీఠ

## రాష్ట్ర అటవీ, అభివృద్ధి సంస్థ ఛైర్మన్ పోదెం వీరయ్య

**ప్రభాతవార్త ప్రతినిధి - జయశంకర్ భూపాలపల్లి**

అభివృద్ధి, సంక్షేమానికి ప్రభుత్వం పెద్దపీఠ వేస్తున్నట్లు రాష్ట్ర అటవీ, అభివృద్ధి సంస్థ ఛైర్మన్ పోదెం వీరయ్య తెలిపారు. మంగళవారం ఐడిఓసి కార్యాలయంలో నిర్వహించిన తెలంగాణ ప్రజాపాలన వేడుకలకు ముఖ్య అతిథిగా విచ్చేసిన ఆయన పోలీసుల గౌరవ వందనం స్వీకరించి జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు. ఈసందర్భంగా ఆయన జిల్లా ప్రజలకు శుభాకాంక్షలు తెలిపారు. ఈసందర్భంగా జిల్లా ప్రజలను ఉద్దేశించి మాట్లాడారు. సెప్టెంబర్ 17, 1948లో తెలంగాణ నాటి హైదరాబాదు సంస్థానం భారతదేశంలో ఐక్యమై 76సంవత్సరాలు పూర్తి చేసుకొని 77వ సంవత్సరంలోకి అడుగుపెడుతున్న సందర్భంగా రాష్ట్ర ప్రభుత్వం ఈరోజును తెలంగాణ ప్రజాపాలన దినోత్సవంగా నిర్వహిస్తున్నట్లు తెలిపారు. జిల్లా వ్యాప్తంగా తెలంగాణ ప్రజాపాలన వేడుకలను ఘనంగా నిర్వహించుకుంటున్నామని అన్నారు. 1948 సెప్టెంబర్ 17న సువిశాల భారతదేశంలో తెలంగాణ అంతర్భాగమైన రోజు స్వతంత్ర భారతావనిలో అరవై ఏండ్ల స్వీయ అస్థిత్వం కోసం ఉద్యమించి స్వరాష్ట్రంగా అవతరించిన తెలంగాణ నేడు అభివృద్ధి పథంలో ముందంజలో ఉందన్నారు. ప్రజల ఆకాంక్షకు అనుగుణంగా రాష్ట్రంలో కొత్త ప్రభుత్వం కొలువుధీరిందని, రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్‌రెడ్డి దార్శనిక పాలనలో విద్యుత్తు, నీటిపారుదల, వ్యవసాయ, పరిశ్రమలు, ఉద్యోగ ఉపాధి కల్పన, వైద్య, విద్య అభివృద్ధి సంక్షేమంతో పాటు ఐటి నుండి అగ్రికల్చర్ వరకు అన్ని రంగాల్లో ఘణనీయమైన అభివృద్ధిని సాధిస్తూ అనతికాలంలోనే సంక్షేమ కార్యక్రమాల అమలులో దేశానికి ఆదర్శంగా నిలుస్తున్నదని తెలిపారు. తాము అధికారంలోకి వస్తే ఆరు గ్యారంటీలు అమలు చేస్తామని ఇచ్చిన హామీ మేరకు అధికారంలోకి వచ్చిన 48గంట్లోనే రెండు హామీలను అమలు చేసి ప్రజల పట్ల తమకు గల అంకితభావాన్ని చాటుకున్నామని, మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం, ఆరోగ్యశ్రీ సేవలను 10లక్షలకు పెంచడం, రైతు రుణమాఫీ, గృహజ్యోతి, గృహలక్ష్మి వంటి పథకాలు అమలు పట్ల ప్రజలలో హర్షాతిరేకాలు వ్యక్తం అవుతున్నాయన్నారు. ప్రజాపాలన పేరిట అభయహస్తం గ్యారంటీల అమలుకు శ్రీకారం చుట్టిన ప్రభుత్వం అన్ని గ్రామ పంచాయతీలు, మున్సిపాలిటీ వార్డులకు అధికారులను పంపి గత సంవత్సరం డిసెంబర్ 28నుండి జనవరి 6వ తేదీ వరకు దరఖాస్తులు స్వీకరించామని, సుపరిపాలనపై దృష్టి సారించిన ప్రజా ప్రభుత్వం తొలుత వనరులు, పథకాల అమలు తీరును విశ్లేషించుకొని, గత ప్రభుత్వ పాలనలో కుప్పకూలిన వ్యవస్థలను చక్కదిద్దే పనిని ప్రారంభించినట్లు తెలిపారు. వాస్తవ పరిస్థితిని ప్రజలకు వివరించాలన్న లక్ష్యంతో పారదర్శక పాలన అందించడంలో భాగంగా రాష్ట్ర ఆర్థిక పరిస్థితి, విద్యుత్ రంగాలపై శ్వేత పత్రాలను విడుదల చేశామన్నారు. ఇంతకాలం ప్రజలకు అందుబాటులో లేని ప్రగతిభవన్ అధికారంలోకి వచ్చిన వెనువెంటనే ముళ్లకంచెల చెర నుంచి విముక్తి కలిగించ జ్యోతిరావు పూలే ప్రజాభవన్‌గా నామకరణం చేసి ప్రజల కోసం ద్వారాలు తెరిచామని అన్నారు.





### ప్రజాపాలన కార్యక్రమం..

ఆరు గ్యారంటీలను రాష్టంలో ఉన్న పేదలు, నిరుపేదలను దృష్టిలో పెట్టుకుని మాట ఇవ్వడం జరిగిందని, ఆరు గ్యారంటీలను నిక్కచ్చిగా అమలు చేసి తెలంగాణ ప్రజలకు ఒక సంక్షేమ రాజ్యంగా, అభివృద్ధి రాష్టంగా తెలంగాణను తీర్చిదిద్దేందుకు రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి అహర్నిషలు కృషి చేస్తున్నారని తెలిపారు. చివరి వరుసలోని పేదలకు కూడా అభివృద్ధి సంక్షేమ ఫలాలు అందాలనే లక్ష్యంతో ప్రజాపాలన కార్యక్రమం చేపట్టి దరఖాస్తులు స్వీకరించామని, ప్రతి పథకానికి వేర్వేరు దరఖాస్తులు అవసరం లేకుండా ఏపథకానికి అర్హులైన వారు ఆపథకానికి దరఖాస్తు చేసేందుకు వీలుగా ఒకే దరఖాస్తును అందుబాటులోకి తెచ్చామన్నారు. పరిపాలనను గ్రామాలకు చేర్చాలన్న ప్రభుత్వ లోచన మేరకు గత సంవత్సరం డిసెంబర్ 28నుండి జనవరి 6వ తేదీ వరకు ప్రతిష్టాత్మకంగా నిర్వహించిన ప్రజాపాలన కార్యక్రమంలో జిల్లాలో 137454దరఖాస్తులు స్వీకరించినట్లు తెలిపారు.

### మహాలక్ష్మి ఉచిత బస్సు ప్రయాణం..

మహాలక్ష్మి పథకం ద్వారా తెలంగాణ ఆడబిడ్డలు రాష్ట్ర నలుమూలలకు ఎక్కడి నుండి ఎక్కడికైనా అణాపైసా ఖర్చు లేకుండా ఆర్టీసీ బస్సుల్లో ప్రయాణించడానికి అవకాశం కల్పించామని, జిల్లాలో ఇప్పటి వరకు 5930322మంది మహిళలు ఉచితంగా ప్రయాణించగా 310567172రూపాయలు మహిళలకు ఆదా జరిగిందని పేర్కొన్నారు.

### రాజీవ్ ఆరోగ్యశ్రీ..

ఆరోగ్య తెలంగాణ రాష్టంగా ఉండాలని, ప్రజలకు మెరుగైన కార్పోరేట్ వైద్యసేవలు అందించేందుకు రాజీవ్ ఆరోగ్య శ్రీ సాయాన్ని 10లక్షలకు పెంచి అమలు చేస్తున్నామని, జిల్లాలో ఇప్పటి వరకు 5187మందికి ఈపథకం ద్వారా వైద్య సేవలు అందించినట్లు తెలిపారు. ఇందుకుగాను 105059744 రూపాయలు ఖర్చు చేసినట్లు తెలిపారు. వర్షాకాలంలో అంటువ్యాధులు ప్రబలకుండా ఇంటింటి జ్వర సర్వే నిర్వహిస్తూ వైద్య సేవలు అందిస్తున్నామని అన్నారు.

### వ్యవసాయ శాఖ..

దేవానికి పట్టెడు అన్నం పెట్టే అన్నదాత సుఖసంతోషాలతో ఉంటేనే దేశం సుభిక్షంగా ఉంటుందని ప్రగాఢంగా విశ్వసించిన రాష్ట్ర ప్రభుత్వం రైతును రుణ విముక్తి చేసేందుకు రుణమాఫీ చేపట్టామన్నారు. రైతును రాజును చేయడం మా సంకల్పమని..రైతు బాగుంటేనే రాష్టం పచ్చగా ఉంటుందని విశ్వసించిన ప్రభుత్వం రైతుకు రుణమాఫీ చేశామని, రుణభారాన్ని మాఫీ చేయడంతో రైతన్నలు నేడు సంతోషంగా ఉన్నారని తెలిపారు. వ్యవసాయానికి 24గంటల నిరంతరాయ నాణ్యమైన విద్యుత్ ఇస్తున్నామని, నకిలీ విత్తనాలపై ఉక్కుపాదం మోపుతున్నామని, విత్తనాలు బ్లాక్ మార్కెట్ చేస్తే పీడి చట్టం క్రింద కేసులు నమోదు చేస్తున్నామన్నారన్నారు. అన్ని రకాల పంటల విత్తనాలు, అదేవిధంగా ఎరువులు కొరత లేకుండా సరిపడా సమృద్ధి నిల్వలు రైతులకు అందుబాటులో ఉంచినట్లు తెలిపారు. జిల్లాలో 22357మంది రైతులకు 277కోట్ల 31వేల రూపాయలు రుణమాఫీ చేసి రైతన్నలను అప్పుల బాధ నుండి విముక్తి కలిగించామని అన్నారు. అన్నదాత కుటుంబాన్ని ఆర్థికంగా ఆదుకునేందుకు వార్షిక ప్రీమియం ప్రభుత్వమే చెల్లిస్తూ రైతుభీమా అమలు చేస్తున్నామని, జిల్లాలో 72766మంది రైతులకు రైతుభీమా చేసినట్లు తెలిపారు. అకాల మరణం చెందిన 402మంది రైతు కుటుంబాలకు 20కోట్ల 10లక్షలు ఆర్థిక సహాయాన్ని అందజేసినట్లు తెలిపారు.



### గృహజ్యోతి..

అల్పాదాయ వర్గాల వారికి విద్యుత్ బిల్లుల భారం తగ్గించి, వారి గృహాలలో చీకట్లను పారద్రోలి, విద్యుత్ కాంతులను నింపేందుకు గృహజ్యోతి అమలు చేస్తున్నామని తెలిపారు. 200యూనిట్ల కంటే తక్కువ విద్యుత్ వాడే ప్రతి ఇంటికి ఉచిత వెలుగులు అందిస్తున్నామని, ప్రస్తుతం 51628మంది ఈపథకం ద్వారా లబ్దిపొందుతున్నారని పేర్కొన్నారు. ఇప్పటి వరకు ఈపథకానికి 7562138 రూపాయలు సబ్సిడీ చెల్లించామని తెలిపారు.

### మహాలక్ష్మి పథకం..

ఆడబిడ్డల కన్నీళ్లు తుడావలన్న లక్ష్యంతో ప్రారంభించిన పథకం మహాలక్ష్మి పథకమని, ఈపథకం ద్వారా 500రూపాయలకే వంట గ్యాస్ ఇస్తున్నామని, 66019మంది లబ్దిదారులను గుర్తించామన్నారు. ఇప్పటి వరకు 126808సిలెండర్లు సరఫరా చేసి 3.51కోట్లు సబ్సిడీ చెల్లించామని అన్నారు. వర్షాకాంలో సీజనల్ వ్యాధుల నియంత్రణకు వ్యక్తిగత పరిశుభ్రత చాలా ముఖ్యమని, పరిసరాలు పరిశుభ్రతలో భాగస్వాములైన సిబ్బందిని, ప్రజలను అభినందించారు. పరిసరాల పరిశుభ్రతతోనే వ్యాధులు ధరిచేరని ఆరోగ్య సమాజం రూపుదిద్దుకుంటుందని అన్నారు. ప్రజలు ఆరోగ్య జీవితాన్ని గడిపేందుకు ప్రతి ల్లు పరిశుభ్రతతో, మొక్కలతో నందనవనం కావాలని, ప్రతి కుటుంబం తూచ తప్పక ప్రతి శుక్రవారం డ్రైడే పాటించి పరిసరాలను పరిశుభ్రం చేసుకోవాలని సూచించారు.ఆగష్టు, సెప్టెంబర్ మాసాల్లో వచ్చిన బారీ వర్షాలకు కాళేశ్వరం అలాగే చెరువులు పూర్తిస్థాయిలో నిండుకుని మత్తడి పోశాయని, ప్రభుత్వ ఆదేవాలతో జిల్లా యంత్రాంగం చేపట్టిన ముందస్తు చర్యలతో వరదగండం నుండి ఎలాంటి ప్రాణనష్టం వాటిల్లకుండా ప్రజలను రక్షించుకున్నామని ఈసందర్భంగా జిల్లా యంత్రాంగపు సేవలను అభినందించారు. మారుమూల గ్రామాలు, నిరుపేదలు నివసిస్తున్న జిల్లా సమగ్రాభివృద్ధికి నిత్యం కృషి చేస్తున్న రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డికి, పార్లమెంటు, శాసనమండలి, శాసనసభ్యులకు, స్థానిక సంస్తల ప్రజాప్రతిఇనధులకు, జిల్లా ప్రజలకు, ప్రభుత్వ యంత్రాంగానికి, పాత్రికేయులకు ధన్యవాదాలు తెలిపారు. అనంతరం స్వచ్ఛతా మి సేవా కార్యక్రమాల పోస్టర్ ఆవిష్కరించి పరిశుభ్రతలో భాగస్వాములు కావాలని పిలుపునిచ్చారు. ఈసందర్భంగా పరిసరాలు పరిశుభ్రతతో భాగస్వాములు అవుతామని, ఇతరులను భాగస్వాములను చేస్తామని చేసిన ప్రతిజ్ఞలో పాల్గొన్నారు. ఈకార్యక్రమాల్లో భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు, జయశంకర్ భూపాలపల్లి జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ, ఎస్పీ కిరణ్ ఖరే, కాటారం సబ్ కలెక్టర్ మయాంక్ సింగ్, స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ విజయలక్ష్మి, అన్ని శాఖల జిల్లా అధికారులు, సిబ్బంది, విద్యార్థులు, పట్టణ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

# బల్దియాలో ఘనంగా ప్రజాపాలన దినోత్సవం

**పోచమ్మ మైదాన్ కార్పొరేషన్, ప్రభాతవార్త:**
ప్రజా పాలన దినోత్సవం పురస్కరించుకుని మంగళవారం బల్దియా ప్రధాన కార్యాలయ ఆవరణలో నగర మేయర్ గుండు సుధారాణి జాతీయ జెండా ఆవిష్కరించారు. తొలుత మహాత్మాగాంధీ, బిఆర్.అంబేద్కర్ చిత్రపటాలకు మేయర్, కమిషనర్ అశ్విని తానాజీ వాకడే, కార్పొరేటర్లు పూలమాలలు వేసి నివాళ్లర్పించారు. అనంతరం ఏర్పాటు చేసిన కార్యక్రమంలో మేయర్ మాట్లాడుతూ తెలంగాణ ప్రజాపాలన దినోత్సవం సందర్భంగా అమరుల కుటుంబ సభ్యులకు స్వతంత్ర్య సమరయోధులకు, తెలంగాణ సాయుధ పోరాట యోదులకు, ప్రజాప్రతినిధులకు, ప్రజలందరికీ ప్రజా పాలన దినోత్సవ శుభకాంక్షలు తెలిపారు. వరంగల్ మహానగర పాలక సంస్థ మేయర్‌గా ప్రజాపాలన దినోత్సవంలో పాల్గొనడం ఆనందంగా ఉందన్నారు. 76 క్రితం తెలంగాణ ఇదే రోజున మన దేశంలో అంతర్భాగంగా మారిందన్నారు. రాచరిక పాలన నుంచి ప్రజాస్వామ్య దశలోకి పరివర్తనం చెందిందన్నారు. ఈ సందర్భంగా తెలంగాణ ప్రజా పాలన దినోత్సవాన్ని ఘనంగా జరుపుకుంటున్నామన్నారు. తెలంగాణ ప్రజాస్వామిక స్వేచ్ఛను పొందడం కోసం అనాటి యూవత్ సమాజం ఉందని, అనాటి అపూర్వ ఘట్టాలు జాతి జీవనంలో నిరంతరం సజీవంగా నిలిచిపోయాయన్నారు. ప్రజలందరికీ సమాన అవకాశాలు సామాజిక న్యాయం కల్పించాలన్నదే ప్రభుత్వ లక్ష్యంగా ఉందన్నారు. రెండు గ్యారంటీలు అమలు ప్రారంభించి చరిత్ర సృష్టించామన్నారు.ఆరోగ్య శ్రీ 10 లక్షల పెంపు, మహాలక్ష్మి, 500లకే గ్యాస్, 200 యూనిట్ల లోపు జీఓ విద్యుత్ బిల్లు తదితర పథకాలతో ప్రతి ఇంటికి చేరామన్నారు. మహిళ శక్తి పథకం కింద వరంగల్ మహానగర పాలక సంస్థ పరిధిలో ఆరు మహిళా శక్తి క్యాంటీనుల ఏర్పాటు లక్ష్యంగా హన్మకొండ కలెక్టరేట్, ప్రభుత్వ ప్రసూతి ఆస్పత్రి, కాకతీయ యూనివర్శిటీ వద్ద ఇందిరా క్యాంటీన్లు ప్రారంభించామన్నారు. మరో మూడు క్యాంటీన్లు సిద్ధంగా ఉన్నాయన్నారు. మరో 8 క్యాంటీన్లు జిడబ్ల్యుఎంసి పరిధిలో ఏర్పాట్లు సిద్ధం చేశామన్నారు. ప్రజల సంక్షేమానికి పెద్దపీట వేస్తూ నగర అభివృద్ధికి ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి సారథ్యంలో మంత్రులు, ఎమ్మెల్యేలు,

## జాతీయ జెండా ఆవిష్కరించిన మేయర్

## సామాజిక న్యాయం, సమాన అవకాశాలే లక్ష్యం

## నగర మేయర్‌గుండు సుధారాణి

ప్రజాప్రతినిధులు సహకారంతో ముందుకు వెళ్తామన్నారు. నగరాభివృద్ధికి సహకారం అందిస్తున్న హన్మకొండ, వరంగల్ జిల్లాల కలెక్టర్లు పి.ప్రావీణ్య, డా.సత్యశారద, జిడబ్ల్యుంఎసి కమిషనర్ అశ్విని తానాజీ వాకడేతో పాటు న్యాయ మూర్తులు, పోలీసు కమిషనర్ అంబర్ కిశోర్ ఝూ, ఉన్నతాధికారులకు ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో కార్పొటర్లు గుండు చందన పూర్ణచందర్, అరుణ విక్టర్, అదనపు కమిషనర్ సిహెచ్.రాజేంద్ర రెడ్డి, ఎస్ఈలు రాజేష్, బయాలజిస్టు మాధవ రెడ్డి, డిఎఫ్ఓ శంకర్ లింగం, హెచ్ఓ రమేష్, డిప్యూటీ కమిషనర్లు కృష్ణారెడ్డి, రవీందర్, పన్నుల అధికారి బిర్రు శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.





# ఘనంగా ప్రధాని మోడీ జన్మదిన వేడుకలు

**పోచమ్మ మైదాన్ కార్పొరేషన్, ప్రభాతవార్త**
వరంగల్ తూర్పు నియోజకవర్గం 28వ డివిజన్ పిన్నవారి వీధిలో గణేష్ నవరాత్రి సందర్భంగా అయోధ్యరామ మందిరం భారీ సెట్టింగ్‌లో ప్రతిష్టించిన బాల రాముని విగ్రహం వద్ద మండగళవారం భారత ప్రధాని నరేంద్ర మోడీ జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించారు. కార్పొరేటర్ గందె కల్పన నవీన్ కుమార్ ఆధ్వర్యంలో కేక్ కటింగ్ చేశారు. ఈ కార్యక్రమంలో డివిజన్ అధ్యక్షలు రామిని సుమన్, బిజెపి సీనియర్ నాయకులు బాకం హరిశంకర్, ఎరుకల రఘునాథ రెడ్డి, బైరి శ్యామ్ సుందర్, గోవింద్ సింగ్, అపురూప సాయి, కొత్తపల్లి రాజేష్, నోముల రతన్, రాజేష్, రమేష్, రాము తదితరులు పాల్గొన్నారు.



# సింగిల్ డోనర్ మెషిన్, డయాలసిస్ సెంటర్లు ప్రారంభించిన మంత్రులు పొంగులేటి, కొండా సురేఖ

## ఎంజిఎంలో పలు విభాగాల సందర్శన రోగులకు అందుతున్న వైద్యంపై ఆరా

**పోచమ్మ మైదాన్ కార్పొరేషన్, సెప్టెంబర్ 17, ప్రభాతవార్త**
వరంగల్ నగరంలోని ఎంజిఎం ఆస్పత్రిలో 41 లక్షల రూపాయల వ్యయంతో ఏర్పాటు చేసిన సింగిల్ డోనర్ మెషిన్‌ను రాష్ట్ర రెవెన్యూ, హౌసింగ్, సమాచార, పౌర సంబంధాల శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి, రాష్ట్ర పర్యావరణ, దేవాదాయ శాఖ మంత్రి కొండా సురేఖతో కలిసి మంగళవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా మంత్రులు ఆస్పత్రిలో అవుట్ పేషంట్, ఆరోగ్యశ్రీ వార్డు, క్యాజువాలిటీ విభాగాలను సందర్శించి రోగులతో నేరుగా మాట్లాడారు. వారికి అందిస్తున్న వైద్యం పట్ల ఆరా తీసి సంతృప్తి వ్యక్తం చశారు. వంటశాలను సందర్శించి రోగుల కోసం తయారు చేస్తున్న భోజనం పరిశీలించారు. ఈ సందర్భంగా మంత్రులు మాట్లాడుతూ ఎస్‌డిపి మెషిన్ ఏర్పాటు వల్ల ప్రాణాంతకమైన డెంగ్యూ వ్యాధి వల్ల రక్తంలో ప్లేట్‌లెట్ చికిత్స కోసం సామాన్య ప్రజలకు అందుబాటులోకి వచ్చిందన్నారు. సింగిల్ డోనర్ ప్లేట్‌లెట్ సేకరించేందుకు ప్రయివేట్ ఆస్పత్రిలో 12 వేల రూపాయలు ఖర్చు చేయాల్సి ఉంటుందని, కాని ఎంజిఎంలో ఉచితంగా ఈ వైద్య సేవలు అందిస్తున్నట్టు తెలిపారు. అనంతరం కాకతీయ మెడికల్ కళాశాల ఆవరణలో గల పిఎంఎస్ఎస్‌వై ఆస్పత్రిలో 14 పడకలకు అప్‌గ్రేడ్ చేసి పిఎంఎస్ఎస్‌వైలో ఏర్పాటు చేసిన డయాలసిస్ సెంటర్లు మంత్రులు పొంగులేటి, కొండా సురేఖలు ప్రారంభించారు. అదనంగా 10 డయాలసిస్ పడకల యూనిట్లను మంజూరు చేస్తున్నట్టు మంత్రి పొంగులేటి తెలిపారు. ఈ సందర్భంగ ఆ కాకతీయ మెడికల్ కళాశాలలో 3 కోట్ల 45 లక్షల రూపాయల వ్యయంతో నిర్మించే అంతర్గత రోడ్ల పనులను మంత్రులు ప్రారంభించారు. ఈసందర్భంగా పిడియాట్రిక్ సర్జరీ విభాగంలో పిల్లలకు అందుతున్న వైద్యపై తల్లిదండ్రులను అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో వరంగల్ ఎంపి కడియం కావ్య, నగర మేయర్ గుండు సుధారాణి, ఎమ్మెల్సీ బస్వరాజు సారయ్య, ఎమ్మెల్యేలు నాయిని రాజేందర్ రెడ్డి, కెఆర్. నాగరాజు, కలెక్టర్ సత్యశారద, కమిషనర్ అశ్విని తానాజీ వాకడే, కార్పొరేటర్ మేముల శ్రీనివాస్, ప్రజాప్రతినిధులు, ఎంజిఎం సూపరిటెండెంట్ మురళీ, ఆర్ఎంఓ మురళీ, శ్రీనివాస్ అధికారులు తదితరులు పాల్గొన్నారు.








# పీఎం ఆవాస్‌యోజనకు కేంద్ర ప్రభుత్వం శ్రీకారం



**జనగామ టౌన్, సెప్టెంబరు 17 ప్రభాతవార్త :**
ప్రధానమంత్రి ఆవాస్‌యోజన -అర్బన్ 2.0 కార్యక్రమానికి కేంద్ర ప్రభుత్వం శ్రీకారం చుట్టినట్లు జిల్లా కలెక్టర్ షేక్ రిజ్వాన్‌భాషా తెలిపారు. ఒడిశా రాష్ట్రంలోని భువనేశ్వర్‌లో మంగళవారం మధ్యాహ్నం ప్రధానమంత్రి ఆవాస్ యోజన-అర్బన్ 2.0 కార్యక్రమాన్ని ప్రధానమంత్రి నరేంద్రమోడీ వీడియో కాన్ఫరెన్స్ ద్వారా లాంఛనంగా ప్రారంభించారు. ఈసందర్భంగా మంగళవారం జిల్లాలోని సమీకృత కలెక్టర్ కార్యాలయంలోని వీడియో సమావేశ మందిరం నుంచి అదనపు కలెక్టర్లు పింకేష్‌కుమార్, రోహిత్‌సింగ్‌లతో కలిసి జిల్లా కలెక్టర్ షేక్ రిజ్వాన్‌భాషా వీడియో కాన్ఫరెన్స్‌లో పాల్గొన్నారు. ఈసందర్భంగా ప్రధానమంత్రి నరేంద్రమోడీ మాట్లాడుతూ ఐదు సంవత్సరాల్లో రూ.10లక్షల కోట్లతో కోటి పట్టణ గృహాలను నిర్మించేందుకు ప్రణాళిక రూపకల్పన చేసినట్లు పేర్కొన్నారు. సంక్షేమ కార్యక్రమాల అమలులో భారతదేశం ముందంజలో ఉందని, పట్టణంలో నివసించే పేదలకు, మధ్యతరగతి ప్రజలకు బాసటగా నిలిచేందుకే ఈ పథకంప్రవేశ పెట్టడం జరిగిందని తెలిపారు. వీడియో కాన్ఫరెన్స్‌లో జనగామ హౌసింగ్ ఈఈ దామోదర్‌రావు, మున్సిపల్ కమిషనర్ వెంకటేశ్వర్లు, పట్టణ పేదరిక నిర్మూలన సంస్థ పీడీ హర్షవర్ధన్, జిల్లా మిషన్ కోఆర్డినేటర్ రమేష్‌నాయక్ తదితరులు పాల్గొన్నారు.

# ఆధ్యాత్మిక కార్యక్రమాల్లో పాల్గొన మంత్రి కొండా సురేఖ





**పోచమ్మ మైదాన్ కార్పొరేషన్, సెప్టెంబర్ 17, ప్రభాతవార్త**
వరంగల్ మహానగరంలో నిర్వహించిన పలు ఆధ్యాత్మిక కార్యక్రమాల్లో అటవీ, పర్యావరణ, దేవాదాయ శాఖ మంత్రి కొండా సురేఖ మంగళవారం పాల్గొన్నారు. ఈ సందర్భంగా వరంగల్ తూర్పు నియోజకవర్గంలో 28వ డివిజన్‌లో విశ్వకర్మ వీధిలో విశ్వకర్మ స్వర్ణకార వసతి భవనంలో విశ్వకర్మ యజ్ఞ మహోత్సవ కమిటీ ఆధ్వర్యంలో నిర్వహించిన మహాయజ్ఞంలో పాల్గొన్నారు. రామన్నపేటలో విశ్వకర్మ కార్పెంటెర్సు డెవలప్‌మెంట్ వెల్ఫేర్ సొసైటీ ఆధ్వర్యంలో నిర్వహించిన మధ్వీర్వాట్ విశ్వకర్మ యజ్ఞ మహోత్సవంలో పాల్గొన్నారు. మంత్రికి నిర్వాహకులు ఘన స్వాగతం పలికి సత్కరించారు. ఈ సందర్భంగా మంత్రి సురేఖ మాట్లాడుతూ ఆత్మ జానాన్ని ప్రసాదించే అభీష్టాలను నెరవేర్చే యజ్ఞాలు అత్యంత పవిత్రమైనవన్నారు. ఈ కార్యక్రంలో మాజీ అధ్యక్షులు చిట్టిమల్ల రమేష్, కమిటీ సభ్యులు, స్వర్ణకారులు తదితరులు పాల్గొన్నారు.

## ముస్సిపల్‌లో ఘనంగా తెలంగాణ ప్రజాపాలన దినోత్సవ వేడుకలు

*జనగామ టౌన్, సెప్టెంబరు 17 (ప్రభాతవార్త) :*



తెలంగాణ ప్రజాపాలన దినోత్సవంసందర్భంగా మున్సిపల్ కార్యాలయంలో మున్సిపల్ చైర్‌పర్సన్ పోకల జమున లింగయ్య మంగళవారం జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు. అనంతరం స్వచ్ఛతాహీ సేవా ప్రతిజ్ఞ చేసి కార్యాలయ ఆవరణలో మొక్కలను నాటారు. ఈసందర్భంగా చైర్‌పర్సన్ మాట్లాడుతూ నేటి నుంచి వచ్చేనెల అక్టోబరు 2వ తేదీ వరకు స్వచ్ఛతాహీ సేవ కార్యక్రమాన్ని పురస్కరించుకని పట్టణంలోని 30వార్డుల ఆర్‌పీలు, వార్డు అధికారులు, స్వయం సహాయక సంఘాలకు, శానిటరీ సిబ్బందికి అవగాహన కల్పించి తేదీల వారీగా కార్యాచరణ ప్రణాళిక అమలు చేయాల్సిందిగా ఆమె కోరారు. కార్యక్రమంలో వైస్‌చైర్మన్ రాంప్రసాద్, మునిసపల్ కమిషనర్ వెంకటేశ్వర్లు, కౌన్సిలర్లు తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా విశ్వకర్మ జయంతి ఉత్సవాలు

*జనగామ టౌన్, సెప్టెంబరు 17 (ప్రభాతవార్త) :*



విశ్వకర్మ జయంతి ఉత్సవాన్ని మంగళవారం అధికారికంగా నిర్వహించినట్లు బీసీవెల్ఫేర్ అధికారి బి.రవీందర్ తెలియచేశారు. ఈసందర్భంగా బీసీవెల్ఫేర్ కార్యాలయంలో జరిగిన కార్యక్రమంలో విశ్వకర్మ కులాలకు చెందిన వారు పాల్గొని శ్రీ విరాట్ విశ్వకర్మ చిత్రపటానికి పూలమాలలు వేశారు. ఈసందర్భంగా విరాట్ విశ్వకర్మ గొప్పతనం, కీర్తిప్రతిష్టలను వివరించారు. కార్యక్రమంలో అయిల సోమనరసింహాచారి, కురోజు సంపత్‌చారి, అయిల శంకర్, మల్యాల జనార్దన్, కురోజు శ్రీనివాసచారి, అయిల వెంకటేశ్వర్లు, రంగు నరసింహచారి, అయిల భాస్కరచారి, ముక్తల రాజు, అనంతోజు బ్రహ్మచారి, గుడివందుల కృష్ణ, పెట్లోజు సోమేశ్వరచారి, రంగు నరసింహచారిలతోపాటు బీసీవెల్ఫేర్ కార్యాలయ సిబ్బంది ఆర్.కిరణ్, ఈ.కుమారస్వామి, వి.శేఖర్, కె.సురేష్, హెచ్.గణేష్, సిహెచ్.రోహిత్ తదితరులు పాల్గొన్నారు.

## కొమ్మూరి ఏకపక్ష ధోరణి వీడాలి

### -కాంగ్రెస్ నాయకులు గిద్దెలరమేష్

*బచ్చన్నపేట, సెప్టెంబరు 17 (ప్రభాతవార్త) :*



కొమ్మూరి ఏకపక్ష ధోరణి వీడాలని బచ్చన్నపేట మండలకాంగ్రెస్ నాయకులు గిద్దెల రమేష్ మంగళవారం ఒక ప్రకటనలో అన్నారు. జనగామ జిల్లా కాంగ్రెస్‌పార్టీ డీసీసీ అధ్యక్షులు, జిల్లా ఇన్‌చార్జి కొమ్మూరి ప్రతాప్‌రెడ్డి కాంగ్రెస్ కార్యకర్తల అభ్యున్నతికి కృషిచేయాలి కానీ గ్రూపు రాజకీయాలకు వత్తాసు పలుకుతూ కార్య కర్తలను అయోమయంలో పడేస్తున్నారని గురిచేస్తున్నారని, అందువలన జనగామలో ఇలాంటి ఘటనలు చోటుచేసుకున్నాయని, సొంత పార్టీ నేతలే కొమ్మూరి ప్రతాప్‌రెడ్డిని విమర్శిస్తున్నారంటే అతని పనితీరుకు నిదర్శనం అన్నారు. కాంగ్రెస్‌పార్టీ సీనియర్ నాయకుల సలహాల సూచనలు పాటించి అందరిని కలుపుకపోయి పార్టీ అభివృద్ధికి కృషిచేయాలని రమేష్ కోరారు.

## ప్రభుత్వ విప్‌ను కలిసిన యూత్ కాంగ్రెస్ నాయకులు

*జనగామ టౌన్, సెప్టెంబరు 17 (ప్రభాతవార్త) :*



ప్రజాపాలన దినోత్సవం సందర్భంగా ప్రభుత్వ విప్ ఆలేరు ఎమ్మెల్యే బీర్ల ఐలయ్యను జనగామ జిల్లా కలెక్టర్ కార్యాలయంలో బచ్చన్నపేట యూత్ పట్టణ అధ్యక్షులు పోచంపల్లి నాగరాజు ఆధ్వర్యంలో మర్యాదపూర్వకంగా కలిసి ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డితో కూడిన చిత్రపటాన్ని బహుకరించారు. ఈ కార్యక్రమంలో కంటెం కర్ణాకర్, నరేష్, మచ్చ సందీప్‌కుమార్, అజయ్, భాస్కర్, అంది సంజయ్ తదితరులు పాల్గొన్నారు.

## ప్రజాపాలన దినోత్సవ జాతీయ పతాకావిష్కరణలు

*బచ్చన్నపేట, సెప్టెంబరు 17 (ప్రభాతవార్త) :*



డీసీసీ అధ్యక్షులు కొమ్మూరిప్రతాప్‌రెడ్డి ఆదేశాల మేరకు ప్రజాపాలన దినోత్సవం సందర్భంగా మంగళవారం బచ్చన్నపేట మండలకేంద్రంలోని కాంగ్రెస్‌పార్టీ కార్యాలయం వద్ద మండల అధ్యక్షులు నూకల బాల్‌రెడ్డి జాతీయ జెండాను ఎగురవేశారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ నాటి రాచరికం పాలన నుంచి తెలంగాణ ప్రాంత విముక్తి కోసం తొలి విడత ఉద్యమాలు ఎన్నో జరిగాయన్నారు. ఎన్నో పోరాటాల ఫలితంగా తెలంగాణ రాష్ట్రం వచ్చిందన్నారు. రాష్ట్ర ప్రభుత్వం అమలుచేస్తున్న పలు ప్రజాసంక్షేమ పథకాలు ఆరు గ్యారంటీల ద్వారా ప్రజలకు ఎంతో లబ్ది చేకూరిందని తెలిపారు. కార్యక్రమంలో మండల కార్యకర్తలు, నాయకులు, ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ ఆస్పత్రులపై ప్రజలకు నమ్మకం కలిగేలా సేవలు అందించాలి

*రఘునాథపల్లి, సెప్టెంబరు 17 (ప్రభాతవార్త) :*

ప్రభుత్వ ఆస్పత్రుల్లో మెరుగైన వైద్యసేవలు అందించి ప్రజలకు ఆస్పత్రులపై నమ్మకం కలిగేలా వైద్యులు పనిచేయాలని డైరెక్టర్ ఆఫ్ పబ్లిక్ హెల్త్ అండ్ ఫ్యామిలీ వెల్ఫేర్ డైరెక్టర్ డాక్టర్ రవీంద్రనాయక్ అన్నారు. మండలకేంద్రంలోని ప్రాథమిక ఆరోగ్యకేంద్రాన్ని ఆయన మంగళవారం ఆకస్మికంగా తనిఖీచేశారు. ఈసందర్భంగా ఆస్పత్రిలోని పరిసరాల పరిశుభ్రతను పరిశీలించారు. మందుల స్టాక్, సిబ్బంది పనితీరును అడిగి తెలుసుకున్నారు. అనంతరం ఆయన మాట్లాడుతూ ప్రాథమిక ఆరోగ్యకేంద్రంలో ప్రసవాల సంఖ్యను పెంచి తల్లి బిడ్డ ఆరోగ్యంగా ఉండేందుకు తగు జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. ప్రభుత్వం ఆస్పత్రుల్లో మౌళిక సదుపాయాలు కల్పిస్తుందని, వాటికి అనుగుణంగా వైద్యసేవలు అందించాలన్నారు. 24గంటలు వైద్యులు, సిబ్బంది అందుబాటులో ఉండాలని లేనిపక్షంలో శాఖపరమైన చర్యలు తప్పవని ఆయన హెచ్చరించారు. అంతకుముందు ఆస్పత్రి ఆవరణలో వైద్యసిబ్బందితోకలిసి మొక్కలు నాటారు. నాటిన ప్రతీ మొక్కను సంరక్షించుకోవాల్సిన బాధ్యత సిబ్బందిపై ఉందన్నారు. కార్యక్రమంలో డీఎం అండ్ హెచ్ఓ రవీందర్‌గౌడ్, డిప్యూటీ డీఎంఅండ్ హెచ్ఓ డాక్టర్ శ్రీదేవి, డాక్టర్ సుధీర్‌కుమార్, స్వర్ణలత, డాక్టర్ మల్లికార్జున్, మండల వైద్యాధికారి కమల్హాసన్, సిబ్బంది ప్రభాకర్, రమాదేవి, సాంబయ్య, శ్యాంసుందర్, సులోచన, సుజన, రజని పాల్గొన్నారు.



జనగామ వార్త



జనగామ టౌన్, పాలకుర్తి,దేవరుప్పుల,తరిగొప్పుల, లింగాలఘణపురం

## తహసీల్దార్‌ను కలిసిన రెడ్డి సంఘం నాయకులు

*బచ్చన్నపేట, సెప్టెంబరు 17 (ప్రభాతవార్త) :*



మండలకేంద్రంలో తహసీల్దార్‌గా నూతన బాధ్యతలు చేపట్టిన మహిపాల్‌రెడ్డిని రెడ్డి సంఘం మండల నాయకులు మర్యాదపూర్వకంగా కలిసారు. ఈసందర్భంగా ఆయనను శాలువాతో సత్కరించారు. మండల రైతుల విషయంలో తహసీల్దార్‌గా టీఎం 33పెండింగ్ సమస్యలను పరిష్కరించాలని కోరారు. కార్యక్రమంలో జిల్లా రెడ్డిసంఘం వర్కింగ్‌ప్రెసిడెంట్ బోడిగం వెంకటరెడ్డి, జిల్లా సలహాదారు నర్ర మహేందర్‌రెడ్డి, మండల అధ్యక్షుడు సుధాకర్‌రెడ్డి, కార్యవర్గ సభ్యులు బొడిగం గోవర్ధన్‌రెడ్డి పలువురు పాల్గొన్నారు.

## షిరిడికి ఆంధ్రుడు పాదయాత్ర

*భీమదేవరపల్లి, సెప్టెంబర్ 17, (ప్రభాతవార్త) :*



కాకినాడ నుండి షిరిడికి ఆంధ్రా యువకుడు పాదయాత్ర చేపట్టాడు. మంగళవారం రోజున ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం కాకినాడ పరిధిలోని గడిమీద పంచాయతీ చిన్న వలస గ్రామంకు చెందిన పేసింగి భాగ్యరాజు తన తల్లి కోరిక మేరకు రాజమండ్రి బిక్కవోలు దేవకర్ల పాల్వంచ బయ్యారం మీదుగా హనుమకొండ జిల్లా ప్రవేశించి భీమదేవరపల్లి మండలం కొత్తపల్లి గ్రామంలోని సాయిబాబా మందిరంకు చేరుకోగానే ఆలయ కమిటీ అధ్యక్షులు రాజిరెడ్డి ఘన స్వాగతం పలికి సన్మానించారు. ఈ సందర్భంగా కమిటీ అధ్యక్షులు మాట్లాడుతూ తన తల్లి కోరిక మేరకు 1300 కిలోమీటర్లు పాదయాత్ర చేసి షిరిడి సాయిబాబును దర్శించుకోవడం చిన్న వయసులనే ఆధ్యాత్మిక కలిగి ఉండడం ఈ కాల యువకులకు ఆదర్శవరాయుడని కొనియాడారు. ఈ కార్యక్రమంలో ఉత్సవ కమిటి సభ్యులు నోటంకి రాజ్య ఆలయ కమిటీ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా ప్రజా పాలన దినోత్సవం

*భీమదేవరపల్లి, సెప్టెంబర్ 17, (ప్రభాతవార్త) :*



భీమదేవరపల్లి మండల కేంద్రంలో ఘనంగా ప్రజా పాలన దినోత్సవం అధికారులు నిర్వహించారు. మంగళవారం రోజున ఉన్నత అధికారుల ఆదేశాల మేరకు ఎంపీడీవో కార్యాలయంలో ఎంపీడీవో వీరేశం తాసిల్దార్ కార్యాలయంలో ఎమ్మార్వో ప్రవీణ్ ఆర్ అండ్ బి కార్యాలయంలో డిఈ ముల్కనూర్ పోలీస్ స్టేషన్‌లో ఎస్ఐ సాయిబాబు మేజర్ గ్రామపంచాయతీ కార్యాలయంలో ఈవో పూర్ణచందర్ మండల పరిధిలోని అన్ని గ్రామ పంచాయితీల్లో జెండా ఆవిష్కరణ చేసి ప్రజా కార్యక్రమాన్ని ఘనంగా జరుపుకున్నారు. ఈ కార్యాలయంలో ప్రజా ప్రతినిధులతో పాటు మండల కేంద్రంలోని అన్ని కార్యాలయాల గ్రామ పంచాయితీలో అధికారులు సిబ్బంది పాల్గొన్నారు.

## ప్రజా పాలన సందర్భంగా జాతీయజెండా ఆవిష్కరణ

*పాలకుర్తి, సెప్టెంబరు 17 (ప్రభాతవార్త) :*

పాలకుర్తి ఎమ్మెల్యే యశస్విని‌రెడ్డి, నియోజకవర్గ ఇన్‌చార్జి ఝాన్సీరెడ్డి ఆదేశాల మేరకు ప్రజాపాలన దినోత్సవం సందర్భంగా పాలకుర్తి బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు రాపాక సత్యనారాయణ ఆధ్వర్యంలో మండలపార్టీ అధ్యక్షుడు గిరగాని కుమారస్వామి గౌడ్ జెండా ఆవిష్కరణ చేశారు. ఈ కార్యక్రమానికి మండల ప్రధాన కార్యదర్శి బైరు భార్గవ్, పట్టణ పార్టీ అధ్యక్షుడు కమ్మగాని నాగన్నగౌడ్, ప్రధానకార్యదర్శి పస్నీర్ వెంకన్న, మండల కార్యకర్తలు పాల్గొన్నారు.

# తెలంగాణ తల్లి విగ్రహానికి పాలాభిషేకం

నర్సంపేట, సెప్టెంబర్ 17, (ప్రభాతవార్త)

బిఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ పిలుపు మేరకు నర్సంపేట నియోజకవర్గ మాజీ శాసనసభ్యులు పెద్ది సుదర్శన్ రెడ్డి ఆదేశానుసారం బిఆర్ఎస్ పట్టణ పార్టీ అధ్యక్షులు నాగెల్లి వెంకట్ నారాయణ గౌడ్ ఆధ్వర్యంలో మంగళవారం నర్సంపేట పట్టణంలోని తెలంగాణ తలిన విగ్రహానికి పాలాభిషేకం చేశారు. ఈ సందర్భంగా జిల్లా నాయకులు నల్ల మనోహర్ రెడ్డి మాట్లాడుతూ తెలంగాణ తల్లిని అవమానిస్తారా, తెలంగాణ ఆత్మతో ఆటలాడుతారా, తెలంగాణ అస్తిత్వాన్నే కాలరాస్తారా తెలంగాణ ఉద్యమస్ఫూర్తి ఊపిరి తీస్తారా తెలంగాణ ఆత్మగౌరవాన్ని అవహేళన చేస్తారా తెలంగాణ మలిదశ పోరాట దిక్సూచిని దెబ్బతీస్తారా తెలంగాణ అమరజ్యోతి సాక్షిగా ఘోర అపచారం చేస్తారా తెలంగాణ స్వరపాలన సౌధం ముందు..తుచ్ఛమైన..స్వార్థ రాజకీయాలకు తెరతీస్తారా నాలుగు కోట్ల ప్రజల గుండెచప్పుడైనా తెలంగాణ తల్లి విగ్రహం పెట్టాల్సిన చోట రాహుల్ గాంధీ తండ్రి విగ్రహం పెడతారా తెలంగాణ కాంగ్రెస్‌ను క్షమించదు అని అన్నారు. తెలంగాణ తల్లి కోసం కేటాయించిన స్థానంలో కేవలం రాజకీయ దురుద్దేశంతో రాజీవ్ గాంధీ విగ్రహాన్ని పెట్టి తెలంగాణ తల్లిని అవమానపరిచిన రేవంత్ రెడ్డి వైఖరిని ప్రతి ఒక్కరు ఖండించాలని అన్నారు. తెలంగాణ ప్రజల మనోభావాలను దెబ్బతీసిన కాంగ్రెస్ పార్టీకి రేవంత్ రెడ్డికి తెలంగాణ ప్రజలు బుద్ధి చెబుతారని అన్నారు. తెలంగాణ సెంటిమెంట్‌తో పెట్టుకున్నోళ్లెవరూ రాజకీయాల్లో బతికి బట్టకట్టలేరన్న విషయం రేవంత్ రెడ్డి గుర్తుంచుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో కౌన్సిలర్లు నాగిశెట్టి పద్మప్రసాద్, దేవోజు తిరుమల సదానందం, గాందే రజిత చంద్రమౌళి, రామసాయం శ్రీదేవి సుధాకర్ రెడ్డి, క్లస్టర్ బాధ్యులు బండి రమేష్, ప్రచార కార్యదర్శి మండల శ్రీనివాస్, మహిళా విభాగం అధ్యక్షురాలు వాసం కరుణ, చింతం విజయరాణి, ఉపాధ్యక్షులు యాదగిరి, మార్కెట్ మాజీ డైరెక్టర్ పెరుమాండ్ల ప్రభాకర్ రెడ్డి, బిఆర్ఎస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.





**నల్లబెల్లిలో...:** తెలంగాణ విమోచన దినోత్సవాన్ని పురస్కరించుకొని సచివాలయం ముందు రాజీవ్‌గాంధీ విగ్రహాన్ని ఏర్పాటు చేయడంతో పాటు తెలంగాణ ఆత్మగౌరవాన్ని కించపరిచిన రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి కాంగ్రెస్ ప్రభుత్వాన్ని నియంత్రిస్తూ నాలుగున్నర కోట్ల తెలంగాణ ప్రజల ఆత్మగౌరవాన్ని దెబ్బతీసేలా కాంగ్రెస్ పాలన ఉందని పేర్కొంటూ మండలంలోని బోల్లోనిపల్లె జాతీయ రహదారి పక్కన ఉన్న తెలంగాణ తల్లి విగ్రహానికి బీఆర్ఎస్ శ్రేణులు పాలాభిషేకం చేయడంతో పాటు తమ నిరసన వ్యక్తం చేశారు. తెలంగాణ విమోచన దినంగా పాటించాల్సిన సెప్టెంబర్ 17ను అవకాశ వాదంగా ప్రజాపాలన పేరుతో తెలంగాణ ప్రజల ఆత్మగౌరవం దెబ్బతినేలా నిర్వహించడం బాధాకరమని ఆ పార్టీ మండల అధ్యక్షుడు బానోతు సారంగపాణి పేర్కొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బిఆర్ఎస్ రాష్ట్ర కార్యనిర్వాహణ అధికారి మాజీ మంత్రి కేటీఆర్, నర్సంపేట ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్‌రెడ్డి పిలుపు మేరకు తెలంగాణ విమోచన దినాన్ని నిర్వహించడంతో పాటు తెలంగాణ తల్లి విగ్రహానికి పాలాభిషేకం చేసినట్లు ఆయన పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

**నెక్కొండలో....:** డా. బాబాసాహెబ్ అంబేద్కర్ సచివాలయం ముందు తెలంగాణ తల్లి విగ్రహ స్థానంలో రాజీవ్‌గాంధీ విగ్రహాన్ని ఆవిష్కరించడాన్ని వ్యతిరేకంగా తెలంగాణ తల్లి విగ్రహానికి పాలాభిషేకం చేయాలని ప్రజలకు తెలంగాణ రాష్ట్ర బిఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ పలుపు మేరకు నర్సంపేట నియోజకవర్గ మాజీ శాసన సభ్యులు పెద్ది సుదర్శన్‌రెడ్డి ఆదేశానుసారం నెక్కొండ మండల కేంద్రంలోని బిఆర్ఎస్ పార్టీ శ్రేణులు ఆధ్వర్యంలో తెలంగాణ తల్లి విగ్రహానికి పాలాభిషేకం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో నెక్కొండ మండల బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు సంగని సూరయ్య, మాజీ ఎంపిపి జాటోతు రమేష్‌నాయక్, మాజీ జడ్పిటిసి సరోజ హరికిషన్‌నాయక్, పీఏసీఎస్ చైర్మన్ మారం రాము, నాయకులు కొమ్ము రమేష్‌యాదవ్, మాజీ సొసైటి చైర్మన్ కొమ్మారెడ్డి రవీందర్‌రెడ్డి, పట్టణ అధ్యక్షులు కొణిజేటి బిక్షపతి, రావుల భాస్కర్‌రెడ్డి, దేవనబోయిన వీరభద్రం, కారింగుల సురేష్‌గౌడ్, బక్కి కుమారస్వామి, మెండే కారింగుల సురేష్‌గౌడ్, బక్కి కుమారస్వామి, మెండే వెంకన్న, ఈదునూరి వెంకన్న, బానోతు లింగ్య, శోభన్, అశోక్, ఖలీల్, నరేందర్, లావుద్యా యాకుబ్, తదితరులు పాల్గొన్నారు.




నర్సంపేట,నల్లబెల్లి,చెన్నారావుపేట,
దుగ్గొండి, నెక్కొండ, ఖానాపురం

## ఘనంగా విశ్వకర్మ జయంతి వేడుకలు

నల్లబెల్లి, సెప్టెంబర్ 17, (ప్రభాతవార్త)



మండలంలోని విశ్వకర్మ జయంతి వేడుకలు మంగళవారం ఘనంగా జరిగాయి. మండల కేంద్రంలోని శ్రీసీతారామ చంద్రస్వామి ఆలయ ప్రాంగణంలో విశ్వశాంతి, విశ్వకర్మయజ్ఞం నిర్వహించడం జరిగింది. అనంతరం మండల బస్టాండ్ కూడలిలో విరాట్ విశ్వకర్మ భగవాన్ జెండా ఆవిష్కరించి అనంతరం పండ్ల పంపిణి కార్యక్రమం చేపట్టినట్లు ఆ సంఘం మండల అధ్యక్షుడు ఆసం చంద్రమౌళి పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో మండల ప్రధాన కార్యదర్శి కొత్తపల్లి రమణాచారి, వర్కింగ్ ప్రెసిడెంట్ కసిఫోజుల బ్రహ్మచారి, కార్యదర్శి పబ్బోజు సతీష్, డివిజన్ ప్రధాన కార్యదర్శి కిష్టోజు బ్రహ్మచారి, నల్లబెల్లి గ్రామాధ్యక్షుడు మారెడుగొండ సదాచారి, కడియాల మనోహర్, శేఖర్, బ్రహ్మచారి, సభ్యులు, నాగభూషణం, నర్సింహస్వామి, సంతోషచారి, రాము, మొగిళి, బ్రహ్మచారి, రవి, ప్రభాకర్, మురళీమోహనచారి, వెంకటేశ్వర్లు, ఉపేంద్రచారి, సురేందర్, కర్ణాకర్ తదితరులు పాల్గొన్నారు.

## గణేష్ శోభయాత్రలో పాల్గొన్న టిపిసిసి సభ్యులు

నెక్కొండ, సెప్టెంబర్ 17, (ప్రభాతవార్త)

నెక్కొండ పట్టణ కేంద్రంలోని యువత యూత్ వారి ఆధ్వర్యంలో నిర్వహించిన గణేష్ శోభాయాత్రలో నర్సంపేట టిపిసిసి సభ్యులు సొంటిరెడ్డి రంజిత్‌రెడ్డి, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు బక్కి అశోక్, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు, చల్లా శ్రీపాల్‌రెడ్డి, మెరుగు విజయ్, నెక్కొండ మండల యువజన కాంగ్రెస్ అధ్యక్షులు సంగం ప్రశాంత్, చల్ల పాపిరెడ్డి, పేరాల ఉపేందర్, యువజన కాంగ్రెస్ మండల నాయకులు చిన్నూరి కార్తీక్, కొంగర దినేష్ తదితరులు పాల్గొన్నారు.

# మున్సిపల్ కార్యాలయంలో ప్రజాపాలన దినోత్సవం

నర్సంపేట, సెప్టెంబర్ 17, (ప్రభాతవార్త)

నర్సంపేట పట్టణంలోని మున్సిపల్ కార్యాలయంలో ప్రజాపాలన దినోత్సవం సందర్భంగా మున్సిపల్ చైర్పర్సన్ గుంటి రజిని జెండాను ఆవిష్కరించి పురపాలక ప్రజలకు తెలంగాణ ప్రజాపాలన దినోత్సవ శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ ఈ.జోనా, కౌన్సిల్ సభ్యులు మహబూబ్ పాషా, విజయ్‌కుమార్, సాంబయ్య, వేముల రజిని, రాజేష్, నాగరాజు, కావ్య, తదితరులు పాల్గొన్నారు.

**నల్లబెల్లిలో...:** ప్రజాపాలన దినోత్సవంలో భాగంగా మండలంలోని అన్ని గ్రామాలలో ప్రభుత్వ కార్యాలయాల ఆవరణంలో జాతీయ జెండాను ఆవిష్కరించారు. మండల కేంద్రంలోని తహసీల్దార్ కార్యాలయంలో తహసీల్దార్ ముప్పు కృష్ణ ఎంపిడివో కార్యాలయంలో ఎంపిడివో నర్సింహమూర్తి, స్థానిక పోలీస్టేషన్ ఆవరణంలో ఎస్ఐ ప్రశాంత్‌బాబు జాతీయ పథకాన్ని ఆవిష్కరించారు. మండలంలోని అన్ని గ్రామపంచాయతీలలో ఆయా గ్రామాల పంచాయతీ అధికారులు, పంచాయతీ కార్యదర్శులు జాతీయ పథకాన్ని ఆవిష్కరించారు. పాఠశాలల్లో ప్రధానోపాధ్యాయులు, ప్రైవేటు పాఠశాలల్లో యాజమాన్యాలు జాతీయ జెండాను ఆవిష్కరించారు. కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో ప్రజాపాలన కార్యక్రమంలో భాగంగా జాతీయ జెండాను ఆ పార్టీ మండల అధ్యక్షుడు చిట్యాల తిరుపతిరెడ్డి జాతీయ జెండాను ఆవిష్కరించగా తెలంగాణ విమోచన దినంగా భారతీయ జనతా పార్టీ మండల అధ్యక్షుడు బొద్దిరెడ్డి ప్రతాప్‌రెడ్డి జాతీయ జెండాను ఆవిష్కరించారు.



**నెక్కొండలో....:** ప్రజాపాలన సందర్భంగా తహసీల్దార్ కార్యాలయం ప్రాంగణంలో మంగళవారం తహసీల్దార్ రాజ్‌కుమార్ జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు. ఈ సందర్భంగా తహసీల్దార్ మాట్లాడుతూ చరిత్రలో సెప్టెంబర్ 17 ఒక విశిష్టత ఉందని, తెలియజేస్తూ మన తెలంగాణ రాష్ట్రాన్ని భారత దేశంలో అంతర్భాగంగా మారందని ఈ రోజుకు అంతటి ప్రాముఖ్యత ఉందని, ఆ రోజున ప్రత్యేకంగా ప్రజాపాలన దినోత్సవాన్ని ఆనందోత్సవాలతో జరుపుకుంటున్నామని అన్నారు. మండలంలోని అన్ని కార్యక్రమాల్లో జాతీయ పథకాన్ని ఆవిష్కరించారు.

**దుగ్గొండిలో....:** మండల పరిషత్ కార్యాలయంలో తెలంగాణ ప్రజాపాలన దినోత్సవాన్ని పురస్కరించుకొని మంగళవారం ఎంపిడివో డా.అరుంధతి జాతీయ జెండాను ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో సూపరిండెంట్ రవికుమార్, సీనియర్ అసిస్టెంట్ రేణుక దేవి, చతురజ్ఞ, రాజు, భద్రునాయక్, సమ్మయ్య, కాగా మండలంలోని వెంకటాపురం గ్రామంలో తెలంగాణ ప్రజాపాలన దినోత్సవం సందర్భంగా జెండాను ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి వైనాల యాదగిరి, సాంబయ్య, తదితరులు పాల్గొన్నారు. మండల కేంద్రం ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో తెలంగాణ ప్రజాపాలన దినోత్సవం సందర్భంగా జాతీయ జెండాను డాక్టర్ కిరణ్‌రాజ్ ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో డా. పృథ్విరాజ్, సీహెచ్‌వో సలోమి, హెచ్‌ఈవో సాంబ్య, పిహెచ్ఎన్ మనోజ, సూపర్‌వైజర్ సరిత, స్టాఫ్ నర్సు సబిత, మంజుల, రహెమాన్, చాణిక్యులు పాల్గొన్నారు. మండల కేంద్రం ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘంలో తెలంగాణ ప్రజాలన దినోత్సవాన్ని పురస్కరించుకొని సొసైటి చైర్మన్ బట్టుపెద్దయ్య జాతీయ జెండాను ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో ఏఈవో రాజేష్, వేతన కార్యదర్శి ఆరెల్లి బిక్షపతి, డైరెక్టర్లు పాల్గొన్నారు. స్థానిక తహసీల్దార్ కార్యాలయంలో జాతీయ జెండాను డిప్యూటి తహసీల్దార్ ఉమారాణి జాతీయ జెండాను ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో ఆర్ఐలు రాంబాబు, మల్లయ్య, రాజ్‌కుమార్, శరత్, కవిత, మురళి, సారంగులు పాల్గొన్నారు. మండలంలోని నాచినపల్లి ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘంలో తెలంగాణ ప్రజాపాలన దినోత్సవం సందర్భంగా జాతీయ జెండాను సొసైటి చైర్మన్ సుకినె రాజేశ్వర్‌రావు ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో ధర్మారెడ్డి, శ్యామ్‌సుందర్‌రెడ్డి, సంజీవరావు, పురుషోత్తం, ప్రభాకర్, భాస్కర్‌రెడ్డి, సాంబయ్య, బాబు, సదానందం, ఎంపివో శ్రీధర్‌గౌడ్, సీఈవో సోమ ఓంకార్, సిబ్బంది పాల్గొన్నారు. మండల కేంద్రం ప్రభుత్వ హైస్కూల్‌లో ప్రజాపాలన దినోత్సవం సందర్భంగా జాతీయ జెండాను పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఎలుగొండ రామస్వామి ఆవిష్కరించారు. మండలంలోని వెంకటాపురం గ్రామంలో తెలంగాణ రాష్ట్ర ప్రజాపాలన దినోత్సవం సందర్భంగా అభివృద్ధి కమిటీ అధ్యక్షులు ఏడాకుల ఉమా మహేశ్వర్‌రెడ్డి, జాతీయ జెండాను ఆవిష్కరించారు. అనంతరం సొసైటి చైర్మన్ ఊరటి మైపాల్‌రెడ్డి, మాజీ ఎంపిటిసిలు ఊరటి రవి, కొల్లూరి విజయ మోహన్‌రావు, హింగె భుజంగరావులకు శాలువాతో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో నాంపెల్లి సుధాకర్, సాంబయ్య, సారయ్య, ముత్యాల శ్రీను, ఏరుకొండ కర్ణాకర్‌గౌడ్, కక్కెర్ల శ్రీనివాస్, బొమ్మగాని రమేష్, ప్రేమలత, భూషణం, గొర్కటి రాజ్‌కుమార్, వీరస్వామి, శ్యామ్, రవి, ఎర్రయ్య తదితరులు పాల్గొన్నారు.





# ఘనంగా తెలంగాణ ప్రజాపాలన దినోత్సవ వేడుకలు

**-జాతీయ జెండాను**

**ఆవిష్కరించిన ఎస్పీ కిరణ్ ఖరే**

ప్రభాతవార్త ప్రతినిధి - జయశంకర్ భూపాలపల్లి



జయశంకర్ భూపాలపల్లి జిల్లా పోలీసు కార్యాలయంలో ఘనంగా తెలంగాణ ప్రజాపాలన దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఈసందర్భంగా జయశంకర్ భూపాలపల్లి జిల్లా ఎస్పీ కిరణ్ ఖరే జాతీయ జెండాను ఆవిష్కరించారు. అనంతరం వారు మాట్లాడుతూ..ఎంతోమంది త్యాగాలతోనే హైదరాబాద్ నిజాం సంసనఆథనం ఇండియన్ యూనియన్ గవర్నమెంట్‌లో విలీనమైందని, 1948 సెప్టెంబర్ 17న తెలంగాణ ప్రజలకు స్వాతంత్రం సిద్ధించిందని జయశంకర్ భూపాలపల్లి జిల్లా ఎస్పీ కిరణ్ ఖరే అన్నారు. సెప్టెంబర్ 17తెలంగాణ ప్రజాపాలన దినోత్సవాన్ని పురస్కరించుకొని జిల్లా పోలీసు కార్యాలయంలో ఎస్పీ జాతీయ పతాకాన్ని ఆవిష్కరించి, ప్రజలకు, పోలీసు అధికారులకు సిబ్బందికి ప్రజాపాలన దినోత్సవం శుభాకాంక్షలు తెలియజేశారు. అంతకు ముందు సాయుధ పోలీసుల గౌరవ వందనం స్వీకరించిన ఎస్పీ, తెలంగాణ సాయుధ పోరాటంలో అసువులు బాసిన వారి చిత్రపటాలకు పూలమాల వేసి, నివాళులర్పించారు. అనంతరం ఎస్పీ మాట్లాడుతూ..హైదరాబాద్ రాష్ట్రం 1948సెప్టెంబర్ 17న భారతదేశ యూనియన్‌నందు విలీనమైన సందర్భంగా తెలంగాణ ప్రజాపాలన దినోత్సవం నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. నేటితో 77సంవత్సరములు పూర్తి చేసుకొని తెలంగాణ రాష్ట్రం ప్రజాపాలన దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించుకోవడం జరుగుతున్నదన్నారు. తెలంగాణకు స్వాతంత్ర్యం సాధించడానికి కృషి చేసిన మహనీయుల సేవలు చిరస్మరణీయమని ఎస్పీ పేర్కొన్నారు. కార్యక్రమంలో అదనపు ఎస్పీ(ఆపరేషన్) బోనాల కిషన్, భూపాలపల్లి డిఎస్పీ ఏ.సంపత్ రావు, డిపిఓ ఏఓ వసీం ఫర్జాన, జిల్లా పరిధిలోని సిఐలు, ఎస్సైలు, పోలీసు, డిపిఓ సిబ్బంది పాల్గొన్నారు.

## గంగమ్మ ఒడిలోకి పోయి రావయ్య బొజ్జగణపయ్య

**- గణపతి బొప్పా మోరియా భక్తుల**

**నామస్మరణాలతో మారుమ్రోగిన ప్రధాన వీధులు**

గార్ల, సెప్టెంబర్17 ప్రభాతవార్త:



మండలంలో వినాయక చతుర్థిని పురస్కరించుకొని విఘ్నములు, కష్టాలను తొలగించే విఘ్నేశ్వరుడిని వాడవాడలా మండపాలను ఏర్పాటు చేసి భక్తిగా నిలుపుకొని నవరాత్రులు మండపాల వద్ద భక్తులు, ఉత్సవ కమిటీలు వేదపండితుల మంత్రోత్సరణాలతో భక్తితో నిష్ఠగా గణపయ్యకు నిత్య పూజలు చేయడమే కాక హోమాలు, అన్నదానాలు, ప్రత్యేక పూజా కార్యక్రమాలు నిర్వహించి మంగళవారం మండలంలోని పలు గ్రామాలతో పాటు మండల కేంద్రంలోని ఉత్సవ కమిటీలు ఆద్వర్యంలో గణపతి బొప్పామోరియా, బోలోగణేష్ మహరాజ్‌కే జై అంటు నామా స్మరణాలతో గంగమ్మ ఒడిలోకి సాగనంపి పోయి రావయ్య గణపయ్య అంటు ఘనంగా నిమజ్జన కార్యక్రమాన్ని నిర్వహించారు. మండల కేంద్రంతో పాటు చుట్టు ప్రక్కల గ్రామాలలోని విగ్రహాలను కమిటీలు వినాయకుడికి ఉదయం పూజలు నిర్వహించి ఉద్వాసన జరిపించారు. ప్రత్యేక వాహనాలలో అలంకరించి ప్రధాన పురవీధుల గుండా శోభయాత్రలో డప్పు వాయిద్యాలతో భక్తుల డ్యాన్స్‌లు, బోలో గణపతి మహరాజ్‌కి జై, గణపతి బొప్పా మోరియా అంటు భక్తుల నామస్మరణాలతో వీధులలో మారుమ్రోగగా వైభవంగా ఊరేగింపు నిర్వహించగా ఇంటింటా మహిళలు హరతులు అందించారు. గ్రామపంచాయితీ ఆద్వర్యంలో ప్రతియేటా నిర్వహించే స్థానిక పాఖాల ఏటి చెక్‌డ్యాం వద్ద ఏర్పాటు చేసిన నిమజ్జన కార్యక్రమానికి ప్రత్యేక ఏర్పాట్లను ఎస్సై ఎన్. జీనత్‌కుమార్ పర్యవేక్షించారు. ఎటువంటి అవాంచనీయ సంఘటనలు చోటు చేసుకోకుండా ప్రశాంతంగా నిమజ్జనం జరిగేలా ప్రధానవీధులలో ఎస్సై ప్రత్యేకంగా గట్టి పోలీస్ బందోబస్తును నిర్వహించి పర్యవేక్షించారు. ఈకార్యక్రమంలో ప్రజాప్రతినిధులు, అధికారులు, గ్రామపంచాయితీ కార్యదర్శి కిషన్‌నాయక్, సిబ్బంది, పోలీస్‌సిబ్బంది, వివిధ రాజకీయనాయకులు, ప్రముఖులు, యువత, ఉత్సవ కమిటీలు, భక్తులు, ప్రజలు, తదితరులు పాల్గొన్నారు.



## విఘ్నేశ్వరుడి లడ్డుప్రసాదం పాట రూ.1,31,000

గార్ల, సెప్టెంబర్17 ప్రభాతవార్త:



మండల కేంద్రంలోని వర్తక సంఘభవన్‌లో గణేష్ యువసేనా ఆద్వర్యంలో నవరాత్రులు పూజలందుకున్న విఘ్నేశురుడు మండపం వద్ద నిమజ్జనం కార్యక్రమంలో భాగంగా మంగళ వారం నిర్వహించిన లడ్డుప్రసాదం పాటను నిత్యం గణపయ్య వద్దనే ఉంటు నిత్యపూజలు చేస్తున్న గణేష్ యువసేన కమిటి సభ్యులైన కొండపల్లి కృష్ణ, జిల్లా నాగరాజు 1లక్ష 31వేల రూపాయలకు పాడి ప్రసాదంను దక్కించుకున్నారని గణేష్‌యువ సేనా కమిటి సభ్యులు తెలిపారు. ప్రతియేటా ఆనవాయితీగా 22సంవత్సరాలుగా కమిటి ఆద్వర్యంలో వినాయకచతుర్థి సందర్భంగా విఘ్నేశ్వరుడిని ప్రాణప్రతిష్ట కలశస్థాపన చేసి దీపారాధనలతో ప్రారంభించి గణపతి నవరాత్రులు అత్యుత్సాహంగా భక్తిశ్రద్ధలతో నిష్ఠగా పూజలు, హనుమాన్ చాలీసా పారాయణం, వేదపండితులతో పరమశివుడికి రుద్రాభిషేకం, వివిధ రకాల పుష్పాలతో గణపయ్యకు పుష్పాభిషేకం, గరికపూజలు, హోమాలు, మహిళలతో సామూహిక కుంకుమ పూజలు నిర్వహించి మహిళలకు డ్రాద్వారా పట్టుచీర బహుమతిగా అందజేయడం. విఘ్నేశ్వరుడి పురాణంపై మండల పరిధిలోని విద్యార్థులకు ఉపన్యాస పోటీలు, మన సంస్కృతి, సంప్రదాయాలు, వస్త్రధారణ విలువలు తెలిసే విధంగా పిల్లలకు వేషధారణ సంప్రదాయ దుస్తుల పోటీలు, రామాయణం, భగవత్‌గీతలపై పట్టుకోసం మహాభారత గాథ నుండి విద్యార్థులకు క్విజ్ పోటీలు నిర్వహించి విజేతలను ఎంపిక చేశారు. అన్నం ఫౌండేషన్ వ్యవస్థాపకులు గార్ల మండల నివాసి అన్నం శ్రీనివాస్ చేతుల మీదుగా విద్యార్థులకు బహుమతులు, భక్తులకు భగవత్‌గీత గ్రంథాలు, పాల్గొన్న విద్యార్థులకు పరీక్షప్యాడులు అందించి ప్రోత్సహించారు. ప్రతియేటా గతయేడాది పూజాకార్యక్రమాలను మరిపించే విధంగా కార్యక్రమాలు చేస్తు గణపయ్య ఆశీస్సులు, మండల ప్రజల మన్ననలు పొందుతున్నారు.

## విద్యార్థుల ఉత్తీర్ణత శాతం పెంపొందించాలి

దుగ్గొండి, సెప్టెంబర్ 17, ప్రభాతవార్త

విద్యార్థుల ఉత్తీర్ణత శాతం పెంపొందించాలని మండ విద్యాశాఖాధికారి చదువుల సత్యనారాయణ అన్నారు. మండల కేంద్రం ప్రాథమిక పాఠశాలలో మంగళవారం రికార్డులను ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పాఠశాలలో విద్యార్థుల సంఖ్యను పెంచే విధంగా ప్రతి ఒక్కరు పాటుపడాలన్నారు. ప్రభుత్వ పాఠశాలలో చదువుకుంటే ఉచిత విద్య, మధ్యాహ్నభోజనం, పాఠ్యపుస్తకాలు, ఉపకార వేతనం, రవాణా సౌకర్యం ప్రభుత్వం అందిస్తుందన్నారు. అనంతరం విద్యార్థుల రికార్డులను పరిశీలించారు. పాఠశాల ప్రధానోపాధ్యాయులు శ్రీనివాస్, సతీష్, శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.



**జయశంకర్ వార్త**

జయశంకర్ భూపాలపల్లి, భూపాలపల్లి రూరల్, మల్హర్‌రావు, రేగొండ

## గార్ల రాంపురంవాసికి ఇంజనీర్ ఆఫ్ ది ఇయర్-2024 అవార్డు

గార్ల, సెప్టెంబర్17 ప్రభాతవార్త:



మహబూబాబాద్ జిల్లా గార్ల మండల పరిధి రాంపురం గ్రామానికి చెందిన డాక్టర్ గోళి రాఘవేందర్ రావు ప్రతిష్టాత్మకమైన ఇంజనీర్ ఆఫ్ ది ఇయర్–2024 అవార్డు అందుకున్నారు. ఈనెల15న ఇంజనీర్స్ డే సందర్భంగా హైదరాబాద్‌లోని ఇనిస్టూషన్ ఆఫ్ ఇంజనీర్స్(ఇండియా) తెలంగాణ సెంటర్‌లో జరిగిన ఇంజనీర్స్ డే వేడుకలలో తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం, ఇనిస్టూషన్ ఆఫ్ ఇంజనీర్స్(ఇండియా) తెలంగాణ సెంటర్ సంయుక్తంగా అవార్డును అందజేశారు. గార్ల మండల రాంపురం గ్రామానికి చెంది జిల్లా పరిషత్ ఉన్నతపాఠశాలలో 10వ తరగతి వరకు చదివారు. బయ్యారం ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ఇంటర్‌మీడియెట్ పూర్తి చేసి ఉస్మానియా యూనివర్సిటి హైదరాబాద్‌లో మెకానికల్ ఇంజనీరింగ్ పట్టాభద్రులైనారు. తరువా ప్రతిష్టాత్మకమైన ఐఐటి ఖరగ్‌పూర్‌లో ఎంటెక్, పిహెచ్‌డి పట్టా పొందారు. 1995 అక్టోబర్‌లో హైదరాబాద్‌లోని బిహెచ్‌ఈఎల్‌లో ఉద్యోగం పొందారు. ప్రస్తుతం అదేకంపెనీలో ఆర్ అండ్ డి లో అడిషనల్ జనరల్ మేనేజర్‌గా పనిచేస్తున్నారు. ఇంజనీర్ ఆఫ్ ది ఇయర్- 2024 అవార్డు అందుకోడం పట్ల మండల, రాంపురం గ్రామం ప్రముఖులు, విద్యావేత్తలు, ప్రజాప్రతినిధులు, మాజీ జడ్పిటిసి జాటోత్ ఝాన్సిలక్ష్మీ, మాజి సర్పంచులు అజ్మీర బన్సిలాల్, గుగులోత్ తారాబాయి, కుషిని బాబురావు, మాజీ ఎంపిపి మూడ్ శివాజీచౌహాన్, మాజీ వైస్ఎంపిటిసి కట్టెబోయిన శ్రీనివాస్, ఎంపిటిసిలు శీలంశెట్టి రమేష్, మాళోత్ వెంకట్‌లాల్, సొసైటి చైర్మన్ వడ్లమూడి దుర్గాప్రసాద్, ప్రముఖులు గుండా వెంకటరెడ్డి, గంగావత్ లక్ష్మణ్‌నాయక్, ఎస్సై జీనత్‌కుమార్, వై.కృష్ణారెడ్డి, ఆడెపు వెంకటేశ్వర్లు, ఎడవల్లి ఉపేందర్, జిల్లాపరిషత్ పాఠశాల ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు, నాయకులు హర్షం వ్యక్తం చేసి అభినందనలు తెలిపారు.

## ప్రజాపాలన ధినోత్సవంలో రెపరెలాడిన జాతీయపతాకం

గార్ల, సెప్టెంబర్17 ప్రభాతవార్త:

ప్రజాపాలన ధినోత్సవంను పురష్కరించుకొని మండలంలో ప్రభుత్వ, ప్రవేటు కార్యాలయాలు, కళాశాలలు, పాఠశాలలలో రెపరెపలాడిన జాతీయ పతాకం. ప్రజాపాలన దినోత్సవం సందర్బంగా ప్రభుత్వ ఆదేశాల మేరకు మంగళవారం ప్రభుత్వ కార్యాలయాలు, ప్రభుత్వ పాఠశాలలు, కళాశాలలు, ప్రవేటు పాఠశాలలో జాతీయజెండాను ఎగురవేసి వందనం సమర్పించి ప్రసాపాలన దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. స్థానిక మేజర్ గ్రామపంచాయితీ కార్యాలయంలో ఎంపిడిఓ మంగమ్మ, రక్షభట నిలయంలో ఎస్సై జీనత్‌కుమార్ పోలీస్‌సిబ్బందితో, ప్రభుత్వ ఆసుపత్రిలో సూపరిండెంట్ డాక్టర్ శ్రీధర్, సొసైటి కార్యాలయంలో చైర్మన్ వడ్లమూడి దుర్గాప్రసాద్, వ్యవసాయ కార్యాలయంలో ఏఓ కావటి రామారావు, తహశీల్దార్ కార్యాలయంలో డిప్యూటి తహశీల్దార్ సుధాకర్, ఎంపిడిఓ కార్యాలయ ఆవరణంలో ఎంపిడిఓ మంగమ్మ, విద్యుత్ సబ్‌స్టేషన్‌లో ఏఈ మహేందర్‌బాబు, తదితర ప్రభుత్వ కార్యాలయాల్లో సంబందిత అధికారులు, ప్రభుత్వ డిగ్రీ, జూనియర్ కళాశాలలో ఆయా ప్రిన్సిపాల్స్, ప్రభుత్వ పాఠశాలలో ఆయా ప్రధానోపాధ్యాయులు, గిరిజన బాలికల ఆశ్రమ పాఠశాల, కస్తూరిబా పాఠశాలలో హెడ్‌మాస్టర్లు, ప్రవేటు పాఠశాలలో ప్రిన్సిపాల్స్, తెలంగాణ తల్లి చిత్రపటం, జాతీయ నాయకుల చిత్రపటాలకు పూలమాలలు వేసి, జాతీయ జెండాను ఆవిష్కరించి వందనం సమర్పించారు. ఈకార్యక్రమంలో అధికారులు, ఉపాధ్యాయులు, విద్యార్థులు, వివిధ పార్టిల నాయకులు, తదితరులున్నారు.



మహబూబాబాద్ వార్త

**మహబూబాబాద్, మరిపెడ, కురవి, గార్ల**

# ఘనంగా ప్రజాపాలన దినోత్సవం

**-ముఖ్య అతిధిగా హాజరైన ప్రభుత్వ విప్ రాంచందర్‌నాయక్**

*మహబూబాబాద్, సెప్టెంబర్17, ప్రభాతవార్త:*

రాష్ట్ర ప్రభుత్వం ఆదేశాల మేరకు తెలంగాణ ప్రజా పాలన దినోత్సవాన్ని మంగళవారం కలెక్టరేట్‌లో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిధిగా హాజరైన ప్రభుత్వ విప్ డాక్టర్ జాటోతు రామచంద్రునాయక్ మాట్లాడుతూ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి నేతృత్వంలో ఇచ్చిన హామిలన్నింటని ఒక్కొక్కటిగా అమలు చేస్తూ వస్తున్నామన్నారు. అందులో భాగంగానే ప్రభుత్వం ఏర్పడిన 48గంటల నుండి పథకాల అమలుకు శ్రీకారం చుట్టామన్నారు. ఆడబిడ్డలకు తొలి ప్రాధాన్యత ఇస్తూ మహాలక్ష్మి పథకం ద్వారా మహిళలకు ఉచిత బస్సు సౌకర్యం కల్పించామన్నారు. ఈ పథకం ద్వారా మహిళలు ఇప్పటి వరకు 87.12కోట్ల ఉచిత ప్రయాణాలు చేశారని తద్వారా 2958కోట్ల రూపాయలు ఆదా చేయగలిగామని జిల్లాలో 55.6లక్షల మంది ఈ ఉచిత రవాణాను వినియోగించుకోగా దీని ద్వారా 2279.90లక్షలు లబ్ధి చేకూరిందన్నారు. రాజీవ్ ఆరోగ్యశ్రీ పథకం ద్వారా జిల్లాలో 10876మంది



పేదలు చికిత్స పొందగలిగారని ఇందుకు గాను 22కోట్ల 90లక్షల 374రూపాయలు ఖర్చు చేశామన్నారు. 500లకే వంటగ్యాస్ సిలెండర్ పంపిణి ద్వారా జిల్లాలో 1.16లక్షల మందికి లబ్ధి చేకూరిందని దీనికి గాను ప్రభుత్వం రూ.3.71కోట్ల సబ్సిడి అందజేసిందన్నారు. గృహజ్యోతి పథకం ద్వారా జిల్లాలో 99,927మందికి లబ్ధి చేకూరిందని ప్రతి నెలా రూ.3కోట్ల సబ్సిడి అందజేస్తున్నామన్నారు. ఇందిరమ్మ ఇళ్లలో భాగంగా ప్రతి నియోజకవర్గానికి కనీసం 3500 ఇళ్ల చొప్పున రాష్ట్రంలో 4,50,000 ఇళ్ల నిర్మానం లక్ష్యంగా పెట్టుకున్నామన్నారు. రైతు రుణమాఫిలో భాగంగా జిల్లాలో 59140మంది రైతుల ఖాతాల్లో రూ.516.91కోట్లు జమచేయడం జరిగిందన్నారు. రాష్ట్రంలో సన్నరకం వరి ధాన్యం సాగును ప్రొత్సహించేందుకు క్వింటాకు రూ.500బోనస్ చెల్లించడం జరిగిందన్నారు. పంటల భీమా పథకం వర్తింపచేయడానికి తెలంగాణ వ్యవసాయ- రైతు సంక్షేమ కమిషన్‌ను ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. తెలంగాణ విద్యావ్యవస్థను మెరుగుపరుచడానికి తెలంగాణ విద్యా కమిషన్‌ను ప్రభుత్వం ఏర్పాటు చేసిందన్నారు. అంగన్వాడిలను ప్రీప్రైమరి స్కూళ్లుగా మార్చబోతున్నామన్నారు. ఇటీవల కురిసిన భారీ వర్షాలకు జిల్లాలో ప్రాణనష్టం జరుగకుండా ముందస్తు చర్యలు చేపట్టిన జిల్లా యంత్రంగానికి అభినందనలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే భూక్య మురళినాయక్, జిల్లా అధనపు కలెక్టర్‌లు లేనిన్‌వత్సవ్‌టోప్పో, డేవిడ్, డియంహెచ్‌వో మురళిధర్, విద్యుత్‌శాక ఎస్.ఈ నరేష్, హార్టికల్చర్ మరియన్న, ఆర్డివో అలివేలు, జిల్లా సివిల్ సప్లై మేనేజర్ కృష్ణవేణి, మెప్మా డియంసి విజయ, ఆయా శాఖల జిల్లా అధికారులు, ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.

## జిల్లా పోలీస్ కార్యాలయంలో ప్రజాపాలన దినోత్సవం

*మహబూబాబాద్, సెప్టెంబర్17, ప్రభాతవార్త:*



రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న ప్రజాపాలన దినోత్సవంలో భాగంగా మంగళవారం జిల్లా పోలీస్ కార్యాలయంలో జిల్లా ఎస్పి సుధీర్‌రాంనాథ్‌కేకన్ పోలీస్ గౌరవ వందనం స్వీకరించి జాతీయ జెండాను ఆవిష్కరించారు. అనంతరం అధికారులకు, సిబ్బందికి ప్రజాపాలన దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో అధనపు ఎస్పి జోగుల చెన్నయ్య, అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

## కార్మిక హక్కుల సాధనకై పోరాడాలి

**-సంఘం జిల్లా అధ్యక్షుడు కొండ ఉప్పలయ్య**

*మరిపెడ, సెప్టెంబర్17, ప్రభాతవార్త:*

కార్మిక హక్కుల సాధనకై ప్రతి భవన నిర్మాణ కార్మికుడు ఉద్యమించాలని బిల్డింగ్ అండ్ అదర్ కన్స్‌ట్రక్షన్ యూనియన్ జిల్లా అధ్యక్షుడు కొండ ఉప్పలయ్య అన్నారు. మంగళవారం మండలంలోని చిల్లంచర్ల గ్రామంలో దూడపాక ఉపేందర్ అధ్యక్షతన జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ కార్మిక సంక్షేమాన్ని ప్రభుత్వాలు కార్పోరేట్ భీమా రంగాలకు తాకట్టు పెట్టేవిధంగా కుట్రలు చేస్తున్నాయని మండిపడ్డారు. కార్మికుల సంక్షేమం కోసం కేటాయించిన నిధులను పాలకవర్గాల విచ్చలవిడిగా దారిమళ్లిస్తున్నారని ఆరోపించారు. ఈ నేపథ్యంలో కార్మిక సంక్షేమ వెల్ఫేర్ బోర్డును కాపాడుకోవడానికి సెప్టెంబర్ 23న తలపెట్టిన కార్మిక కమిషనర్ కార్యాలయ ముట్టడికి ప్రతి కార్మికుడు కదిలి రావాలని పిలుపునిచ్చారు. ఈ సమావేశంలో ముత్తయ్య, రాములు, ఉపేందర్, చిరంజీవి, వెంకట్, రాములు, వెంకట్రాములు, సంఘం సభ్యులు పాల్గొన్నారు.



## ఎంపిడివో కార్యాలయంలో ప్రజాపాలన దినోత్సవం

*కురవి, సెప్టెంబర్17, ప్రభాతవార్త:*




ప్రజా పాలన దినోత్సవం సందర్భంగా మంగళవారం మండల కేంద్రంలోని ఎంపిడివో కార్యాలయంలో ఎంపిడివో వీరబాబు జెండా ఎగురవేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆపరేషన్ పోలో అనే నినాదంతో సర్దార్ వల్లభాయ్ పటేల్ నాయకత్వంలో భారతసైన్యం హైద్రాబాద్ సంస్థానంపై జాతీయ జెండా ఎగురవేసి హైద్రాబాద్ రాష్ట్రాన్ని భారతదేశంలో విలీనం చేశారని తెలిపారు. ఈ కార్యక్రమంలో అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

## బయ్యారంలో ఘనంగా ప్రజాపాలన దినోత్సవం

*బయ్యారం, సెప్టెంబర్17, ప్రభాతవార్త:*



తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న ప్రజాపాలన దినోత్సవం సందర్భంగా మంగళవారం మండలంలోని పలు ప్రభుత్వ కార్యాలయాల్లో జాతీయ జెండాను ఆవిష్కరించి వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ మేరకు తహాశీల్దారు కార్యాలయంలో తహాశీల్దారు విజయ, ఫారెస్ట్ రేంజ్ కార్యాలయంలో ఎఫ్ఆర్ఓ సువచ్చల రెడ్డి, పోలీస్ స్టేషన్‌లో సిఐ రవికుమార్, ఎంపిడివో కార్యాలయంలో ఇంచార్జ్ ఎంపిడివో దైవాదినం, సొసైటి కార్యాలయంలో పిఎసిఎస్ చైర్మన్ మూల మధుకర్‌రెడ్డి జాతీయ జెండాను ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో డైరెక్టర్లు వేల్పుల శ్రీనివాస్, ప్రభాకర్‌రెడ్డి, నాగమణి, రైతులు తదితరులు పాల్గొన్నారు.

## నారాయణ రాజేందర్‌కు మాతృవియోగం

*కురవి, సెప్టెంబర్17, ప్రభాతవార్త:*

కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షుడు నారాయణ రాజేందర్ మాతృమూర్తి, రిటైర్డ్ టీచర్ భాగ్యలక్ష్మి(80) మృతిచెందింది. ఈ విషయం తెలుసుకున్న ప్రభుత్వ విప్, డోర్నకల్ ఎమ్మెల్యే రామచంద్రునాయక్ మంగళవారం ఆమె భౌతికకాయానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. అనంతరం రాజేందర్‌కుమార్‌ను ఓదార్చి ధైర్యం చెప్పారు. ఎమ్మెల్యే వెంట జిల్లా డిసిసి అధ్యక్షుడు భరత్‌చందర్‌రెడ్డి, నాగేశ్వర్‌రావు, వీరభద్రంగౌడ్, బాలగాని శ్రీనివాస్‌గౌడ్, మోహన్‌రావు, వీరభద్రం, వీరన్న, ఆనందం, కాంగ్రెస్ నాయకులు తదితరులు ఉన్నారు.

## అన్నిదానాల్లోకెల్లా అన్నదానం మిన్న

**-ఎస్పై సతీష్**

*మరిపెడ, సెప్టెంబర్17, ప్రభాతవార్త:*



అన్ని దానాల్లోకెల్లా అన్నదానం మిన్న అని మరిపెడ ఎస్సై బోలగాని సతీష్‌కుమార్ అన్నారు. మంగళవారం మున్సిపాలిటి కేంద్రంలోని ఆర్ఎస్‌ప్లాజా గణేష్ ఉత్సవ కమిటీ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన మహా అన్నదాన కార్యక్రమాన్ని వారు ప్రారంభించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ ఆకలితో ఉన్నవారికి పట్టెడన్నం పెట్టడం వలన వారు ఎంతో తృప్తిపడుతారన్నారు. గణేష్ నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా అన్నదాన కార్యక్రమం చేపట్టడం శ్రేష్టకరం అన్నారు. వీరిని ఆదర్శంగా తీసుకొని మరెన్నో అన్నదాన కార్యక్రమాలు చేపట్టాలని ఆశాభావం వ్యక్తం చేశారు. ఈ అన్నదాన కార్యక్రమం ద్వారా 1500మందికి అన్నదానం చేయడం జరిగిందని, నేడు నిర్వహించే గణేష్ నిమజ్జనానికి భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని ఉత్సవ కమిటీ సభ్యులు కోరారు. ఈ కార్యక్రమంలో ఉత్సవకమిటీ సభ్యులు, భక్తులు పాల్గొన్నారు.

## డిసిసి కార్యాలయంలో ప్రజాపాలన దినోత్సవం

*మహబూబాబాద్, సెప్టెంబర్17, ప్రభాతవార్త:*



రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ఆదేశాల మేరకు మంగళవారం జిల్లాకేంద్రంలోని డిసిసి కార్యాలయంలో ప్రజాపాలన దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. జిల్లా డిసిసి అధ్యక్షుడు జెన్నారెడ్డి భరత్‌చందర్‌రెడ్డి జెండాను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో ఎమ్మెల్యే భూక్య మురళినాయక్ మాట్లాడుతూ తెలంగాణకు విముక్తి కలిగిన రోజును ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ప్రజాపాలన దినోత్సవంగా ప్రకటించడం సంతోషకరం అన్నారు. ఎందరో ఉద్యమకారులు తమ ప్రాణాలు ఎదురొడ్డి నిజాం రాజును ఎదురించి సాగించిన పోరాటాల ఫలితంతో పాటు, సర్దార్ వల్లభాయ్ పటేల్ చొరవతో తెలంగాణకు విముక్తి లభించిందన్నారు. ఈ కార్యక్రమంలో పట్టణ పార్టీ అధ్యక్షుడు ఘనపురం అంజయ్య, టిపిసిసి రాష్ట్ర కోఆర్డినేటర్ గుగులోతు వెంకట్‌నాయక్, ఎం.డి హరుణ్, ఖలీల్, మాజీ ప్రజాప్రతినిధులు, జిల్లా కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## టిఎన్‌జివోస్ కార్యాలయంలో ప్రజాపాలన దినోత్సవం

*మహబూబాబాద్ నెహ్రూసెంటర్, సెప్టెంబర్17, ప్రభాతవార్త:*

రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న ప్రజాపాలన దినోత్సవం సందర్భంగా మంగళవారం జిల్లా టిఎన్‌జివోస్ భవన్‌లో టిఎన్‌జివోస్ జిల్లా అధ్యక్షుడు వడ్డెబోయిన శ్రీనివాస్ జెండాను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సెప్టెంబర్ 17 ను ప్రజాపాలన దినోత్సవంగా అధికారికంగా జరుపుకోవడం శుభపరిణామం అన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర ఎగ్జిక్యూటివ్ సభ్యులు పమ్మి నాగబ్రహ్మాచారి, జిల్లా కోశాధికారి మైస రోహిత్‌కుమార్, జాయింట్ సెక్రటరీ సురేష్, సుభద్ర, రాజేశ్వరి, డిప్యూటి తహాశీల్దారు నాగరాజు తదితరులు పాల్గొన్నారు.



# ఘనంగా ప్రజా పాలన దినోత్సవం







*నెల్లికుదురు, సెప్టెంబర్ 17, ప్రభాతవార్త*

తెలంగాణ ప్రాంతానికి నిరంకుశ పాలన నుండి విముక్తి లభించిన 1948 సెప్టెంబర్ 17న రాచరిక పాలన ముగిసి భారత సమాఖ్యలో బాగమై ప్రజాస్వామిక యుగంలోకి ప్రవేశించిన సందర్భాన్ని పురస్కరించుకుని రాష్ట్ర వ్యాప్తంగా ప్రజాపాలన దినోత్సవనం ప్రభుత్వం నిర్వహిస్తున్న నేపద్యంలో మంగళవారం ప్రభుత్వ కార్యాలయాల్లో జాతీయ జెండాను ఆవిష్కరించారు. కాగ మండల కేంద్రంలోని తహాశీల్దార్ కార్యాలయంలో తమశీల్దార్ కోడిచింతల రాజు, ఎంపిడిఓ కార్యాలయంలో ఎంపిడిఓ బాలరాజ్, పోలీస్ స్టేషన్లో ఎస్సై చిర్ర రమేష్‌బాబు, నెల్లికుదురు గ్రామపంచాయతీ కార్యాలయంలో గ్రామ ప్రత్యేక అధికారి పద్మలతోపాటు మండలంలోని వివిద ప్రభుత్వ శాఖల్లో అయా శాఖల అధికారులు జాతీయ జెండాను ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో డిటి తరంగిణి, అర్ఐ పాష, నెల్లికుదురు జిపి కార్యదర్శి రాజేష్, నెల్లికుదురు మాజీ ఉప సర్పంచ్ గుండ్లపల్లి యాకయ్య, సలుగు హాన్మంతు, కుమ్మరికుంట్ల మౌనేందర్, పిఏసిఎస్ డెరెక్టర్ సలుగు శ్రీనువాస్, పంచాయతీ సిబ్బంది నల్లబెల్లి రవి, సూధగాని రమేష్, మయ్య రాము, అంగన్‌వాడీ టీచర్లలతో పాటు పలువురు పాల్గొన్నారు.

**దంతాలపల్లి** : మండలంలోని వివిద ప్రభుత్వ కార్యాలయాల్లో జాతీయ జెండాను ఆవిష్కరించారు. కాగ మండల కేంద్రంలోని రైతు వేధిక భవనంలో మండల వ్యవసాయ అధికారి పి వాహిని జాతీయ జెండాను ఆవష్కరించారు. ఈ కార్యక్రమంలో ఏఈఓ దీక్షిత్ కుమార్, శిరిష, రైతులు తదితరులు పాల్గొన్నారు.

**నర్సింహులపేట** : సెప్టెంబర్ 17 ప్రజాపాలన దినోత్సవంను పురష్కరించుకుని ఘనంగా జాతీయ జెండాను ఆవిష్కరించారు. కాగ తహాశీల్దార్ కార్యాలయంలో డిటి ఆకుల రాజు, రైతు వేధికలో ఎంఏఓ బాస్కర్, పాఠశాలలో ఎచ్ఎం రూపారాణి, జిపిలో పంచాయతీ కార్యదర్శి లక్ష్మికాంత్ జాతీయ జెండాను ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ దార్ల రాంమ్మూర్తి, పిఏసిఎస్ డైరెక్టర్ కొట్టం మహేందర్ రెడ్డి, గుజ్జునూరి బాబురావు, ఎండి ఖాన్‌లతో పాటు పలువురు పాల్గొన్నారు.




## వికలాంగులకు ఉచిత బస్‌పాస్ మేళా

*ఇనుగుర్తి, సెప్టెంబర్ 17, ప్రభాతవార్త*



మండలంలో చిన్ననాగారం గ్రామంలో తొర్రూరు బస్‌డిపో ఆధ్వర్యంలో వికలాంగులకు ఉచిత బస్‌పాస్ మేళాను నిర్వహించినట్లు అర్టీసి అధికారి శంకరయ్య తెలిపారు. మంగళవారం విలేకరులతో మాట్లాడుతూ.... చిన్ననాగారం గ్రామంలో బస్‌పాస్ మేళాను నిర్వహించగా అర్హులైన సుమారు 22మందికి బస్సు పాసులను జారీ చేసిశామన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ గాయపు జయపాల్‌రెడ్డి, పోలోజు సుధాకర్, బైరు శ్రీనివాస్, కొయ్యేడి యాకాంతం, తుమ్మనపల్లి సతీష్, గుండ్ల నర్సయ్య, బింగి శరత్‌బాబు తదితరులు పాల్గొన్నారు.

## మహిళలు అన్ని రంగాల్లో రాణించాలి

### -ఉమెన్ డెవలప్ ప్రొగ్రాం మేనేజర్ లతాప్రతాప్

*మరిపెడ, సెప్టెంబర్17, ప్రభాతవార్త:*




మహిళలు అన్ని రంగాల్లో రాణించాలని ఉమెన్ డెవలప్ ప్రొగ్రాం మేనేజర్ లతా ప్రతాప్ అన్నారు. మంగళవారం మరిపెడ మున్సిపాలిటి కేంద్రంలోని బాలవికాస కార్యాలయంలో ఏర్పాటు చేసిన మహిళా వికాస సంఘం వార్షిక మహాసభలో వారు పాల్గొని మాట్లాడుతూ మహిళలు గ్రూప్ లీడర్లుగా ఉంటూ అనేక రంగాల్లో ముందంజలో ఉండాలన్నారు. నాయకత్వం మంచి నాయకున్ని చేసే లక్షణాల సముదాయంతో మహిళలు అన్ని రంగాల్లో రాణిస్తూ ముందుకు సాగాలన్నారు. ఈ కార్యక్రమంలో ఉమెన్ కోఆర్డినేటర్లు గోపు జ్యోతి, సుజాత, అమూల్య, మండల కోఆర్డినేటర్ గంధసిరి ఉపేంద్ర, సహా కోఆర్డినేటర్లు జుజ్జురి ఉపేంద్ర, డొనెకెన ఉపేంద్ర తదితరులు పాల్గొన్నారు.

## చేపల వేటకు వెళ్లి మృత్యువడిలోకి

*కురవి, సెప్టెంబర్17, ప్రభాతవార్త:*



మండలంలోని రాజోలు గ్రామానికి చెందిన ఎల్లబోయిన ఉపేందర్(34) మంగళవారం దామెర చెరువులో చేపలు పట్టడానికి వెళ్లగా ప్రమాదవశాత్తు వల కాళ్లకు చుట్టుకోవడంతో నీళ్లలో మునిగిపోవడంతో గమనించిన తోటి మత్స్యకారులు గమనించి రక్షించే ప్రయత్నం చేయగా అప్పటికే మృత్యావాతపడ్డాడు. అతని భార్య పద్మ పిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై తెలిపారు. అతనికి ఇద్దరు కుమారులు ఉన్నారు.

## చిన్నగూడూరులో ఘనంగా ప్రజాపాలన దినోత్సవం

*చిన్నగూడూరు, సెప్టెంబర్17, ప్రభాతవార్త:*



రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న ప్రజాపాలన కార్యక్రమంలో భాగంగా మండలకేంద్రంతో పాటు మండలంలోని అన్ని గ్రామాల ప్రభుత్వ కార్యాలయాల్లో జాతీయ జెండాను ఆవిష్కరించి వేడుకలను ఘనంగా నిర్వహించుకున్నారు. ఈ కార్యాలయల్లో నిర్వహించిన వేడుకల్లో అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

## ఘనంగా విశ్వకర్మ భగవాన్ జయంతి

*చిన్నగూడూరు, సెప్టెంబర్17, ప్రభాతవార్త:*



మండలకేంద్రంలోని స్థానిక విశ్వబ్రహ్మణ బజార్‌లో మంగళవారం విశ్వకర్మ భగవాన్ జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించుకున్నారు. ఈ సందర్భంగా సంఘం నాయకులు మాట్లాడుతూ ప్రపంచంలోనే మొదటి అష్ట కళాకారునిగా విశ్వకర్మను పరిగణిస్తారని అన్నారు. ఈ రోజున యంత్రాలు, పనిముట్లను ప్రత్యేకంగా పూజిస్తామన్నారు. ఎర్రోజు వెంకటేశ్వర్లు, జుజ్జూరి వెంకటాచారి, చిన్న చంద్రయ్య, వీరనారాయణ, చెన్నయ్య, రవిప్రకాష్, నరేష్ తదితరులు పాల్గొన్నారు.

## సిఎంపై అనుచిత వ్యాఖ్యలకు

### కౌశిక్ రెడ్డి శవయాత్ర చేసిన కాంగ్రెస్ నేతలు

*భీమదేవరపల్లి, సెప్టెంబర్ 17, ప్రభాతవార్త :*

ముల్కనూర్‌లో టిఆర్ఎస్ ఎమ్మెల్యే కౌశిక్ రెడ్డి దిష్టిబొమ్మతో శవ యాత్రను కాంగ్రెసు నేతలు నిర్వహించారు. మంగళవారం రోజున కాంగ్రెస్ కార్యకర్తలు హుజురాబాద్ టిఆర్ఎస్ ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డి దిష్టిబొమ్మను ముల్కనూరు పెట్రోల్ పంప్ నుండి బస్టాండ్‌లోని అంబేద్కర్ సర్కిల్ వద్దకు డప్పు చప్పులతో శవయాత్ర చేపట్టి దిష్టిబొమ్మను దగ్ధం చేసిన అనంతరం మండల కాంగ్రెస్ పార్టీ మాజీ అధ్యక్షులు ఊస కోయిల ప్రకాష్ మాట్లాడుతూ టిఆర్ఎస్ ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డి, సిఎం రేవంత్ రెడ్డిపై అనుచిత వ్యాఖ్యలు చేయడం అహంకారానికి నిదర్శనం అని అగ్రహం వ్యక్తం చేశారు. పార్టీ ఫిర్యాదు చేసిన ఎమ్మెల్యేలకు చీరలు గాజులు పంపిస్తామని రెచ్చగొట్టిన కౌశిక్ రెడ్డి గతంలో కాంగ్రెస్ పార్టీ వీడి బిఆర్ఎస్ పార్టీలోకి చేరినప్పుడు చీరలు గాజులు గుర్తుకు రాలేదా అని ఎద్దేవా చేశారు. ఈ కార్యక్రమంలో మహిళా కాంగ్రెస్ నాయకురాలు చిదురాల స్వరూప, మాజీ కాంగ్రెస్ యూత్ అసెంబ్లీ అధ్యక్షులు గజ్జల రమేష్, ఒద్దుల సంపత్, తాల్లపల్లి కిరణ్, షడ్రిక్ జక్కుల, అనిల్, కవ్వంపల్లి స్వర్ణలత, గాదపాక శారద, విజయరెడ్డి తదితర కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు పాల్గొన్నారు.



## హస్తకళ రూపశిల్పి శ్రీ విశ్వకర్మ భగవాన్

*నర్సింహులపేట, సెప్టెంబర్ 17, ప్రభాతవార్త*



సమస్త హస్తకళ రూపశిల్పి శ్రీ విశ్వకర్మ భగవాన్ అని విశ్వబ్రాహ్మణ సంఘం మండల గౌర అధ్యక్షులు దాసరోజు దక్షిణమూర్తి అన్నారు. మంగళవారం విశ్వకర్మ జయంతి సందర్భంగా మండల కేంద్రంలో జెండాను ఆవిష్కరించి, విశ్వకర్మ చిత్రపటానికి పూలమాలలు వేసి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... శ్రీ విశ్వకర్మ భగవాన్ సమస్త హస్తకళ రూపశిల్పిగా సువర్ణ, ఆభరణాలు పనిముట్లకు ఆదిదేవుడని కొనియాడారు. ఈ కార్యక్రమంలో మండల ఉపాధ్యక్షులు దాసరోజు రమాచారి, ప్రధాన కార్యదర్శి నాగేశ్వర చారీ. బ్రహ్మం, వెంకటేశ్వర్లు, శ్రీనివాస్, రవి, రాజు, నాగన్న తదితరులు పాల్గొన్నారు.

## విద్యుత్ పనులకు పునరుద్దరణ చర్యలు

*నర్సింహులపేట, సెప్టెంబర్ 17, ప్రభాతవార్త*

ఇటీవల కురిసన వర్షాలకు విరిగిన విద్యుత్ స్దంబాలు, ట్రాన్సు ఫార్మర్ల పునరుద్దరణకు వేగవంతంగా చర్యలు తీసుకుంటున్నట్లు జిల్లా విద్యుత్ అధికారి ఎస్ఈ నరేష్, డిఈ మదుసూదన్ అన్నారు. మంగళవారం మండలంలోని జయపురం, కౌంసల్యదేవిపల్లి, రామన్నగూడెం, ఆకేరువాగు పరివాహాక ప్రాంతాల్లోని గ్రామాల పరిధిలో పర్యటించి పరిశీలించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ...ఇటీవల కురిసిన బారీ వర్షాలకు జిల్లాలోని నెల్లికుదురు, నర్సింహులపేట, మరిపెడ, చిన్నగూడురు, బయ్యారం, గార్ల, కొత్తగూడెం మండలాల పరిధిలో 83గ్రామాల్లో విద్యుత్ శాఖకు 2120 విద్యుత్ స్ధంబాలు, 313 విద్యుత్ ట్రాన్సుఫార్మర్లు వరద తాకిడికి ద్వంసమైన నేనద్యంలో రూ. 5కోట్ల వరకు నష్టం వాటిల్లినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల విద్యుత్ ఏఈ పాండు నాయక్, లైన్‌మెన్ మంగిలాల్ తదితరులు పాల్గొన్నారు.



# ఉప్పరపల్లి చెరువును పట్టించుకోరా

### తెగిన కట్టకు మరమ్మతులు లేవు
### వృధాగా పోతున్న చెరువు నీరు
### ఎమ్మెల్యే చెప్పిన జరగని పనులు



కేసముద్రం, సెప్టెంబర్ 17, ప్రభాతవార్త

ఇటీవల కురిసిన భారీ వర్షాలకు మత్తడి వద్ద గండి పడి తెగిపోయిన ఉప్పరపల్లి చెరువు కట్ట మరమ్మతుల గురించి ఈరోజు వరకు పట్టించుకున్న నాథుడు లేడు. దేవుడు వరమిచ్చినా పూజారి వరమివ్వని చందంగా చెరువు కట్ట మరమ్మతుల పనులు వెంటనే చేపట్టాలని ఎమ్మెల్యే మురళీనాయక్ ఆదేశించినప్పటికీ సంబంధిత ఇంజనీరింగ్ అధికారులు ఆ దిశగా పనులు చేపట్టడంలో జాప్యం చేస్తు విధి నిర్వహణలో తమ నిర్లక్ష్యాన్ని ప్రదర్శిస్తున్నారు. దీంతో చెరువు ఆయకట్టు రైతులు అసహనానికి గురవుతున్నారు. చెరువుకట్ట తెగిపోవడం వల్ల చెరువులోని నీరు వృధాగా పోతుండడంతో రైతులు ఆవేదన చెందుతున్నారు. దీనిని నిలువరించేందుకు చెరువు సొసైటీ ఆధ్వర్యంలో తాత్కాలికంగా పనులు చేపట్టినప్పటికీ సఫలీకృతులు కాలేకపోయారు. దీంతో రైతులకు నిరాశే మిగిలింది. ఎమ్మెల్యే స్వయంగా ఆదేశించినా పనులు జరగని పరిస్థితిలో తమ బాధను ఎవరికి చెప్పుకోవాలో తెలియక ఆందోళన చెందుతున్నారు. విధి నిర్వహణలో నిర్లక్ష్యం ప్రదర్శిస్తే చర్యలు తప్పవని ఎమ్మెల్యే గట్టిగా చెప్పి వారం రోజులు దాటిపోయినా సంబంధితశాఖ అధికారులు మరమ్మతుల పనులు చేపట్టకపోవడం విచారకరమని ఉప్పరపల్లి గ్రామస్తుల ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. ఇప్పటికైనా చెరువుకట్టకు మరమ్మతుల పనులు వెంటనే చేపట్టి రైతులు నష్టపోకుండా చూడాలని గ్రామానికి చెందిన ఆవుల ఐలయ్య, సుదగాని కృష్ణమూర్తి, విజేందర్, పబ్బతి కరుణాకర్, రవీందర్, ఎల్లబోయిన భద్రయ్య, సంతోష్, బండారు విజయ్‌లు డిమాండ్ చేసారు.




## ముమ్మాటికీ అది విద్రోహ దినమే

కేసముద్రం, సెప్టెంబర్ 17, ప్రభాతవార్త



సెప్టెంబర్ 17 తెలంగాణకు ముమ్మాటికి విద్రోహ దినమేనని సిపిఐఎంఎల్ న్యూడెమోక్రసీ జిల్లా నాయకుడు శివారపు శ్రీధర్ అన్నారు. ఈమేరకు కేసముద్రంలో మంగళవారం ఆ పార్టీ ఆధ్వర్యంలో నిరసన తెలిపారు. ఈ సందర్భంగా జరిగిన సభలో శ్రీధర్ మాట్లాడుతూ రాష్ట్రంలో పాలక పార్టీలు తలోకమాటగా మాట్లాడుతూ తెలంగాణ విలీనమని, విమోచనమని ప్రజలకు జరిగిన అన్యాయాన్ని గొప్పగా చిత్రీకరిస్తూ చూపిస్తున్న విధానాలకు వ్యతిరేకంగా ఈ వ్యవహారాన్ని ప్రజలకు తెలియజేప్పేందుకే తమ పార్టీ ఆధ్వర్యంలో నిరసన కార్యక్రమాలు చేపట్టినట్లు తెలిపారు. నిజాం నిరంకుశత్వానికి, ఫ్యూడల్ దోపిడికి వ్యతిరేకంగా తెలంగాణ సాయుధ రైతాంగ పోరాటాలు కొనసాగాయని, ఈ పోరాటాల్లో 3వేల మంది కమ్యూనిస్టులు అమరులయ్యారన్నారు. లక్షలాదిమంది ప్రజలపై పటేల్ సైన్యం జరిపిన మారణకాండను కీర్తించే బూర్జువా భూస్వామ్య వర్గాల ద్రోహాన్ని విలీన దినం, విమోచన దినంగా మార్చారన్నారు. అన్నిరకాల అసమానతలకు వ్యతిరేకంగా నూతన ప్రజాస్వామ్య విప్లవం రాజ్యాధికారం సాధించుకోవాల్సిన అవసరం ఉందన్నారు. ఈ కార్యక్రమంలో బట్టు నాగేశ్వర్‌రావు, ఎండి మదార్, ఎడ్ల మల్లయ్య, ఇప్టూ నాయకులు బొమ్మగాని వెంకన్న, బట్టమేకల రాజు, పానుగంటి సుధాకర్, ప్రశాంత్ పాల్గొన్నారు.

## పనులను పరిశీలించిన ఫ్లయింగ్‌స్క్వాడ్ డిఎఫ్ఓ

గూడూరు, సెప్టెంబర్ 17, ప్రభాతవార్త



గూడూరు రేంజిలోని మట్టెవాడ తూర్పు బీట్ పరిధిలో చేపట్టిన నిర్మాణ పనులను భద్రాద్రి సర్కిల్ ఫ్లయింగ్ స్క్వాడ్ డిఎఫ్ఓ కృష్ణమాచారి పరిశీలించారు. బీట్ పరిధిలో పలు చోట్ల వన్యప్రాణి సంరక్షణలో భాగంగా అటవీశాఖ నిధులు వెచ్చించి నిర్మించిన నీటి కుంటలు, చెక్‌డ్యాంలను ఆయన పరిశీలించారు. రికార్డుల ప్రకారం చేసిన పనులను తనిఖీ చేసారు. బీట్ పరిధిలో ఉన్న అడవి విస్తీర్ణాన్ని కూడా డిఎఫ్ఓ పరిశీలించారు. ఈ కార్యక్రమంలో ఫ్లయింగ్ స్క్వాడ్ ఎఫ్ఆర్వో మధుసూదన్, డిఆర్వో శ్రీనివాస్‌రెడ్డి, గూడూరు ఎఫ్ఆర్వో సురేష్, ఎఫ్ఎస్ఓలు, ఎఫ్బిఓలు పాల్గొన్నారు.

## గంగారంలో విశ్వకర్మ జయంతి

గంగారం, సెప్టెంబర్ 17, ప్రభాతవార్త



గంగారంలో మంగళవారం అక్కడి విశ్వబ్రాహ్మణ సంఘం ఆధ్వర్యంలో విశ్వకర్మ జయంతి వేడుకలు నిర్వహించారు. ఈ సందర్భంగా సంఘం మండల అధ్యక్షుడు కాసుల కృష్ణమాచార్యులు విశ్వకర్మ జయంతి వేడుకల జెండాను ఆవిష్కరించారు. కార్యక్రమంలో సంఘం ప్రతినిధులు మంతోజు ప్రకాష్, నాగేంద్రచారి, రఘు, చారి, సత్యనారాయణ, సారయ్య, రాజేంద్రచారి, ఉమ్మడి మండల పురోహితులు పాల్గొన్నారు.

## గూడూరులో ప్రజాపాలన దినోత్సవం స్వచ్ఛతా హి సేవ ప్రారంభం

గూడూరు, సెప్టెంబర్ 17, ప్రభాతవార్త



ప్రభుత్వ మార్గదర్శకాల మేరకు గూడూరు మండలంలో మంగళవారం ప్రజాపాలన దినోత్సవాన్ని జరుపుకున్నారు. ఈమేరకు ప్రభుత్వ కార్యాలయాలు, విద్యా సంస్థల్లో జాతీయ జెండాలను ఎగురవేసారు. స్వచ్ఛ స్వభావం-స్వచ్ఛ సంస్కారం నినాదంతో 15 రోజుల పాటు నిర్వహించనున్న స్వచ్ఛతా హి సేవ కార్యక్రమాలను కూడా మండలంలో మంగళవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా గూడూరు తహసిల్ కార్యాలయంలో ఇంచార్జి తహసిల్దార్ కోమల, మండల పరిషత్ కార్యాలయంలో ఎంపిడిఓ వీరస్వామి, స్థానిక గ్రామపంచాయతి కార్యాలయంలో కార్యదర్శి భీమానాయక్, వ్యవసాయ కార్యాలయంలో ఎఓ మాలిక్, పిఆర్ ఇంజనీరింగ్ కార్యాలయంలో డిఇ రాంబాబు, ట్రెజరీ కార్యాలయంలో ఎస్టీఓ మహ్మద్ రఫీ, బాలుర హైస్కూల్‌లో హెచ్ఎం సదాశివ జాతీయజెండాలను ఎగురవేసారు. అన్ని గ్రామపంచాయతీల్లో ప్రత్యేకాధికారులు జాతీయ జెండాను ఎగురవేసిన అనంతరం స్వచ్ఛతా హి సేవ కార్యక్రమంలో భాగంగా మొక్కలు నాటారు. ర్యాలీలు నిర్వహించి ప్రతిజ్ఞలు చేసారు. ఈ వేడుకల్లో అధికారులు, ఉద్యోగులతో పాటు మాజీ ప్రజాప్రతినిధులు, రాజకీయ పార్టీల నాయకులు పాల్గొన్నారు.

## లడ్డు వేలం సొమ్ము వరద బాధితులకు కోదండరామాలయ కమిటీ ఔదార్యం

గంగారం, సెప్టెంబర్ 17, ప్రభాతవార్త

మానవ సేవే మాధవ సేవ అన్న నానుడికి వారు న్యాయం చేసారు. గణపతి లడ్డూ అమ్మకం ద్వారా వచ్చిన మొత్తాన్ని దేవుడి కార్యక్రమాల కొరకు కాకుండా ఇటీవల కురిసిన భారీ వర్షాలకు ఇళ్లు కోల్పోయిన పేదలకు సాయంగా అందించారు. కుటుంబ యజమానిని కోల్పోయిన ఓ నిరుపేద కుటుంబాన్ని ఆదుకున్నారు. గంగారం మండలంలోని కోమట్లగూడెం కోదండరామాలయ కమిటీ ఆధ్వర్యంలో చేపట్టిన ఈ సామాజిక కార్యక్రమం పలువురి అభినందనలను అందుకుంటోంది. కోదండరామాలయ కమిటీ ఆధ్వర్యంలో ఈనెల 7 నుండి గణపతి నవరాత్రి ఉత్సవాలు కూడా నిర్వహిస్తున్నారు. ఆఖరిరోజైన సోమవారం గణపతి వద్ద పూజలు చేసిన లడ్డూ ప్రసాదాన్ని లక్కీ డ్రా సిస్టం ద్వారా అందించేందుకు నిర్ణయించగా 300 మంది భక్తులు ఇందుకు పోటీ పడ్డారు. దీంతో లడ్డూ ప్రసాదానికి రూ.30వేల ఆదాయం సమకూరింది. లక్కీడ్రాలో అదే గ్రామానికి చెందిన తాళ్ల రంజిత్ లడ్డూ ప్రసాదాన్ని దక్కించుకోగా ఎస్ఐ రవికుమార్ ఆయనను ఘనంగా సన్మానించి లడ్డూ అందజేసారు. కాగా లడ్డు ప్రసాదం ద్వారా సమకూరిన మొత్తంలో వర్షాలకు ఇళ్లు కోల్పోయిన కాసుల సారయ్యకు రూ.10వేలు, భిక్షం, బాలక్కలకు చెరో రూ.5వేల చొప్పున అందజేసారు. ఇటీవల అనారోగ్యంతో మృతి చెందిన కొత్తగూడ మండలం గాంధీనగర్‌కు చెందిన నిరుపేద మల్లెల విజయ్‌కుమార్ కుటుంబ సభ్యులకు రూ.10వేలు సాయంగా అందించారు. పేదలకు అండగా నిలుస్తున్న కోదండరామాలయ కమిటీని మండలవాసులు అభినందించారు. ఈ కార్యక్రమంలో ఆలయ చైర్మన్ సైప సురేష్, వైస్‌చైర్మన్ ప్రతాపని శ్రీకాంత్, పూజారి శివ తివారి, సునారి వెంకన్న, కాంగ్రెస్‌పార్టీ మండల అధ్యక్షుడు జాడి వెంకటేశ్వర్లు, సైప రవి, రాంచదర్, గొగ్గెల్ల లక్ష్మయ్య, పల్లె సురేష్, దుర్గం వెంకన్న, సమ్మయ్య, వేణు, సంతోష్, గిరిగాని రవి, పవన్ కల్యాణ్ తదితరులు పాల్గొన్నారు.

## రెండవరోజు కూడా కొనసాగిన నిమజ్జన వేడుక

గూడూరు, సెప్టెంబర్ 17, ప్రభాతవార్త

మండలంలోని వినాయక నిమజ్జన వేడుకల ఘట్టం రెండవ రోజు కూడా కొనసాగింది. నవరాత్రి ఉత్సవాల ముగింపు సందర్భంగా ఈనెల 16న నిమజ్జనోత్సవాలు ప్రారంభం కాగా మంగళవారం తెల్లవారుజాము వరకు ఈ వేడుకలు కొనసాగాయి. మండలంలోని 41 గ్రామపంచాయతీల పరిధిలోని గ్రామాలు, ఆవాసప్రాంతల్లో అధికారిక లెక్కల ప్రకారం 143 మండపాలు ఏర్పాటు చేసి నవరాత్రి ఉత్సవాలు నిర్వహించారు. మొదటి రోజు నిమజ్జనోత్సవంలో ఒక్క గూడూరు శివారులోని పాకాలవాగులోనే 64 విగ్రహాలను నిమజ్జనం చేసారు. ఇంకా గ్రామాల వారిగా ఆయా గ్రామాల శివారుల్లోని చెరువులు, సమీప వాగుల్లో కూడా విగ్రహాల నిమజ్జన ప్రక్రియ కొనసాగింది. మొత్తానికి మొదటిరోజు వంద విగ్రహాలకు పైనే నిమజ్జనం జరిగి ఉంటుందని అంచనా. సోమవారం రాత్రి నిర్వహించిన నిమజ్జన ఊరేగింపులో లక్ష్మీనారాయణస్వామి ఆలయానికి చెందిన విగ్రహ రథ అలంకరణ పట్టణవాసులను ఎంతగానో ఆకట్టుకుంది. ఇదిలా ఉండగా గూడూరులోని శివాలయంలో ప్రతిష్టించిన వినాయక విగ్రహంతో పాటు నాలుగైదు చోట్ల పెట్టిన విగ్రహాలను సోమవారం రోజు నిమజ్జనం చేయలేదు. అందులో కొన్ని విగ్రహాలను మంగళవారం రాత్రి అంగరంగ వైభవంగా పట్టణ వీధుల్లో ఊరేగించి పాకాల వాగులో నిమజ్జనం చేసారు.



# ఆదివాసి గూడెంలో కంటైనర్ పాఠశాల ఏర్పాటు

**గిరిజన గ్రామల్లో విద్యార్థులకు నాణ్యమైన విద్యను అందిస్తాం.**

**రాష్ట్ర పంచాయతిరాజ్,గ్రామీణ అభివృద్ధి,స్త్రీ,శిశు సంక్షేమశాఖమంత్రి సితక్క**

**ప్రభాతవార్త కన్నాయిగూడెం**

కన్నాయిగూడెం మండలంలోని కంతనపల్లి గ్రామపంచాయతి పరిధిలో గల బంగారుపల్లి గ్రామంలో మహబుబాబాద్ పార్లమెంటు సభ్యులు పోరిక బలరాంనాయక్,.రాష్ట్ర పంచాయతిరాజ్, గ్రామిణ అభివృద్ధి,స్త్రీ,శిశు సంక్షేమశాఖమంత్రి సితక్క కలిసి కంటైనర్ పాఠశాలను ఎర్పాటుచేనారు.ఈ సందర్భంగా మంత్రి సితక్క మాట్లాడుతూ అటవి గిరిజన గ్రామల్లో ప్రభుత్వ పాఠశాలలను ఏర్పాటు చేయడానికి కేంద్ర అటవీశాఖ నిబంధనలు ఉండటంతో ప్రభుత్వపాఠశాలల భవనాలను ప్రభుత్వం ఏర్పాటు చేయలేక పోతుందని అన్నారు.జిల్లా కలేక్టర్ దివాకర అలోచనతో కంటైనర్ పాఠశాల పదమూడు లక్షల యాబైవేల రుపాయలతో నిర్మించామని అన్నారు.అలాగే మండలంలో మరో మూడు కంటైనర్‌పాఠశాలలను ఏర్పాటు చేస్తామని అన్నారు. బిఅర్‌యస్ ప్రభుత్వం పదిసంవత్స రాల కాలంలో విద్యా వ్యవస్థను నాశనం చేసిందని అన్నారు.రాష్ట్రంలో వందలాధి పాఠశాలలు మూతపడ్డయాని అవేదన వ్యక్తం చేసారు.ఎన్నికల హామిలమేరకు కాంగ్రేస్ ప్రభుత్వం ప్రవేశపెట్టిన పథకాలే కాకుండా ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి నూతన పథకాలు ప్రవేశపెట్టి అర్హులైనా అబ్ధిదారులకు పథకాలు అందేలా చర్యలు తీసుకుంటున్నారని వివరించారు. అలాగే మంత్రి సితక్క కంతనపల్లి ప్రజల సమస్యలను అడిగి తెలుసుకున్నారు. అర్హులైనా జర్నలిస్టులకు ఇంటి స్థలలు కెటాయిస్తామని హమి ఇచ్చారు.ఈ కార్యక్రమంలో వరంగల్, నల్గొండ. ఖమ్మం టీచర్స్ శాసన మండలి సభ్యులు నర్సి రేడ్డి, ఓఎస్‌డి మహేష్‌బాబా సాహేబ్‌గేతే, ఏఎస్పి శివం ఉపాధ్యాయ ఆర్డిఓ సత్యపాల్‌రెడ్డి, పంచాయతిరాజ్ ఇఇ అజయ్‌కుమార్,డిఇఓ పాణిని, మండల ప్రత్యేక అధికారి, వెంకటనారాయణ, తహసిల్దార్ సలీమ్, ఎంపిడిఓ వనిత, అధికారులు, ప్రజాప్రతినిధులు పాల్గోన్నారు.





# తెలంగాణ రైతాంగ సాయుధ పోరాట స్పూర్తితో

**ప్రజా ఉద్యమాలు నిర్వహించాలి**

**సిపిఐ రాష్ట్ర కార్యదర్శి తమ్మినేని వీరభద్రం**



**హన్మకొండజిల్లాబ్యూరో- ప్రభాతవార్త:**

హనుమకొండలోని గిరిజన భవన్‌లో సిపిఎం జిల్లా కార్యదర్శి బొట్ల చక్రపాణి అధ్యక్షతన జరిగిన తెలంగాణ రైతాంగ సాయుధ పోరాట వార్షికోత్స వ సభ ముఖ్య అతిథిగా సిపిఐ రాష్ట్ర కార్యదర్శి తమ్మినేని వీరభద్రం మాట్లాడుతూ నైజాం రాచరిక ప్రబుత్వం రద్వు కావాలి, దున్నేవానికి భూమి ఇవ్వాలి, రైతాంగానికి భూమి హక్కులు ఇవ్వాలి, వెట్టిచాకిరి రద్దు కావాలి, మాతృభాషలోనే విద్యాభోధన జరగాలనే ప్రధాన డిమాండ్లతో ఈ పోరాటం జరిగింది. ఈ పోరాట ఫలితంగా 10లక్షల ఎకరాల భూమి పంచబడింది. 3వేల గ్రామాలలో ప్రజా రాజ్యం ఏర్పడింది. భూమి శిస్తులు రద్దు చేయబడినాయి. వెట్టి చాకిరి రద్దయింది. అప్పటి వరకు నిర్భందంగా అమలు జరిగిన ఉర్దు బాషలో విద్యాబోధన రద్దు చేయబడి తెలుగు సంస్కృ పునరుద్దరించబడింది. అక్రమంగా రాసుకున్న అప్పుల పత్రాలు రద్దయ్యాయి. ఇంకా అనేక ఘన విజయాలు సాధించిన చరిత్ర ఎర్ర జెండా నాయకత్వాన జరిగిన తెలంగాణ పోరాటం అని, ఆ పోరాటాన్ని స్పూర్తిగా తీసుకొని పార్టీ శ్రేణులు ప్రజా ఉద్యమాలు చేపట్టాలని తమ్మినేని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు సారంపెల్లి వాసుదేవరెడ్డి, ఎం.చుక్కయ్య, జిల్లా కమిటీ సభ్యులు రాగుల రమేషన, గొడుగు వెంకట్, తిరుపతి, జీ.రాములు, కాడబోయిన లింగయ్య, లచ్చుల్ దీప జిల్లా నాయకులు టీ.ఉప్పలయ్య, వాంకుడోతు వీరన్న తదితరులు పాల్గొన్నారు.

## వరద భాధితుల

# బ్యాంకు ఖాతాల్లోకి త్వరలో నగదు జమ

**1790కుటుంబాలకు 2కోట్ల 18లక్షల 65వేల పరిహారం**

**జిల్లా కలెక్టర్ అద్వైత్‌కుమార్‌సింగ్**

**మహబూబాబాద్,సెప్టెంబర్17,ప్రభాతవార్త:**

ఇటీవల జిల్లాలో కురిసిన వర్షాలు, వరదల కారణంగా దెబ్బతిన్న గృహాల బాధితుల వివరాలను ప్రత్యేక అధికారులు క్షేత్రస్థాయిలో ఇంటింటి సర్వే నిర్వహించి వాటి ఆధారంగా జిల్లాలోని 1790 కుటుంబాలకు 2కోట్ల, 18లక్షల, 65వేలు నష్టపరిహారం కింద నేరుగా బాధితుల బ్యాంకు ఖాతాల్లోకి జమచేయడం జరుగుతుందని జిల్లా కలెక్టర్ అద్వైత్‌కుమార్‌సింగ్ మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ వరద బాధిత గ్రామాల్లో ప్రతిరోజు శానిటేషన్, వైద్యశిభిరాలు నిర్వహిస్తూ ప్రజలు సీజనల్ వ్యాదుల బారిన పడకుండా పకడ్బందీ చర్యలు తీసుకుంటున్నట్లు తెలిపారు. తడిసిన సర్టిఫికెట్స్ తదితర పత్రాల స్థానంలో కొత్తపత్రాలు జారీ చేయుటకు రెవెన్యూ అధికారులు చర్యలు తీసుకుంటున్నట్లు తెలిపారు. వరద ప్రభావిత ప్రాంతాల్లో విద్యుత్ స్థంభాల పునరుద్దరణ, విద్యుత్ సరఫరా, త్రాగునీరు అందించడం, అంతర్గత రోడ్ల మరామత్తులు చేస్తూ బాధిత ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా చర్యలు తీసుకుంటున్నట్లు తెలిపారు.

# ప్రభుత్వ సొమ్ము వృధా

**ఆసరా పెన్షన్‌లు కాజేస్తున్న మోసగాళ్లు**

**ఒంటరి మహిళ పేరుతో ఆసరా పెన్షన్లు మాయం**

**ప్రభుత్వ సొమ్ముకు గండికోడుతున్న వైనం**



**మహబూబాబాద్,ప్రభాతవార్త:**

రాష్ట్ర ప్రభుత్వం అత్యంత ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న ఆసరా పెన్షన్ పథకం కొందరు మోసగాళ్ల చర్యలతో పక్కదారి పడుతుంది. మహబూబాబాద్ జిల్లాలో ఆసరా పెన్షన్ దారులు మరణించాక వారికి వచ్చే ఆసరా పెన్షన్‌లను కుటుంబ సభ్యులు ఏటిఎం కార్డులతో స్వహా చేస్తున్నారు. అదేవిధంగా కొందరు మహిళలు తమకు భర్త ఉన్నా ఒంటరి మహిళ సర్టిఫికెట్‌లు ఏర్పాటు చేసుకొని ఒంటరి మహిళ పథకం కింద పెన్షన్ పొందుతున్నారు. జిల్లాలోని వివిధ మండలాలు, గ్రామాల్లో రోజురోజుకు ఇలాంటి మోసాలు పెరుగుతూ వస్తున్నాయి. గ్రామాల్లో సంబందిత అధికారుల పర్యవేక్షణ లోపం కారణంగా వ్యక్తి మరణించాక వారికి వచ్చే పెన్షన్‌ను 4,5నెలల వరకు కాజేస్తున్నారు. ప్రధానంగా మహబూబాబాద్ మున్సిపాలిటి కేంద్రంలోని పలు వార్డుల్లో పెన్షన్ దారులు మరణించాక కూడా కుటుంబ సభ్యులు అట్టి పెన్షన్‌ను స్వాహ చేస్తున్నారని పలువురు ఆరోపిస్తున్నారు. అయితే వీటంతటికి కారణం అధికారుల పర్యవేక్షణ లోపం అని ప్రజలు అంటున్నారు. మున్సిపాలిటి పరిధిలో వ్యక్తి మరణిస్తే మరణాంతరం కుటుంబ సభ్యులు మున్సిపాలిటిలో మరణ ధృవీకరణ పత్రం కోసం ధరకాస్తు చేసుకోగా సంబందిత మున్సిపల్ అధికారులు విచారణ నిమిత్తం వచ్చినప్పుడు వరికే వచ్చే ఆసరా పెన్షన్‌ను కూడా ఎందుకు రద్దు చేయట్లేదని పలువురు ప్రశ్నిస్తున్నారు. ఇదే అదునుగా భావించి యదెచ్ఛగా సదరు కుటుంబ సభ్యులు మరణించిన వ్యక్తి మీద వచ్చిన ఆసరా పెన్షన్ డబ్బులను కాజేస్తూ ప్రభుత్వ ధనానికి గండికోడుతున్నారు. మున్సిపాలిటి పరిధిలో అర్హులైన వారికి పెన్షన్ రాక తీవ్ర ఇబ్బందులు పడుతుంటే వచ్చిన వారు ఇలాంటి మోసాలకు పాల్పడుతుండడం హేయమైన చర్య అని పలువురు అభివర్ణిస్తున్నారు. ఇప్పటికైనా సంబందిత అధికారులు తక్షణమే ఆసరా పెన్షన్‌లు కాజేస్తూ ప్రభుత్వ ధనానికి గండి కోడుతున్న వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని పలువురు కోరుతున్నారు.

**మున్సిపల్ కమిషనర్ వివరణ:**

మున్సిపాలిటి పరిధిలో మరణించిన వారిపై వచ్చే పెన్షన్‌లు ఏటిఎం ద్వారా తీసుకునే విషయం మా దృష్టికి రాలేదని వస్తే కచ్చితంగా విచారణ చేపట్టి అట్టి పెన్షన్‌లను రద్దు చేస్తామన్నారు. అంతేగాకుండా మున్సిపాలిటిలో ఇప్పటివరకు మరణించిన వారి వివరాలు సేకరించి వారికి వచ్చే ఆసరా పెన్షన్‌ను రద్దు చేయించడం జరిగిందన్నారు.

# ప్రజాపాలన దినోత్సవం

**కొత్తగూడ సెప్టెంబర్ 17 ప్రభాతవార్త**

ప్రజాపాలన దినోత్సంగా సెప్టెంబర్ 17న యేటా నిర్వహించాలని గెజిట్ జారీ చేయడంతో మండలంలో అన్ని ప్రభుత్వ శాఖ కార్యాలయంలో జాతీయ జెండాను ఎగురవేశారు.తహశీల్దార్ కార్యాలయంలో రమాదేవి,మండల పరిషత్ లో ఎంపిడివో,ఎంఈవో కార్యాలయంలో శ్రీదేవి,పిహెచ్‌సీలో డాక్టర్ శివకుమార్,పోలీస్ స్టేషన్ లో ఎస్సై కుశకుమార్,అటవి శాఖ కార్యాలయంలో ఎఫ్‌ఆర్‌వో వజహత్,విద్యుత్ సబ్‌స్టేషన్‌లో ఎఇ సురేష్,పాఠశాలలో ఉపాధ్యాయులు,ఉపాధ్యాయరాణులు,వివిధ పార్టీ నాయకులు జెండాను ఎగురవేసి ఘనంగా జరుపుకున్నారు.






## ఘనంగా ప్రజాపాలన దినోత్సవ వేడుకలు

*సంగెం, సెప్టెంబర్ 17, ప్రభాతవార్త*



దేశ స్వాతంత్ర్యం కోసం ఎంతో మంది మహనీయులు ఆనాటి బ్రిటీష్ తెల్ల దొరల చెరలో బందీగా ఉండి భారతమాత కోసం ఎంతో మంది వీరులు తమ ప్రాణాలను సైతం అర్పించి భారతమాతను బందీ నుండి విముక్తిగావించి దేశ పౌరులకు 1947 ఆగస్టు 15న సేచ్ఛాయుత వాతావరణం కల్పించారు. స్వాతంత్ర్యం వచ్చినా కూడా నిజాం పాలనలో హైదరాబాద్ సంస్థానం ఉండటంతో రజాకార్లు 13 నెలల పాటు తెలంగాణ ప్రజలను అత్యంత కృరంగా చిత్రహింసలకు గురిచేస్తుండేవారు. దీనిపై తెలంగాణ వీరులు, వీరనారీలు రజాకారులపై తిరుగుబాటు చేపట్టి ఎంతో మంది తమ ప్రాణాలను బలిదానం చేపట్టి రాజకారుల రాచరిక పాలన అంతమొందించి 1948 సెప్టెంబర్ 17న వియోచన దినంగా ప్రకటించారు. ఈ సందర్భంగా తెలంగాణ రాష్ట్రంలో సెప్టెంబర్ 17న వియోచన దినంగా అమరవీరుల త్యాగానికి గుర్తింపుగా తెలంగాణ ప్రత్యేక స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలను జరుపుకుంటున్న నేపథ్యంలో వరంగల్ జిల్లాలోని పరకాల నియోజకవర్గంలో గల సంగెం, గీసుగొండ మండలాలతో పాటు మండల పరిధిలోని అన్ని గ్రామపంచాయతీల్లో అధికార కార్యాలయాల్లోని ఘనంగా ప్రజాపాలన దినోత్సవ వేడుకలను ఘనంగా జరుపుకున్నారు. మండల కేంద్రంలో తహసీల్దార్ కార్యాలయంలో రాజ్‌కుమార్ జెండావిష్కరణ చేయగా ఎంపిడివో కార్యాలయంలో రవీందర్, పిఎస్‌లో ఎస్ఐ లావుడ్య నరేష్, త్రివర్ణ పథకాన్ని ఎగురవేసి జాతీయ గీతం ఆలపించారు. మండల పరిధిలోని తీగరాజుపల్లి, సోమ్లాతండా, గవిచర్ల, మొండ్రాయి, ఎలుగూరు రంగంపేట, కుంటపల్లి, లోహిత, రామచంద్రపురం, చింతలపల్లి, తిమ్మాపురం అన్ని గ్రామపంచాయతీల్లో ఆయా గ్రామపంచాయతీల ఇంచార్జిలు జెండావిష్కరణ చేసి వందన సమర్పణ చేశారు. తీగరాజుపల్లి గ్రామ పంచాయతీల్లో డిప్యూటి తహసీల్దార్ త్రివర్ణపథకాన్ని ఆవిష్కరించగా అదేవిధంగా తీగరాజుపల్లి క్లస్టర్‌లో గల రైతువేదికలో ఏఈవో ఆకారపు సరిత త్రివర్ణ పథకాన్ని ఆవిష్కరించారు. గవిచర్ల క్లస్టర్ రైతు వేదికలో ఏఈవో సాగర్ జెండావిష్కరించి జాతీయ గీత ఆలాపన చేశారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి మమత, మాజీ ఎంపిపి కందకట్ల కళావతి, మాజీ జడ్పీటిసి గూడ సుదర్శన్‌రెడ్డి, కాపులకనపర్తి సొసైటి డైరెక్టర్ సోలగూడి భాస్కర్, ఆయా గ్రామాల మాజీ సర్పంచ్‌లు గుగులోతు మంగ్యానాయక్, కరుజుగుట్ట రమాగోపాల్, గుండేటి బాబు, దొనికెన రమ శ్రీనివాస్, కావటి వెంకటయ్య, గూడ కుమారస్వామి, మాజీ ఎంపిటిసిలు రంగరాజు నర్సింహాస్వామి, గూడ సంపత్‌రెడ్డి, నాయకులు రంగరాజు శ్యామ్‌సుందర్, కందకట్ల నరహరి, కరుజుగుట్ట గోపాల్, ఇటికాల లక్ష్మణ్‌రావు, సోలగూడి ప్రమోద్, మైనాల రవీందర్, ఇండ్ల చిరంజీవి, తదితరులు పాల్గొన్నారు.

## ప్రజా పాలన దినోత్సవం సందర్భంగా జెండావిష్కరణ

*ఎడ్యుకేషన్ కేయూ, సెప్టెంబరు 17 ప్రభాతవార్త :*



ప్రజాపాలన దినోత్సవం సందర్భంగా కేయూ పరిపాలన భవన ప్రాంగణంలో మంగళవారం కేయూ రిజిస్ట్రార్ ఆచార్య పి.మల్లారెడ్డి జాతీయ జెండాను ఎగురవేశారు. ఈకార్యక్రమంలో పలువురు బోధనా, బోధనేతర సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## కేయూ దూరవిద్యను సందర్శించిన పాలకమండలి సభ్యులు

*ఎడ్యుకేషన్ కేయూ, సెప్టెంబరు 17 ప్రభాతవార్త :*



కేయూ దూరవిద్య కేంద్రాన్ని మంగళవారం కేయూ పాలకమండలి సభ్యులు పుల్లూరి సుధాకర్ సందర్శించారు. దూరవిద్య సంచాలకులు ప్రొ.వల్లూరి రామచంద్రం దూరవిద్యలోని పరిస్థితులను అడిగి తెలుసుకున్నారు. దూరవిద్య అధ్యయన కేంద్రాల్లో విస్తృతంగా ప్రవేశాలు జరిగేలా పాటుపడాలన్నారు. బోధన బోధనేతర ఉద్యోగుల సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ముందుగా దూరవిద్యకేంద్రానికి విచ్చేసిన పాలకమండలి సభ్యులు సుధాకర్‌ను దూరవిద్య సంచాలకులు ఉద్యోగులు పుష్పగుచ్ఛం అందచేసి శాలువాతో సన్మానించారు. కార్యక్రమంలో డిప్యూటీ డైరెక్టర్ డా.సంగాని మల్లేశ్వర్, డా.కొట్టె భాస్కర్, డా.నల్లాని శ్రీనివాస్, డా.వి.జగన్ తదితరులు పాల్గొన్నారు.

## చరిత్రలో మహోజ్వలమైన ఘట్టం తెలంగాణ సాయుధ పోరాటం

**-ఈదులకంటి రవీందర్‌రెడ్డి**

*రాయపర్తి, సెప్టెంబరు 17 ప్రభాతవార్త :*



భారత దేశ చరిత్రలో మహోజ్వలమైన ఘట్టం తెలంగాణ సాయుధ పోరాటం అని రాయపర్తి మండల కాంగ్రెస్ అధ్యక్షులు ఈదులకంటి రవీందర్‌రెడ్డి అన్నారు. నియోజకవర్గ ఎమ్మెల్యే యశస్వినిరెడ్డి ఆదేశాల మేరకు రాయపర్తి కాంగ్రెస్ మండల పార్టీకార్యాలయం ఆవరణలో మండల కాంగ్రెస్ అధ్యక్షులు ఈదులకంటి రవీందర్‌రెడ్డి తెలంగాణ ప్రజాపాలన దినోత్సవ వేడుకల్లో భాగంగా మంగళవారం తెలంగాణ అమరవీరులకు ఘన నివాళులర్పించి జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు. అనంతరం రవీందర్‌రెడ్డి మాట్లాడుతూ భారత దేశ చరిత్రలో మహోజ్వలమైన ఘట్టం తెలంగాణ సాయుధ పోరాటం భూమికోసం భుక్తికోసం విముక్తికోసం సామాన్యులే సాయుధులై రాచరికం భూస్వామ్య వ్యవస్థ మతోన్మాదంపై ఏకకాలంలో రణ నినాదం చేసి నిజాం నిరంకుశ పాలనపై గెరిల్లా యుద్ధంతో దండెత్తి నిజాం పాలకులను, రజాకారులను తరిమికొట్టి భారత యూనియన్‌లో నిజాం సంస్థానంను విలీనం అయ్యేలా చేసిన పోరాట యోధుల ఆవయాలు కొనసాగిస్తామని తెలిపారు. కార్యక్రమంలో పట్టణ అధ్యక్షులు మచ్చ రమేష్, పట్టణ ప్రధాన కర్యాదర్శి సోడెపు శ్రీనివాస్ ముదిరాజ్, కాంగ్రెస్‌పార్టీ ముఖ్యనాయకులు, అనుబంధ సంఘాల నాయకులు, యూత్‌నాయకులు పాల్గొన్నారు.

## విమోచన కాదు.. ముమ్మాటికి విద్రోహమే

*ఎడ్యుకేషన్ కేయూ, సెప్టెంబరు 17 ప్రభాతవార్త :*

సెప్టెంబరు 17 విలీనం, విమోచన కాదని ముమ్మాటికి విద్రోహమే అని పీడీఎస్‌యు తెలంగాణ రాష్ట్ర అధ్యక్షుడు మొగిలి వెంకటరెడ్డి అన్నారు. కేయూ కార్యవర్గం ఆధ్వర్యంలో సెప్టెంబరు 17న విద్రోహ దినంగా జరిపారు. ఈసందర్భంగా ప్రగతిశీల ప్రజాస్వామయ విద్యార్థి సంఘం రాష్ట్ర అధ్యక్షుడు మొగిలి వెంకటరెడ్డి మాట్లాడుతూ సెప్టెంబరు 17ను కొందరు విలీనం విమోచన పేర్లతో పిలుస్తూ చరిత్రను వక్రీకరిస్తున్నారని, నిజంగా ఆరోజు తెలంగాణ జరిగింది విద్రోహమే నని అన్నారు. ఈరోజు కేంద్ర ప్రభుత్వం ప్రభుత్వ రంగ సంస్థలను బడా కార్పోరేటర్లకు అప్పగిస్తుండగా రాష్ట్రంలో రేవంత్‌రెడ్డి ప్రభుత్వం విద్యారంగాన్ని మొత్తం కూడా నిర్వీర్యం చేసే దిశగా అడుగులు వేస్తుందని అన్నారు. యూనివర్శిటీలకు వీసీలను నియమించకుండా యూనివర్శిటీలను నిర్వీర్యం చేసే దిశగా ప్రయాణిస్తుందని కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తరువాత నాలుగు ప్రైవేటు యూనివర్శిటీలకు అనుమతులు ఇవ్వడమంటే ప్రభుత్వ యూనివర్శిటీలను నిర్వీర్యం చేయడమేనని అన్నారు. కార్యక్రమంలో పీడీఎస్‌యు నాయకులు రాచకొండ రంజిత్, మర్రి మహేష్, అర్జున్, జీవన్, రాజ్‌కుమార్, అశోక్ పాల్గొన్నారు.

**– ఆపరేషన్ పోలో ఒక బూటకపుచర్య..:** భూమి భుక్తి విముక్తికోసం దున్నేవాడిదే భూమి అనే నినాదంతో ఆనాడు తెలంగాణ ప్రజలు ఏడవ నిజాం, ఆయన సైన్యం రజాకార్లకువ్యతిరేకంగా నడిపిన సాయుధ రైతాంగ పోరాటంలో అమరులైన వారి త్యాగాలను స్మరిస్తూ డెమోక్రటిక్ స్టూడెంట్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో కేయూ మొదటి గేట్ వద్ద నివాళులర్పించారు. ఈ కార్యక్రమానికి సంఘ రాష్ట్ర కన్వీనర్ శ్రావణ్, గణేష్ హాజరై మాట్లాడారు. ఆపరేషన్ పోలో సైనిక చర్య తరువాత సెప్టెంబరు 17న అప్పటి భారత ప్రభుత్వంలో తెలంగాణ ప్రాంతాన్ని ప్రజల అభిప్రాయ సేకరణ లేకుండా భారతదేశంలో కలిపారని, ప్రశ్నించిన కమ్యూనిస్టు ప్రజలను చిత్రహింసలు పెడుతూ అప్పటి పటేల్ సైన్యం ప్రజలపట్ల కర్కషంగా ప్రవర్తించారని, ఈ ఆపరేషన్ పోలో అనేది ఒక బూటకపు చర్య అని ఈ సెప్టెంబరు 17 ముమ్మాటికి తెలంగాణ విద్రోహ దినమే అన్నారు. కార్యక్రమంలో జిల్లా కన్వీనర్ ఉప్పుల శివ, శరత్, శివ, నరేందర్, మహేష్, చరణ్, అశోక్, సుచేందర్ తదితరులు పాల్గొన్నారు.




## లబ్ధిదారులకు మంజూరుపత్రాలు అందించిన తహసీల్దార్

*పాలకుర్తి, సెప్టెంబరు 17 ప్రభాతవార్త :*



పాలకుర్తి మండలకేంద్రంలోని రేషన్ డీలర్ల సంఘం జనగామ జిల్లా ఉపాధ్యక్షులు కమ్మగాని రమేష్ రేషన్ షాపు వద్ద మహిళలకు మహాలక్ష్మి పథకంలోని ఆరు గ్యారంటీలో భాగంగా రూ.500 గ్యాస్ సిలిండర్ సబ్సిడీ మంజూరు పత్రాలను తహసీల్దార్ పి.శ్రీనివాస్, ఆర్ఐ రాకేష్ చేతుల మీదుగా అందచేశారు.

## వినతిపత్రం అందిస్తున్న నాయకులు

**స్థలం అన్యాక్రాంతం అవుతుంది**

**-గోదాం నిర్మాణం చేపట్టాలి**

*చెన్నారావుపేట, సెప్టెంబర్ 17, ప్రభాతవార్త*



ప్రభుత్వ భూమి అన్యాక్రాంతం అవుతున్నందున ఆ స్థలంలో సొసైటి గోదాం నిర్మించాలని మండలంలోని జల్లి గ్రామానికి చెందిన రైతులు నాయకులు పేర్కొన్నారు. ఈ మేరకు తొగరు చెన్నారెడ్డి ఆధ్వర్యంలో స్థానిక తహసీల్దార్ కార్యాలయంలో మంగళవారం వినతిపత్రం అందించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ చెన్నారావుపేట ప్రాథమిక వ్యవసాయ సహకారం సంఘం ఆధ్వర్యంలో జల్లి గ్రామంలో గోదారం నిర్మించేందుకు గతంలో సానుకూలత తెలిపారన్నారు. ఇక్కడ గోదాం నిర్మించడం వల్ల సమీపంలోని పలు గ్రామాల రైతులకు ప్రయోజనం ఉంటుందన్నారు. కాగా గ్రామంలోని పోచమ్మ గుడి సమీపంలో ఉన్నటువంటి ప్రభుత్వ భూమి క్రమేనా ఆక్రమణకు గురవుతుందన్నారు. దీనిపై రెవిన్యూ అధికారులు స్పందించి స్థల సేకరణ చేపట్టి అన్యాక్రాంతాన్ని అడ్డుకోవాలన్నారు. అలాగే సొసైటి పాలకవర్గం సైతం తమవంతు ప్రయత్నాలు ముమ్మరం చేయాలన్నారు. దీనిపై ఏమాత్రం ఆలస్యం చేయకుండా ప్రక్రియ వేగవంతం చేయాలన్నారు. వినతిపత్రం ఇచ్చిన వారిలో మాజీ ఎంపిపి బాదావత్ విజేందర్, వీ.రాజు, విజేందర్, ఎల్ స్వామి, యాట శ్రీను, సుభాన్, మహేష్, ఎన్.శ్రీను, ఎన్. శంకర్ తదితరులు ఉన్నారు.

## ప్రభుత్వ పాఠశాల సమస్యలను పరిష్కరించాలి

*శాయంపేట, సెప్టెంబర్ 17, ప్రభాతవార్త*



ధర్మసమాజ్ పార్టీ రాష్ట్ర కమిటీ ఆదేశాల మేరకు మండలంలోని జడ్పిఎస్ఎస్ బాలుర పాఠశాలను హనుమకొండ జిల్లా కమిటీ ఆధ్వర్యంలో ఎడ్యుకేషన్ టూర్ కార్యక్రమంలో భాగంగా ధర్మసమాజ్ పార్టీ జిల్లా అద్యక్షులు మంద రమేష్ ప్రభుత్వ పాఠశాలను సందర్శించి అక్కడ ఉన్న సమస్యలను విద్యార్థులను అడిగి తెలుసుకున్నారు. శానిటైజేషన్ గ్రౌండ్ ఆవరణంలో పిచ్చి మొక్కలు, త్రాగునీరు లాంటి సమస్యలతో పాటు మధ్యాహ్న భోజనంలో నాణ్యత లేదని వెంటనే స్థానిక ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణరావు చొరవ తీసుకొని సమస్యలను పరిష్కరించాలని డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో శాయంపేట మండల అధ్యక్షులు మల్యాల అమరేందర్, మధు, రవి, సలీంపాషా, సతీష్, నరేష్, నాగరాజు తదితరులు పాల్గొన్నారు.